ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురు వారము, మార్చి 22, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- IV నంబరు --6

శక సంవత్సరము - 1929, చైత్రం - 1

## THURSDAY, THE 22nd MARCH, 2007

### 12 L.A. IX S. VOL-- IV No. - 6

1 - Chaitra, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము : ఇరవై నాల్గవ రోజు )
గురువారము, మార్చి **22, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**3.** స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. ప్రభుత్వ బిల్లు

**2007**, ఆంధ్రప్రదేశ్ చెరుకు (సరఫరా, కొనుగోలు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

**6.** ముఖ్యమంత్రి వివరణ

అసంఘటిత రంగంలోని కార్మికుల గురించి (అనుబంధము - **1**)

**7.** సహకార, రవాణా శాఖామంత్రి వివరణ

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విషయంలో కొన్ని డిపోలను మూసివేయడానికి సంబంధించి (అనుబంధము - **2**)

----------

# సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received adjournment motions today.

Adjournment motion received from Sri T.Devender Goud and others regarding construction of Babli and eleven other projects by the Maharashtra Government contrary to the directions of the Supreme Court and the Central Water Commission adversely affecting Sriram Sagar and several lift irrigation projects in the State is disallowed,

Adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding the need to solve the problems of Grama Sevaks and other people working in unorganised sector is disallowed,

Adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding the need to bring pressure on the Central Government for acceptance of screening committee recommendations for sanction of pension to all eligible freedom fighters in the State is disallowed,

Adjournment motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the need to take suitable action against the Ministers and Legislators who violated the election laws during the recent elections to the Legislative Council from local authorities constituencies is disallowed and

Adjournment motion given notice of by Sri Komoreddy Ramlu Garu regarding the need to streamline passport office for the benefit of rural poor is disallowed.

Most of the matters can be raised by the Hon'ble Members during the course of their discussions on demands.

(తెలుగుదేశం, సీపీఐ, సీపీయం పార్టీల సభ్యులు తమ సీట్ల నుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, మీ జిల్లాలో బాబ్లీ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్: బాబ్లీ ప్రాజెక్టు పైన మంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. నర్సింహయ్యగారూ మీరు లేవనెత్తిన గ్రామసేవకుల సమస్యకు సంబంధించి మంత్రిగారు సమావేశం పెడతామని చెప్పారు. గ్రామ సేవకుల సంస్థతో సమావేశమవడానికి సిద్ధంగా ఉన్నామని గతంలోనే చెప్పారు. You can have that meeting. మీటింగ్‌లో చర్చించి సమస్యలు పరిష్కరించుకోండి.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు ఆపాలి, ఆపాలి, బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపాలి. ఆపండి, ఆపండి, బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపండని, చేతగాని ప్రభుత్వమని నినాదాలు చేశారు)

(గౌరసభ్యులు శ్రీ టి.దేవేందర్‌గౌడ్ బాబ్లీ ప్రాజెక్టువద్ద తీసిన ఫోటోలు చూపించారు)
(గోదావరిపై ఆగని బాబ్లీ పనులు, శరవేగంగా బాబ్లీ పనులు అని రాసి ఉన్న పేపర్ ప్లకార్డులను తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించారు)

(చేయద్దు, చేయద్దు, తెలంగాణాను ఎడారి చేయవద్దని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేశారు)

MR. SPEAKER: On making a statement on Babli, already irrigation demands are moved. I have a suggestion. You can give me a notice. I will take it up.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, స్వాతంత్ర్య సమరయోధుల............

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారూ, స్వాతంత్ర్య సమరయోధుల సమస్యల గురించి సభ మొత్తం సానుభూతితో ఉంది. అందులో రెండో అభిప్రాయానికి తావు లేదు. ఆ అంశానికి సంబంధించి మీరు నా ఛాంబర్స్‌లో కలవండి. We will sort out that matter. Whatever is the matter, we will sort it out. Please meet me in my chambers. మినిస్టర్‌గారితో మీకు సమావేశం ఏర్పాటు చేయిస్తాను.

(బాబ్లీ ప్రాజెక్టు పనులు ఆపాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

SRI PONNALA LAKSHMAIAH: Let them come in the proper form. I am ready to answer.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, అసంఘటిత రంగ కార్మికులకు సంబంధించి సభలో ప్రకటన చేస్తామన్నారు. ప్రభుత్వాన్ని ఆ ప్రకటన చేయమనండి.

MR. SPEAKER: You give me a notice today itself. I will get it listed at the earliest. Devender Goud garu, the Government also is ready. I will fix up time. Today itself, I will fix up the time.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): అధ్యక్షా, రోజు రోజుకు బాబ్లీ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, బాబ్లీ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలన్నీ కూడా వివరంగా వివరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. మీరు వారిని ప్రాపర్ ఫార్మాట్‌లో రమ్మనండి. ఈ సమస్య ఇప్పుడు సుప్రీంకోర్టులో ఉన్నది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి అంతరాయం)

I have all the information. The Government is taking every possible step. There is nothing to hide.

(తెలుగుదేశం పార్టీ సభ్యులనుంచి మరల అంతరాయం)

MR.SPEAKER: I will fix up the time today itself.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)ః అధ్యక్షా, ఆల్ పార్టీ కమిటీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్ః ఈరోజే టైం ఫిక్స్ చేస్తాను.

(చేతగాని, అసమర్థ మంత్రి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, స్టేట్మెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రిగారు చెబుతున్నారు.

SRI PONNALA LAKSHMAIAH: No going back.

మిస్టర్ స్పీకర్ః ఈరోజు టైం ఫిక్స్ చేసి నేను చెబుతాను. I will inform the members. Please sit down. I will fix up the time and communicate to the House also.

శ్రీ ఇ.దయాకరరావుః అధ్యక్షా, ఇంత కంటె ముఖ్యమైన సమస్య ఇంకొకటి లేదు.

మిస్టర్ స్పీకర్ః దీనిలో యాంబిగ్విటీ లేదు. మీరు స్టేట్మెంట్ కావాలన్నారు. ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. ఎప్పుడు సమయం కేటాయించినా ఇబ్బంది లేదని ప్రభుత్వం కూడా చెబుతోంది. Today itself I will fix up the time and let you know.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఇప్పటికే ఆరు స్టేట్మెంట్లు పెండింగులో ఉన్నాయి.

ఉ.8.40

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, 12 లక్షల ఎకరాలు ఎడారిగా మారబోతున్నది. మీకు కూడా తెలుసు. మీ నియోజకవర్గం కూడా దెబ్బతింటుంది.

MR. SPEAKER: Please go back to your seats. Now Question No.7601.

(అసమర్థత మంత్రి రాజీనామా చేయాలి అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

Dayakar Rao Garu, on Babli the Minister is ready to make a statement.

(అంతరాయం కొనసాగింపు)

బాబ్లీ ప్రాజక్టు గురించి చెప్పడానికి మినిస్టర్‌గారూ కూడా రెడీగా ఉన్నారు......

(అంతరాయం)

అవునండీ, he is ready with the statement. I will fix up the time.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి, సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించసాగారు )

మీరు స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. మినిస్టర్‌గారు చేస్తామన్నారు. కాబట్టి, టైమ్ ఫిక్స్ అప్ చేద్దాము. ఇప్పుడు మీకు స్టేట్‌మెంట్ కావాలన్నారు కదా !

(బాబ్లీ ప్రాజక్టు పనులు వెంటనే ఆపించాలి అంటూ నినాదాలివ్వసాగారు)

The House is adjourned for fifteen minutes.

(The House adjourned at 8.42 a.m., for fifteen minutes)

(విరామనంతరం సభ తిరిగి ఉదయం 9 గం.2 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్షస్థానంలో గౌరవ సభాపతి ఉన్నారు)

MR. SPEAKER : Narasimhaiah Garu, after the Question Hour, the concerned Minister will make the Statement.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, క్వశ్చన్ అవర్‌ను నేను కాదనడం లేదు. నిన్న ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ : గ్రామ సేవకుల ఇష్యూపైన ఆల్‌రెడీ మినిస్టర్‌గారు ఆ సంస్థ వారితో సమావేశమై, ఒక నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో కూడా చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, నిన్న ముఖ్యమంత్రిగారు పిలిచారు, మీటింగ్ జరిగింది. ఆ మాట ఒక స్టేట్‌మెంట్ రూపంలో వస్తే, గ్రామ సేవకుల్లో ఆందోళన ఉండదు. వేరే ఉద్దేశ్యం లేదు. స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు.

MR. SPEAKER : I will discuss with the Minister and then comeback to you. నేను మినిస్టర్‌గారితో మాట్లాడి, I will come back to you.

(అంతరాయం)

నేను మినిస్టర్‌తోనూ, మీతోనూ మాట్లాడి ...I will sort out the issue. Kindly resume your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నల్లమడ డ్రైయిన్లపై వ్యయం

**ప్రశ్న నెం. 89 (7601 )**

**సర్వశ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల), ఎం. వెంకట రమణారావు(కూచినపూడి)** –గౌ. భారీ, మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) 2004 సంవత్సరం నుండి గుంటూరు జిల్లా నల్లమడ మురుగు కాలువపై ఖర్చు చేసిన వ్యయం, మంజూరైన వ్యయం వివరాలు ఏమిటి?

(ఆ) కొనసాగుతున్న పనులు వివరాలేమిటి?

**భారీ, మధ్యత రహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

(అ) 2004 సంవత్సరం నుండి గుంటూరు జిల్లా, నల్లమడ మురుగు కాలువ పై ఖర్చు చేసిన వ్యయం, మంజూరు అయిన వ్యయం వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి

| చేపట్టిన పనుల సంఖ్య | అంచనా వ్యయం (రూ. లక్షలలో) | ఇప్పటి వరకు ఖర్చు చేసిన వ్యయం (రూ.లక్షలలో) | | విశేషంషాలు |
|---|---|---|---|---|
| **(ఎ) నాబార్డు – ఆర్ఐడిఎఫ్ - VIII** | | | | |
| 8 పనులు | 4466.49 | 2004-05 | 1.89 | 3 పనులు పూర్తయ్యాయి |
| | | 2005-06 | 2037.73 | 5 పనులు జరుగుతున్నాయి |
| | | 2006-07 | 378.08 | |
| | | | --------- 2417.70 | |
| **(బి) కేంద్ర ప్రతిపాదిత పథకాలు :** | | | | |
| 1 పని | 159.00 | 2005-06 | 135.54 | పని పూర్తయింది. |
| **(సి) ప్రణాళిక పనులు :** | | | | |
| 1 పని | 1058.00 | -- | -- | పని జరుగుతున్నది. |

(ఆ) కొనసాగుతున్న పనుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

| | | | | |
|---|---|---|---|---|
| (ఎ) **నాబార్డు – ఆర్ఐడిఎఫ్ - VIII** | | | | |
| 5 పనులు | 3538.66 | 2004-05 | 1.89 | 2 పనులు పూర్తయ్యే |
| | | 2005-06 | 1122.34 | దశలో ఉన్నాయి. |
| | | 2006-07 | 376.34 | 3పనులు జరుగుతున్నాయి. |
| **(బి) ప్రణాళిక పనులు :** | | | | |
| 1 పని | 1058.00 | | | పని జరుగుతున్నది. |

శ్రీ గాదె వెంకట రెడ్డి : నల్లమడ డ్రెయిన్ ప్రకాశం, గుంటూరు జిల్లాలకు సంబంధించినది. దీని మీద గతంలో ఉద్యమాలు కూడా నడిచాయి. నల్లమడ కెనాల్ వల్ల చాలా గ్రామాలు మునిగిపోతున్నాయి రెండు జిల్లాల్లో కూడా. ఒక పోరాట సమితి నల్లమడకు సంబంధించినంత వరకు ఉంది. ఎన్నో సంవత్సరాలుగా ఈ ఉద్యమం నడుస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొంత ఎక్కువగా అమౌంట్స్ శాంక్షన్ చేయడం జరిగింది. అయితే ఈ మొత్తాల్ని చేసిన వర్క్స్ మీద సక్రమంగా ఖర్చు పెట్టలేదు అనేది వినపడుతోంది. చేసిన వర్క్స్ బాగా లేవని ప్రజలు కామెంట్ చేస్తున్నారు. నాలుగు మాసాల్లోనే బిల్లు చేసుకుని, తరువాత నీళ్లు వస్తే, మళ్లా తెగిపోతున్నాయనే మాట ప్రధానంగా వినపడుతోంది. ఈ విషయాలన్నింటిని ఇంజనీర్ల దృష్టికి తీసుకుని

రావడం జరిగింది. కన్సాలిడేషన్ లేకుండా, పొక్లెయిన్‌లతో మట్టి త్రవ్వి, కట్టలు పోసేసి, ఏదో పరిష్కారం చేసేశామని, బిల్లులు తీసుకోవడం చాలా అన్యాయమండీ ! ఎర్త్ వర్క్స్ మీద చాలా ఖర్చు చేశారు. ఎస్టిమేటెడ్ రేట్స్‌కు, అగ్రిమెంట్ రేట్స్‌కు, అమౌంట్ చెల్లించిన దానికి చాలా డిఫరెన్స్ ఉంది. దీని మీద సమగ్ర విచారణ జరగాలి.

రెండవది, నేను అడిగిన ప్రశ్న ఏమిటంటే, ఏయే వర్క్స్ పెండింగులో ఉన్నాయి, ఏయే వర్క్స్ జరుగుతున్నాయి అని అడిగాను. మంత్రిగారు ఏమన్నారంటే, expenditure ఇంత, అలాట్‌మెంట్ ఇంత అని చెప్పారు. కాని ఏయే వర్క్స్ టేకప్ చేశారు, ఏవి on going works అని చెప్పలేదు. అలాగే దేని మీద ఎంత ఖర్చు అయింది కూడా మినిస్టర్‌గారు ఇచ్చిన సమాధానంలో లేదు. నాబార్డు --ఆర్ఐడిఎఫ్ VIII కింద దాదాపు రూ. 4466.49 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది. అట్లాగే Centrally sponsored Schemes కింద 159 లక్షల రూ.లు శాంక్షన్ చేయడం జరిగింది. పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రణాళిక పనులు కింద మీరు శాంక్షన్ చేసిన రూ. 1058 లక్షలు ఏదయితే ఉందో, ఆ మేరకు ప్రోగ్రెస్ కనపడటం లేదు. ఇది .. long pending issue of both the districts కాబట్టి ఈ సమస్యను ఏ విధంగా పరిష్కారం చేయబోతున్నారు? జరిగిన వర్క్స్ సబ్ స్టాండర్డ్‌గా జరిగాయన్న విషయం అందరికీ తెలిసిందే. అందరూ కామెంట్ చేస్తున్నారు. మొన్న ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు కూడా నేను ఆ వర్క్స్ చూపించడం జరిగింది. అయ్యా, నిన్న గాక మొన్న బిల్లులు తీసుకున్నారు, కాని వర్క్స్ సరిగా జరగలేదని చెప్పడమయింది. వెంటనే ముఖ్యమంత్రిగారు ఇంజనీర్లను పిలిపించి ఎందుకు ఇలా జరిగిందని ప్రశ్నించారు.

కాబట్టి వర్క్స్ బాగా జరగలేదనే విమర్శ వినిపిస్తోంది. దీని మీద ఎంక్వయిరీ కమిటీ వేసి, తగిన చర్యలు తీసుకోవాలి. ఎస్టిమేటెడ్ రేట్స్‌కు, అగ్రిమెంట్ రేట్స్‌కు, పేమెంట్స్‌కు మధ్య ఎందుకు తేడా వచ్చిందనే విషయాలపై కూడా సమగ్ర విచారణ జరపాలి. Under Plan works కింద రూ. 10 కోట్ల 58 లక్షలు మంజూరు చేశారు. దీని కింద పనులు మూడు సంవత్సరాల కిందట ప్రారంభించారు. కాని వాటికి ఇంతవరకూ దారితెన్ను కనపడటం లేదు. ఎప్పుడు కంప్లీట్ అవుతాయి? దీంట్లో Beyond కొమ్మమూరు కెనాల్‌కు చెందిన వర్క్స్ కూడా ఉన్నాయి. కాని నాకు తెలిసినంతవరకు, అక్కడ ఏమి చెపుతున్నారంటే, beyond కొమ్మమూరు వర్క్స్ లేవంటున్నారు.....

మిస్టర్ స్పీకర్ : వెంకటరెడ్డిగారూ, మినిస్టర్‌గారూ చెపుతారు, కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి : కాబట్టి in nutshell ఏమిటంటే, నల్లమడ డ్రెయిన్‌కు సంబంధించినంత వరకు నేను చెప్పిన వివరాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని ఎంక్వయిరీ కమిటీ వేసి, చర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. On going works proper గా జరగడం లేదు. స్థానికుల్లో ఆందోళన ఉంది. కాబట్టి దీని విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఒక స్పెషల్ ఆఫీసర్‌ను వేసి, ఎంక్వయిరీ జరిపించి, నల్లమడ డ్రెయిన్ పనులు బాగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, నల్లమడ డ్రెయిన్ పనులు సక్రమంగా జరగడం లేదని ప్రస్తావించారు. ఈ పనులు చేపడుతున్న నేపథ్యంలో, నల్లమడ డ్రెయిన్‌కు సైక్లోన్స్ రావడం వల్ల, కొన్ని బ్రీచెస్ ఏర్పడ్డాయి. వీటిని ఎఫ్.డి.ఆర్. వర్క్స్ కింద ఈ మధ్యనే పూడ్చడం జరిగింది. ఈ పనులకు, శాశ్వత ప్రాతిపదిక మీద చేపడుతున్న మరమ్మతులకు సంబంధం లేదనే విషయాన్ని సభ్యులు గుర్తించవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా వారు డిటేల్స్ కావాలన్నారు. పనుల నాణ్యత విషయంలో

అనుమానాలు ఉన్నాయని చెప్పారు. బ్యాంక్స్ వర్క్స్ ఏవయితే ఉన్నాయో, వాటిని స్పెసిఫికేషన్స్ ప్రకారమే పూర్తి చేశారు. అయిదు పనులు ఇప్పుడు పురోగతిలో ఉన్నాయి. వాటన్నింటిని 31, జూలై వరకు పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పటి వరకు మూడు పనులు కంప్లీట్ అయ్యాయి.

ఉ. 910

వర్క్స్, డిఫరెంట్ స్టేజెస్‌లో ప్రోగ్రెస్‌లో వున్నవి, కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఐయుటి నల్లమడ డ్రెయిన్ యట్ కిలోమీటర్ 21.20 ఫర్ ది క్రాసింగ్ ఆఫ్ కొమ్మమూరు కెనాల్ అప్పాపురం దగ్గర వున్నది రు. 9.35 లక్షలతో అంచనా వేయబడింది. దీనికి యిప్పటివరకు అయిన ఖర్చు రు. 5.33 లక్షలు. ఇది జూలై 31 వరకు పూర్తి అవుతుందని ఆశిస్తున్నాము. పూర్తి చేయాలనే సంకల్పంతో వున్నాము. డబుల్ లైన్ బ్రిడ్జ్ యట్ కిలోమీటర్ 17.918 నల్లమడ డ్రెయిన్ మీద జిల్లెలమూడి విలేజ్, బాపట్ల మండల్, గుంటూరు జిల్లాలో రు. 4 కోట్ల 4 లక్షల అంచనా వ్యయంతో చేపట్టగా రు. 96 లక్షల 36 వేలు ఖర్చయింది. ఇది కూడా జూలై 31 వరకు పూర్తి చేయబడుతుంది. మూడవ పని కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఆక్విడక్ట్ ఎక్రాస్ నల్లమడ డైవర్షన్ యట్ 8.450, దీనికి రు. 2 కోట్ల 95 లక్షలు అంచనా వ్యయం . దీని ఒప్పందం విలువ రు. 2 కోట్ల 76 లక్షలు. ఇప్పటివరకు దాదాపు 80 శాతం పని పూర్తయింది. రు. 2 కోట్ల 56 లక్షల విలువైన పని పూర్తి చేయడం జరిగింది. ఇది జూలై 31 నాటికి పూర్తవుతుంది. ఇంప్రూవ్‌మెంట్స్ టు నల్లమడ డ్రెయిన్ ఫ్రం కిలోమీటర్ 13.80 టు 15.80, దీనికి రు. 96 లక్షలు పైచిలుకు అంచనా వ్యయం . రు. 83 లక్షలకు ఒప్పందం ఏర్పడింది. ఇప్పటివరకు రు. 54 లక్షల 94 వేలు ఖర్చయింది. ఈ పని జూలై 31 వరకు అయిపోతుంది. ఇంప్రూవ్‌మెంట్స్ టు రైల్వే బ్రిడ్జ్ నంబర్ 617 బిట్వీన్ అప్పికట్ల అండ్ బాపట్ల యట్ కిలోమీటర్ 9.69, దీని అంచనా వ్యయం రు. 17 కోట్ల 68 లక్షలు .దీని ఎగ్రీమెంట్ వేల్యూ రు. 12 కోట్ల 1 లక్ష. దీనికోసం యిప్పటికే రైల్వే శాఖకు రు. 5 కోట్ల 56 లక్షలు డిపాజిట్ చేయడం కూడా జరిగింది. ఈ పనుల్లో నాణ్యత లేదనే విషయం గౌరవసభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటివరకు చేబడుతున్న పనుల్లో అటువంటివి ఏమీ లేవు. అయినప్పటికీ శాఖాపరంగా మరొకసారి పర్యవేక్షించి రిపోర్టును గౌరవసభ్యులకు అందజేస్తాను.

శ్రీ డి. నరేంద్రకుమార్(పొన్నూరు) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ పనులన్నీ నిబంధనల ప్రకారం జరిగాయని చెప్పారు. ఒకసారి సీనియర్ అధికారిని పంపించండి. కోట్ల రూపాయల ఖర్చుతో పనులు చేస్తే మొన్న పడిన అధిక వర్షాలకు అవన్నీ దెబ్బతిన్నాయి. అధిక వర్షాలు పడినా దెబ్బతినకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టినప్పటికీ , కట్టలు తెగిపోయే పరిస్థితి వుంది. కాంట్రాక్టర్స్ వారి స్వంత లాభంకోసం తవ్విన మట్టిని అక్కడక్కడ వేయడం వల్ల బ్యాంక్ క్రిందకు మట్టి దిగడం, మరలా డ్రెయిన్‌లోకి రావడం , ఈ విషయాలు అన్నింటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. డ్రెయిన్ అంతా లూజ్ సాయిల్. ఏమాత్రం నీరు తగిలినా అంచెలంచెలుగా విరిగిపడిపోతున్న పరిస్థితి వుంది. కాబట్టి సక్రమ మార్గంలో కాంట్రాక్టర్స్ పనులు చేయలేదని ఆరోపణలు వున్నాయి. అందువల్ల ఒకసారి సీనియర్ అధికారిని పంపించి వాటిపై విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను. దీనిలో స్ట్రక్చర్స్, వాటి పనులు పూర్తిచేయవలసిన అవసరం వుంది. రైల్వే కాసింగ్‌కు రు. 5 కోట్లు యిచ్చాము. రు. 17 కోట్లు దాకా అవుతుందని రైల్వే శాఖ వారు అంచనా వేశారు. మిగతా డబ్బు మనం యిస్తే కాని పనులు చేపట్టే అవకాశం లేదు. అలాగే నల్లమడ యుటి త్వరితగతిన పూర్తి చేయాలి. అత్యంత ప్రధానమైనది ఆర్‌డియఫ్ క్రింద చేపట్టిన దానిలో ల్యాండ్ ఎక్విజిషన్ ప్రొవిజన్ లేకపోవడం వల్ల దాదాపు అక్కడున్న రైతులకు కాంపెన్‌జేషన్

యివ్వలేని పరిస్థితి వుంది. ఆర్‌డియఫ్ ఫండ్‌లో అయినా వారికి కాంపెన్‌జేషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. నల్లమడ సెకండ్ ఫేజ్‌క్రింద పనులు చేపడితే రైతులు ఆపివేశారు. ఫస్ట్ ఫేజ్ క్రింద కొండపాడూరు గ్రామంలో 18 ఎకరాల భూమిని రైతులు కోల్పోయారు. ఎస్టిమేట్స్‌లో ప్రొవిజన్ లేదని రైతులకు నష్టపరిహారం యివ్వలేదు. మీరు రైతుల నుండి సేకరిస్తున్న పొలాలకు గాను, మీకు ప్రొవిజన్ వున్నా లేకపోయినా ప్రత్యేకంగా శాంక్షన్స్ యిచ్చి రైతాంగానికి వెంటనే నష్టపరిహారం యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి: అధ్యక్షా, యాక్చువల్‌గా ఇంజనీర్స్‌తో వెళ్లి ఆ పనులు పరిశీలించడం జరిగింది. ఆరోజు నేను చెప్పాను. ' మీరు చేసిన పనులు ఎలా వున్నాయంటే వర్షాలు పడితే కట్టలు తెగిపోయి గ్రామాలు మునిగిపోయేలా వున్నాయి. సబ్‌స్టాండర్డ్ వర్క్స్ చేశారు. నల్లమడ డ్రెయిన్ పనితీరును ముఖ్యమంత్రి గారికి కూడా చూపించాము. 5 మాసాల క్రితం పూర్తయిన వర్క్స్‌కు వరదలు రాగానే వెంటనే కొట్టుకుపోయి తెగిపోయే పరిస్థితి వుంది. సబ్‌స్టాండర్డ్ వర్క్స్ జరిగాయి. వీటిపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది' అని చెప్పాను. డ్రైనేజ్ సిస్టంకు సంబంధించి ఒరిజినల్ ఎగ్రిమెంట్ రు.2 కోట్ల 76 లక్షలు అవుతే వీరు రు. 3 కోట్ల 14 లక్షలు పే చేశాము ఫైనల్‌గా అని చెబుతున్నారు. ఈ విధంగా రెండు, మూడు వర్క్స్ వున్నాయి. మంత్రిగారు ఆ విషయాలు చెప్పాలి. ఎక్కువ ఎందుకు పే చేయవలసి వస్తుంది? ఈ ఎర్త్ వర్క్‌లో ప్లస్ వుంటుంది తప్ప మైనస్ వుండదు. కానీ మరలా రివైజ్డ్ ఎస్టిమేట్స్ పేరుతో లక్షల రూపాయలు పెంచి కాంట్రాక్టర్లకు పే చేయడానికి ఎవరు బాధ్యులు? ఈ విషయం పరిశీలించండి. రు. 3 వేల కోట్లు, రు. 4 వేల కోట్లతో డ్రెయిన్స్ అధునికీకరణ చేద్దామని అనుకుంటున్నాము. రివైజ్డ్ ఎస్టిమేట్స్ పేరుతో లక్షల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్స్‌కు యిచ్చే పరిస్థితి వస్తే డబ్బు ఖర్చయినా సఫలీకృతం కాదు. దీని మీద ఎంక్వయిరీ వేసి కారకులైన వారిపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. పనులు సక్రమంగా జరగాలి. జిల్లెలమూడి గ్రామానికి సంబంధించిన బ్రిడ్జ్ విషయంలో రు. 5 కోట్లతో ఎస్టిమేషన్ వేసి రు. 96 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అది జూలై 31 నాటికి ఎలా పూర్తవుతుంది? పనులు నత్తనడక నడుస్తున్నాయి. సమగ్రంగా యింటరెస్ట్ తీసుకొని చేయండి. ఇక్కడ రైతుల ఆందోళన బాగా వుంది. అక్కడికి ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు. నల్లమడ డ్రెయిన్‌కు సంబంధించినంతవరకు రు. 56 కోట్లు ఖర్చు చేశారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత. పనులు సక్రమ పద్ధతిలో చేయాలని కోరుతున్నాను. కొమ్మమూరు కెనాల్, నల్లమడ డ్రెయిన్‌కి సంబంధించి రెండు జిల్లాల ప్రవాహం బాపట్ల దగ్గర సముద్రంలో కలుస్తుంది. అందువల్ల నేను మనవి చేసేది ఏమంటే యింప్రూవ్‌మెంట్స్ బియాండ్ కొమ్మమూరు చేయకపోతే పైనంతా ఏమి చేసినా ఈ కార్యక్రమం జరగదు. అందువల్ల సమగ్ర విచారణ జరపాలి. సమగ్ర ప్రణాళిక వేయాలి. కొన్ని సంవత్సరాలుగా రైతులు ఆందోళన చేస్తున్నారు. అందువల్ల యిది చేయండని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు నాణ్యత విషయం ప్రస్తావించారు. నాణ్యతలో రాజీపడింది లేదని మొదటి నుండి స్పష్టంగా చెబుతున్నాము. ' ఓగ్ని ' సైక్లోన్‌లో ఈ పనులు చేసే దగ్గర కాకుండా మిగతా ప్రాంతాలలో కొన్ని బ్రీచెస్ అవుతే దానికి యఫ్‌డిఆర్ వర్క్స్ క్రింద పూర్తి చేయడం జరిగింది. ఆక్విడక్ట్ మెయిన్ స్ట్రక్చర్ యిప్పటివరకు పూర్తయింది. అప్రోచ్ రోడ్స్ పనులు కంప్లీట్ కావలసినవి కంప్లీట్ అవుతున్నాయి. యిటి లో రబీ క్రాప్ వరకు నీరు యిస్తారు. ఆ తరువాత ఈ కార్యక్రమాన్ని కొనసాగించి చేయాలి. జూలై 31 లోగా పూర్తి చేయవలసి వున్నది. అదే విధంగా డబుల్ లైన్ బ్రిడ్జ్ వర్క్ ప్రోగ్రెస్‌లో వుంది. జూలై 31 నాటికి పూర్తి చేస్తాము అధ్యక్షా. అదే విధంగా ల్యాండ్ ఎక్విజిషన్ గురించి ప్రస్తావించారు. ఈ విషయం, నాణ్యత లోపాలను గురించి పదే పదే చెబుతున్న విషయం తప్పకుండా సీనియర్ అధికారితో

ఎంక్వయిరీ చేయించి , నాణ్యత విషయంలో రాజీపడకుండా వుండే విధంగా , పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా , యిటువంటివి మరలా కాకుండా చేసే ప్రయత్నం చేస్తాము. అదే విధంగా డ్రెయిన్స్ విషయం ప్రస్తావించారు. దీనికి సంబంధించి యిప్పటికే ఎక్స్‌పర్ట్ కమిటీ వేయడం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఏప్రిల్ చివరకు వస్తుందని మేము ఆశిస్తున్నాము. కృష్ణాడెల్టాకు సంబంధించి మొన్న వేసిన ప్రశ్నకు సంబంధించి యిదే హౌస్‌లో ప్రస్తావన వచ్చినప్పుడు ఉటంకించాను. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత మొత్తం కెనాల్ వ్యవస్థను అధునికీకరించే ప్రయత్నాలు చేసే విషయంలో ప్రభుత్వం ఆలోచనతో వుంది.

MR. SPEAKER: The answer to Question No. 55(6975) is similar to a Statement to be made by the Minister today itself. The Statement is ready. Let us take up the Statement after Question Hour.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. స్టేట్‌మెంట్ చేశాక హాఫ్ యాన్ అవర్ డిస్కషన్ తీసుకోండి.

ఉ.9.20

మంత్రి గారి సమాధానం కరెక్టుగా లేదు. కొన్ని అంశాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: The Statement will be more comprehensive. Minister garu, let us take it up as a Statement.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : సార్. మీరు ఎట్లా చెబితే అట్లా చేస్తాము సార్.

MR. SPEAKER: Today is your birthday Y. Kista Reddy garu. The House wishes you nice Happy Birthday.

## మధ్యదళారుల నియంత్రణలో టి.టి.డి. అతిథి గృహాలు

ప్రశ్న నెం.103( 7135)

Sri D. Manikya Varaprasada Rao (Tadikonda) - Will the Minister for Panchayat Raj, Endowments be pleased to state:

(a) whether it has been brought to the notice of the Government that the TTD Guest Houses at Tirumala are coming under the control of middlemen due to corruption and illegalities of some TTD staff; and

(b) if so, the measures being taken by the Government to ensure that troubles are not caused to the devotees due to this type of tendencies?

**MINISTER FOR PANCHAYAT RAJ & ENDOWMENTS (SRI J.C. DIWAKAR REDDY):**

(a) No, Sir.

(b) Does not arise.

## తెలంగాణా ప్రాంతానికి నీటిని కేటాయించుట

ప్రశ్న నెం. 104(6810)

సర్వశ్రీ జి. విజయరామారావు(స్టేషన్ ఘనపూర్), సి. లక్ష్మారెడ్డి (నర్సంపేట), కె. నగేష్(ఆలేరు), ఇ. రాజేందర్(కమలాపూర్), టి. పద్మారావు(సికింద్రాబాద్), కె. ఈశ్వర్ (మేడారం), ఇ. రవీందర్ రెడ్డి (ఎల్లారెడ్డి),టి. హరీష్ రావు (సిద్దిపేట)- గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, చిన్న తరహా నీటి పారుదల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. గోదావరి బేసిన్ నుండి 130 టిఎంసిల నీటిని, కృష్ణా బేసిన్ నుండి 90 టిఎంసిల నీటిని తెలంగాణాలోని చిన్న తరహా సాగునీటి ప్రయోజనాల కోసం కేటాయించిన విషయం వాస్తవమేనా?

ఆ. కేటాయించిన ఈ నీటిని నిల్వ చేసే ఆనకట్ట శిథిలావస్థలో ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, గత 10 సంవత్సరాలుగా కేటాయించిన నిర్వహణా గ్రాంట్ల వివరాలు ఏమిటి?

**అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎస్. విజయరామరాజు) :**

అ. కృష్ణా జల వివాద ట్రిబ్యునల్ చిన్న తరహా సాగునీటి కోసం కృష్ణా బేసిన్‌లో రాష్ట్రానికి 116.26 టిఎంసిలను కేటాయించింది. ఈ నీటిలో తెలంగాణా వాటా 90 టిఎంసిలు, గోదావరి జల వివాద ట్రిబ్యునలు గోదావరి బేసిన్‌లో ఎలాంటి నిర్దిష్టమైన కేటాయింపు చేయలేదు. అయితే, గోదావరి బేసిన్‌లో తెలంగాణాలో ప్రస్తుతం ఉన్న పథకాల ద్వారా చిన్న తరహా సాగునీటి వినియోగం 165 టిఎంసిల కంటే ఎక్కువగా ఉన్నది.

ఆ. పైన పేర్కొన్న నీటిని నిల్వ చేసేందుకు నిర్దిష్టమైన ఆనకట్ట ఏదీ లేదు. చిన్న తరహా సాగునీటి పథకాలు ఉన్నాయి. నీటిని ఆయా పథకాలలో నిల్వ చేయడమవుతున్నది. వీటిని క్రమబద్ధంగా నిర్వహించడమవుతున్నది.

ఇ. గత 10 సంవత్సరాలకు అంటే; 1996-97 నుండి 2005-06 వరకు ఖర్చు చేసిన నిర్వహణా గ్రాంటు రూ.383.00 కోట్లు.

## ప్రభుత్వ గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పదవులు

ప్రశ్న నెం. 105(6918)

శ్రీ నాదెండ్ల మనోహర్(తెనాలి) - గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ గ్రంథాలయాలలో అనేక పదవులు ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా;

ఆ. అయితే, ఈ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి) :**

అ. అవునండీ.

ఆ. ఈ పదవులను కాంట్రాక్టు ప్రాతిపదికపై భర్తీ చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. త్వరలోనే ఈ విషయమై ఒక నిర్ణయం తీసుకోవడమవుతుంది.

## గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సమాఖ్య పనితీరు

పశ్న నెం. 106(7050)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్), ఎం.ఎ. గఫూర్(కర్నూలు), టి. వీరభద్రం(ఖమ్మం), పాటూరు రామయ్య (నిడుమోలు), సున్నం రాజయ్య (భద్రాచలం), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. వెంకట నరసయ్య (మధిర), ఎం. నరసింహ (ఇబ్రహీంపట్నం), కె. లక్ష్మణ మూర్తి (నాగూరు)- గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సమాఖ్య సక్రమంగా పని చేయని విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ. అయితే, ఈ సమాఖ్య సమర్ధవంతంగా పని చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ. నాణ్యమైన మందులను పొందేందుకు సవరించిన షెడ్యూలు - ఎం ధృవపత్రం కలిగి వున్న కంపెనీల నుండి మాత్రమే వెటరినరి మందులను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందా? లేనట్లయితే, ఏ విధంగా నాణ్యమైన మందులను కొనుగోలు చేయడం జరుగుతుంది?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ జి. సూర్యారావు) :**

అ. సమర్థవంతమైన పని తీరు కోసం ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడును ఇటీవలే తిరిగి ఏర్పాటు చేయడమయింది.

ఆ. 1. హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడును ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడుతో విలీనం చేయడానికి ఇదివరకే చర్య తీసుకోవడ మయింది.

2. ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడుకు నిధులను సమకూర్చేందుకు హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడు ఆస్తులు, అప్పులను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడుకు బదిలీ చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

3. 20-01-2007 తేదీ ఎడిహెచ్‌హెచ్ అండ్ ఎఫ్ శాఖ ఎంఎస్‌నెం. 13 జిఓ ద్వారా ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడు మేనేజింగు డైరెక్టరును ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడు సభ్య – కన్వీనరుగా చేర్చుతూ ఉత్తర్వులను జారీ చేయడమయింది.

4. అంతే కాకుండా, ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సంస్థ వ్యవహారాలను పర్యవేక్షించి, ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడును ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడుతో విలీనం చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను శీఘ్రతరం చేయడంలో సమాఖ్య ఛైర్మనుకు సహకరించవలసిందిగానూ, 20-01-2007 తేదీ గల ఎహెచ్‌డిడిఅండ్ ఎఫ్ శాఖ ఆర్‌టి నెం.28 జీఓ ద్వారా ఆంధ్రప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడు మేనేజింగ్ డైరెక్టరును ఆదేశించడమయింది.

ఇ. ప్రస్తుతం, సమర్థ అధికారి జారీ చేసిన గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ సర్టిఫికెట్ (జిఎంపి) ననుసరించి ప్రభుత్వం మంచి నాణ్యమైన మందులను కొనుగోలు చేస్తున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రి గారు చాలా వివరంగా చెప్పారు గానీ, దీనిలో కార్యాచరణ లేదు. కాగితాల మీదనే ఉంది. అందుకే అంటున్నాను, పెద్ద మాట. వారు చెప్పారు, గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌తో విలీనం చేయడానికి ఇదివరకే చర్య తీసుకోవడమయింది అని. 3 సంవత్సరాలు అయిపోయింది. గత ప్రభుత్వంలో జరగనిది ఈ ముఖ్యమంత్రి గారు వచ్చేక చేశారు, అంతవరకు అభినందించాము. మీరు మాంసాభివృద్ధి సంస్థ గాని, ఇతర సంస్థలను గాని దానిలో విలీనం చేసి, దాని ఆదాయానికి సంబంధించి ఒక ఫెడరేషనును ఏర్పాటు చేయడానికి 3 సంవత్సరాలు అయినా టైము సరిపోలేదని అంటే ఎట్లా? దీని మీద మీకు ఎంత శ్రద్ధ ఉంది? గొర్రెల పెంపకందార్లు జనాభాలో 15 శాతం ఉన్నారు. వృత్తిని ఆధారం చేసుకుని బ్రతుకుతున్నారు. వీరి పట్ల ఇంత శ్రద్ధ ఉంటే ఎట్లా?

ఇంకొకటి, 20-1-2007లో ఎహెచ్‌డిడి అండ్ ఎఫ్ శాఖ ఆర్‌టి నెం.28 జీవో ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మాంసాభివృద్ధి సంస్థ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టరును ఆదేశించడమయింది అన్నారు. ఏమిటిది అధ్యక్షా? ఏమిటీ ఆదేశాలు? ఒకటే అడుగుతున్నాను. మంత్రి గారైనా, ముఖ్యమంత్రి గారైనా జాయింట్ రెస్పాన్సిబిలిటీ. కాగితాల మీద ఆదేశిస్తే పేదవాడికి కనిపిస్తుందా? వారి వృత్తికి లాభం అవుతుందా? ఆదేశాలు ఇచ్చి, వాటిని స్పీడప్ చేయాలి. వందసార్లు చెబుతున్నాము. తల ఏర్పడింది. అవయవాలు ఏర్పడలేదు. అవయవాలు

లేకుండా తల ఉంటే ప్రయోజనం ఏమిటి? ఆర్గాన్సును ఏర్పాటు చేయండి. 3 సంవత్సరాలు అయిపోయింది. ప్రభుత్వం ఇంత అధ్వాన్నమా?

ఇంకొకటి, ప్రస్తుతం, సమర్ధ అధికారి జారీ చేసిన గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ సర్టిఫికెట్ (జిఎంపి) ననుసరించి ప్రభుత్వం మంచి నాణ్యమైన మందులను కొనుగోలు చేస్తున్నది అన్నారు. మరి మంత్రి గారి నోటీసులో ఉన్నట్లు లేదు. ఒకసారి చూడండి. మీరు ఇచ్చిన దానిలో అంబాలా సారాబాయ్ అనే సంస్థ ఎస్టిఫైడల్ అనే ట్రేడ్ పేరుతో సరఫరా చేస్తోందా లేదా? అనాల్జిన్, సైనల్, బుటోజాన్ పదార్ధాలు దీనిలో ఉన్నాయి. ఇవి పనికిరానివి అని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. Under Drugs and Cosmetics Act, 1940 and the rule 45 it is very clear. Section 26(a) Power of the Central Government to prohibit manufacturing of drugs under the Cosmetics public interest మీరు కేంద్ర ప్రభుత్వం చెప్పి, రద్దు చేసిన వాటిని, ఇవి ఉపయోగకరం కావు అని చెప్పక, మీ దగ్గర సెంబరాఫ్ అప్లికేషన్స్ వచ్చాయి. గొర్రెలకు నిరుపయోగకరంగా ఉంటాయి. హాని చేస్తున్నాయి. గొర్రెలు చచ్చిపోయాయి. మా జిల్లాలో నోటీసుకు వచ్చింది. ఇతర జిల్లాలలో కూడ ఆ పరిస్థితి ఉంది. మీరు ఆ మందులు కొంటున్నారు.

ఉ. 9 . 30

దయచేసి వీటికి చర్యలను తీసుకోడానికి నోరులేని జీవాలకు కూడా మీరు మందులు ఇవ్వలేరా ? అధికారులు మిమ్ములను మిస్‌లీడ్ చేస్తున్నారు . దీనికి సంబంధించి చర్య లు తీసుకోవాలి . స్పష్టత లేదనేది నా బాధ . స్పష్టత వచ్చే విధంగా ఏర్పాటుచేయాలని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ జి . సూర్యారావు : స్పీకర్ సర్, ఈ ఫెడరేషన్ 1994 లో, విజయ భాస్కర రెడ్డిగారు ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా ఎస్టాబ్లిష్ అయింది . తరువాత 1994, 1999 లలో రెండుసార్లు ఎన్నిక కాబడిన ఆ ప్రభుత్వాలు ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసె, ఈ వ్యవస్థ, సమాఖ్య పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపించక, అస్థవ్యస్థం కాబడి, ఏ మాత్రం ప్రాముఖ్యత, శ్రద్ధ చూపించని పరిస్థితిలో , నోముల నర్సింహయ్యగారి ప్రోద్భలంతో గానీ పట్టుదలతో గానీ గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వడం ద్వారా ఈ వ్యవస్థ 2006 లో రిస్టోర్ చేయబడింది . గత మూడు సంవత్సరాల నుండి ఈ వ్యవస్థ పట్ల శ్రద్ధ చూపించడం లేదనే మాట వాస్తవం కాదు . గడచిన ఒకటిన్నర సంవత్సరాల నుండి సమాఖ్యకు సంబంధించి ఆస్థులు, అప్పులు వీటిని పర్యవేక్షించి పకడ్‌బందీగా పనిచేయడానికి త్వరలో ఒక ఎండిని నియమించడం ద్వారా మన రాష్ట్రంలో ఐదున్నర, ఆరున్నర లక్షల గొర్రెలు, మేకల మీద ఆధారపడి జీవించే బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి వారి ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఇంతవరకు చేసిన కార్యక్రమాలను విపులంగా నోముల నర్సింహయ్యగారికి వివరించడం జరిగింది . ఇంకా పకడ్బందగా పనిచేయడానికి కేవలం ఆఫీసర్ మీద పెట్టడం కాదని నాన్ అఫీషియల్, ఒక మాజీ శాసనసభ్యుని సమాఖ్య అధ్యక్షునిగా తీసుకున్నాము . నిధుల కొరత లేదు . ఇపపటికే రు . 5 కోట్లు ఉంది . మరొక రు.. 8 కోట్లు ఫెడరేషన్‌కు సంబంధించి హడ్కో నుండి నిధులు రావడంతో వాటిని కూడా వారికి డంప్ చేయడం జరిగింది . దీని పట్ల ప్రత్యేక శ్రద్ధతో గొర్రెలు మేకలు మీద ఆధారపడిన వర్గాలకు చేయూతనివ్వాలనే లక్ష్యంతో ముందుకు నడుస్తున్నాము . పెద్దలకు తెలుసు . ఆంధ్రప్రదేశ్‌లో, బహుశా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా గొర్రెలబీమా సౌకర్యం కల్పించిన విషయం మనవిచేస్తున్నాను . ఇంతేకాకుండా ఈ వర్గాల వారు ఆర్థికంగా తగిన వెసులుబాటు లేనివారనే

విషయం గమనించి, ఒక్కవ్యక్తి, ఈ బీమా పథకానికి రు . 4 లు సర్వీసుట్యాక్సుగా చెల్లించవలసి ఉండగా, గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర ఆర్థిక మంత్రిగారికి లెటరు రాసి, సర్వీసు ట్యాక్సు నుండి వారికి మినహాయింపు ఇప్పించడం వలన, భారతప్రభుత్వం ఆ వర్గాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో వారికి సర్వీసు ట్యాక్సు నుండి వెసులుబాటు కల్పించడం జరిగిందని మనవిచేస్తున్నాను . ఈ సమాఖ్య పట్ల ఎక్కడా అలసత్వంగానీ, దీనిని అభివృద్ధి చేసే విషయంలో ఏ ఒకరోజు కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంతో వ్యవహిరించలేదు . ప్రత్యేకించి నర్సింహయ్యగారి సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాము . మందుల కొనుగోలు విషయం, గొర్రెలకు సంభవిస్తున్న ప్రమాదాలు విషయంలో ఆ వర్గాలకు కావలసిన అనేక రాయితీల విషయంలో మే, జూన్ నుండి మనకు ఉన్న రు . 13 కోట్లతో టైఅప్ చేసుకుని రు . 40, 50 కోట్లు భారతప్రభుత్వం నుండి వచ్చే అవకాశం ఉంది . గడచిన 10 సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా వస్తున్న రాయితీలు వారు అనుభవించలేకపోయారు . వాటన్నింటినీ అనుభవించే రోజు ముందు ఉన్నది . వారికి తమరిద్వారా సవినయంగా మనవిచేసేది, వారు ఇచ్చిన స్ఫూర్తితో, వారి మీద ఉన్న గౌరవం, ముఖ్యమంత్రిగారు మాకు ఇచ్చిన ఆదేశాలమేరకు పకడ్బందీగా, కమిట్‌మెంట్‌తో నిర్ణయాలు తీసుకుని ఎటువంటి అలసత్వం జాప్యం లేకుండా చూస్తున్నామని మనవిచేస్తున్నాను . మందుల విషయానికి వస్తే బుటాజోన్ మనుషులు వాడవద్దని ఉందిగానీ, పశువులు, గొర్రెలకు ఆంక్ష లేదు . గత మూడు సంవత్సరాల నుండి వాడుతున్నారు . ఈ పశవులు, గొర్రెల ఆరోగ్యభద్రత విషయంలో ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన ఆలోచనతో ముందుకు నడుస్తుంది . ప్రభుత్వం మందులు కొనుగోలుచేసి , గొర్రె, కోడి, పశువులు, వేటికయినా హాస్పిటల్‌కు తీసుకుని వెళితే, మందులు లేవు బయట కొనుక్కోండి అనే మాట మన ఆంధ్రప్రదేశ్‌లో వినపడడం లేదు . ఇంకా ఏమన్నా సమాఖ్యను బలపరిచే విషయంలో , సుమారు ఆరున్నర లక్షల కుటుంబస్థులు ఈ జీవాల మీద ఆధారపడి ఉన్నవారికి ఆర్థికాభివృద్ధి చేసే విషయంలో తప్పకుండా నోముల నర్సింహయ్యగారి సలహాల మేరకు వారిని సలహాదారుగా ఉంచుతామనే మాట మనవిచేస్తున్నాను .

మిస్టర్ స్పీకరు : మీ మీదనే బాధ్యత పెట్టారు .

శ్రీ నోముల నర్సింహయ్య : స్పీకర్ సర్, నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను . ముఖ్యమంత్రిగారు మంచిపని చేశారు . గొర్రెలు చనిపోతే డబ్బులు వస్తున్నాయి . ప్రశ్న కాదు గానీ తరువాత చెబుతాను . ప్రశ్నలో 'సి ' కి సంబంధించి మంత్రిగారు ఒక మాట అన్నారు . మనకు పనికిరాని మందు పశువులకు పనికిరాదు మహాత్మా , ఒకసారి డాక్టర్స్‌ను అడిగి తెలుసుకోండి . ముఖ్యమంత్రిగారు స్వయాన డాక్టరు వారిని అడగండి, చెబుతారు . మనుషులకు నిషేధించబడిన మందు పశువులకు పనికిరాదు . ఇందులో ఉన్న ఇంగ్రిడియెంట్స్, కం టెంట్స్ నిరుపయోగంగా, హానికరంగా ఉంటుంది . మంత్రిగారికి నేను సహకరిస్తాను . ప్రభుత్వం చాలా ఇన్‌స్పైర్ అయింది . మంచి స్కీము భారతదేశంలో ముందుగా మనకు వచ్చింది అని చెప్పాను . విజయ భాస్కర రెడ్డిగారు ఉన్నపుడు ఫెడరేషన్ ప్రారంభించారు . తరువాత పక్కన పెట్టారు . ఎప్పటిలోగా దీనిని పూర్తి చేస్తారు ? మాంసానికి సంబంధించి, కోళ్ల పౌల్ట్రీకి సంబంధించి మల్లేపల్లి భూములు అమ్మితే అడ్డికి పావుశేరు పోయింది . ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి రాలేదా ? అతి తక్కువధర వచ్చింది . దీనిని ఇంగ్‌భారత్ మాదిరిగా క్యాన్సిల్ చేసి ఉంటే బాగుండేదని నా అభిప్రాయం . మల్లేపల్లి గొర్రెల పెంపకానికి సంబంధించి ఇంత పెద్ద ఆస్థి . ఫెడరేషన్ పూర్తిస్థాయిలో ఎప్పటివరకు చేయగలరు ? మళ్లీ సెషన్స్ వరకు చేస్తామని

హామీ ఇస్తారా ? రు . 280 కోట్లు వ్యవసాయ అనుబంధ అప్పులు, గొర్రెలకు ఇవ్వాలని నిర్దేశించబడింది . తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరేది ఒక్క పైసా కూడా వారికి గ్రౌండ్ చేయలేదు . అప్పులు ఇవ్వలేదు . అప్పు ఇచ్చిన తరువాత గొర్రెల పెంపకందార్లలో ఎగవేసేవారు నూటికి 99 . 5 శాతం కూడా ఉండరు . అప్పులు ఇవ్వడానికి బ్యాంకర్స్‌తో వెంటనే మాట్లాడుతారా ? ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి వెటర్నరీ స్టాఫ్ అరకొర ఉన్నారు . మిగిలింది ఇన్స్యూరెన్స్ ఏజెన్సీలే చేస్తున్నాయి . నిన్న ముఖ్యమంత్రిగారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చాను . రాష్ట్రంలో ఈ శాఖ అధికారులతో ఒకసారి మీటింగ్ పెట్టండి . మిగతా కష్టనష్టాలు, ఇన్స్యూరెన్స్ పూర్తిస్థాయిలో రావడంలేదు . పూర్తి వివరాలు వస్తాయని అన్నారు . వీటికి సంబంధించి చెప్పండి .

శ్రీ జి . సూర్యారావు : అధ్యక్షా, ఎప్పటికప్పుడు సాధ్యమయినంతవరకు ఒకటిన్నర నెలలకు ఒక పర్యాయం రాష్ట్రస్థాయి అధికారులతో సమావేశం అవుతున్నాము . నాలుగు నెలలకు ఒకసారి జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష చేస్తున్నాము . డిపార్ట్‌మెంట్‌ను నడిపించే విషయంలో జాగ్రత్తగా ఉంటున్నాము . ఫెడరేషన్‌కు ఉన్న ఆస్థులను వెంటనే అప్పగించాలని గౌరవసభ్యులు చెప్పారు . ఆ ప్రాసెస్ జరుగుతున్నది . ఇప్పటికే చాలావరకు ఆస్థులను వారికి అప్పగించడం జరిగింది . ప్రాసెస్‌లో వున్న ఆస్థులను మా దగ్గర పెట్టుకునే ఆలోచన లేదు . ఈ మధ్యకాలంలో రు . 8 కోట్లు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది .

ఉ.9.40

ఎక్కడా ఏ రకమైన అలసత్వం కాని, నిర్లక్ష్యం కాని లేవనే మాటను మనవి చేస్తున్నాను. ఇప్పటికి మన రాష్ట్రంలో 2.10 కోట్ల గొర్రెలు వున్నాయి, 64 లక్షల మేకలు వున్నాయి. మనం 6, 7 మాసాల నుంచీ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాము. మన రాష్ట్రంలో గొర్రెల పెంపకందార్లకు అవేర్‌నెస్ క్యాంపులు పెట్టాము. ఎందుకంటే వీరందరూ చాలా అమాయక వర్గాల వారు. వీరికి పొలిటికల్ అవేర్‌నెస్ లేదు, సామాజికమైన ఆలోచనా, అవగాహనా లేవు. తెల్లవారినప్పటి నుంచీ మేకలు, గొర్రెలను ఎక్కడకు తీసుకెళ్లి మేపుకోవాలో కూడా తెలియని వారు. వీరు నెల రోజుల పాటు భార్యాబిడ్డలను వదిలేసి వెళ్లిపోతూ వుంటారు.

గతంలో ఎప్పుడైనా వీరు ప్రభుత్వం నుంచి అప్పులు తీసుకుని ఎగ్గొట్టారా అనే దాఖలాల గురించి ఆలోచించినట్లయితే ఎక్కడా అటువంటి దాఖలాలు లేవు. ఎక్కడా కూడా వీరు తీసుకున్న అప్పులను ప్రభుత్వానికి తిరిగి చెల్లించే విషయంలో ముందు వుంటున్నారనే మాటను మనవి చేస్తున్నాను. ఎవరూ కూడా వీరు అప్పులను ఎగ్గొట్టారనే మాటను అనడం లేదు.

ఈ రు.13 కోట్లతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో వుండే ఎన్.డి.సి. ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం జరుగుతోంది. 4, 5 నెలల లోపుగానే ఈ ఫెడరేషన్ దగ్గర వుండే డబ్బులతో సమానంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి కావలసిన నిష్పత్తిలో ఆర్థిక సహాయం తెచ్చుకుని, ఈ గొర్రెలు, మేకలు ఇచ్చే బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపడతాము. మందుల గురించి కూడా చెప్పారు. మన ముఖ్యమంత్రి గారు కూడా డాక్టరే. గొర్రెలకు, మేకలకు వచ్చే తెగుళ్ల విషయంలో వారు ఇస్తున్న డైరక్షన్స్‌ను మేము అమలు చేస్తున్నాము. వారు ఇచ్చే సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని తగిన రీతిలో పని చేస్తూ వుంటాము. " ఫినేలీబుటాజోన్ " అనే మందును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనుషులకు నిషేధించారు.

పశువులకు సంబంధించి మనకు ఇంకా ఎటువంటి ఆదేశాలూ రాలేదు. అంతేకాకుండా ఈ మందును వాడడం వల్ల ఎటువంటి ప్రమాదాలు వచ్చాయనేది మనకు తెలియదు. మొన్న ఈ మధ్యనే వర్షాలు బాగా కురిసి ఒకే సంవత్సరంలో 40, 50 లక్షల గొర్రెలు చనిపోవడం జరిగింది. అటువంటి సందర్భంలో కూడా '' బ్లూ టంగ్ '' అనే వైరస్ వచ్చి గొర్రెలు చని పోయిన ఆ సందర్భంలో కూడా, మన దగ్గర అవెయిలబుల్‌గా వున్న మందులతో లక్షల సంఖ్యలో వున్న గొర్రెలను కాపాడుకున్నాము.

అయితే వారు చెప్పిన ఆ మందు వల్ల పశువులకు ఎటువంటి ప్రమాదమూ లేదు. ఒక వేళ ఎక్కడైనా ఎటువంటి ప్రమాదమైనా వస్తే చెప్పండి, మా అధికారులకు ఆదేశాలను ఇచ్చి ఆ మందును వాడుకోకుండా చర్యలు తీసుకుంటాము. ఇక మీటింగ్ గురించి వారు అడుగుతున్నారు, మేము ఎప్పటికప్పుడు మీటింగులను పెట్టుకుంటున్నాము, 4, 5 రోజులలో మరొక మీటింగ్‌ను పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు.

## దీపం పథకం క్రింద కిరోసిన్ కోటా తగ్గుదల

ప్రశ్న నెం.107(7367)

శ్రీ పి.జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) – గౌరవనీయులైన వ్యవసాయ, ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్‌ను వినియోగించుకున్న వారికి కిరోసిన్ కోటాను తగ్గించిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఆ విధంగా తగ్గించిన పరిమాణం ఎంత, అందుకు గల కారణాలు ఏమిటి ?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి )**

అ) అవునండీ

ఆ) 1999 నుండి 2004 జూలై వరకూ దీపం పథకం క్రింద విడుదల చేసిన ప్రతి ఎల్.పి.జి. కనెక్షన్‌కు, 5.5 లీటర్ల వంతున ఇచ్చే పిడిఎస్ కిరోసిన్ కే టాయింపును కేంద్ర ప్రభుత్వం తగ్గించినందున, ప్రతి దీపం లబ్దిదారునికి నెలకు 1 లీటరు వంతున తగ్గించడమయింది. ఇపుడు దీపం లబ్దిదారులకు 2 లీటర్ల కిరోసిన్ ఆయిల్‌ను పంపిణీ చేయడం జరుగుతుంది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. ఎందుకంటే, హరిజన, గిరిజన, బడుగు, బలహీన, పేద వర్గాల వారికందరికీ కిరసనాయిలు చాలా అవసరమవుతుంది. మంత్రి గారు ఇచ్చిన జవాబు అసలు అర్థం కాకుండా వుంది. '' *1999 నుండి 2004 జూలై వరకూ దీపం పథకం క్రింద విడుదల చేసిన ప్రతి ఎల్.పి.జి. కనెక్షన్‌కు, 5.5 లీటర్ల వంతున ఇచ్చే పిడిఎస్ కిరోసిన్ కే టాయింపును కేంద్ర ప్రభుత్వం తగ్గించినందున, ప్రతి దీపం లబ్దిదారునికి నెలకు 1 లీటరు వంతున తగ్గించడమయింది. ఇపుడు దీపం లబ్దిదారులకు 2 లీటర్ల కిరోసిన్ ఆయిల్‌ను పంపిణీ చేయడం జరుగుతుంది.* '' అని చెప్పారు.

ఇంతకు ముందు 5.5 లీటర్ల చొప్పున ఇచ్చేవారం, ఇప్పుడు 2 లీటర్ల చొప్పున ఇస్తున్నామని అంటే ఎంత తగ్గించినట్లు ? 3 లీటర్లు తగ్గించినట్లు. ఇక్కడేమో జవాబులో 1 లీటరు తగ్గించామని అంటున్నారు.

ఈ జవాబును ఎట్లా అర్థం చేసుకోవాలో అర్థం కావడం లేదు. నేను చెప్పేది ఆ రోజులలో 5.5 లీటర్ల కిరసనాయిల్‌ను తెల్ల కార్డు వున్న వారికి ఇచ్చేవారు. గ్యాస్‌ను దీపం పథకం క్రింద ఇచ్చినా ఒక స్పేర్ సిలిండర్‌ను కలిగి వుంటే కూడా 5.5 లీటర్ల కిరసనాయిలు ఇచ్చేవారు. ఇప్పుడు తగ్గించేసారు. ఎక్కడైనా కొత్త కార్డులు ఇచ్చినపుడు, పాత కార్డుల వారితో సమానంగా కొత్త కార్డుల వారికి కూడా ఇస్తారు. ఇప్పుడు అట్లా కాకుండా కొత్త వారికీ తగ్గించేసారు, పాత వారికి కూడా తగ్గించేసారు.

కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని మంత్రి గారు అంటున్నారు. కేంద్రంలో మన ప్రభుత్వమే వుంది కాబట్టి ముఖ్యమంత్రి గారు కాని, మంత్రి గారు కాని, కేంద్రంతో మాట్లాడి అదనంగా తీసుకు రావాలి. కొత్తగా రేషన్ కార్డులనైతే ఇచ్చారు కాని, కిరసనాయిల్‌ను తగ్గించేసారు. మరి మంత్రి గారి సమాధానం చూస్తే చాలా ఆశ్చర్యంగా వుంది. ఇంతకు ముందు తెల్లకార్డు వుండి, గ్యాస్ లేకపోతే వారికి 18 లీటర్లు కిరసనాయిలు ఇచ్చేవారు. అటువంటిది ఇప్పుడు వారికి 10 లీటర్లకు తగ్గించేసారు. పింక్ కార్డులు వుండే వారికి కూడా 18 లీటర్లు ఇచ్చేవారు. ఇప్పుడు వారికి పూర్తిగా తీసేసారు. మరి కిరసనాయిల్‌ను పూర్తిగా తీసివేస్తే, కూలీ నాలీ చేసుకునే పేద వారు, కిరసనాయిలు మీదనే వంట చేసుకునే వారు ఎట్లా బ్రతకాలి ? కేంద్ర ప్రభుత్వం ఎందుకు తగ్గించింది ? వారికి సబ్సిడీ ఎక్కువ పేమెంట్ చేస్తే ఎక్కువ ఇస్తారు. ఈ సమాధానం సరిగా లేదని, మంత్రి గారు కరెక్ట్ చేసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గతంలో దీపం పథకం క్రింద కనెక్షన్లు వుండే వారికి 3 లీటర్ల కిరసనాయిలు ఇచ్చేవారం. దానిని ఇప్పుడు 2 లీటర్లకు తగ్గించాము. నేను సమాధానంలో చెప్పింది కూడా అదే. 32.12 లక్షల దీపం కనెక్షన్లు ఈ రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. దీపం కనెక్షన్ ఇవ్వడం దారా కేంద్ర ప్రభుత్వం ఏమి ఆలోచించిందంటే, గ్యాస్ మీద కూడా సబ్సిడీ ఇస్తున్నాము కాబట్టి మరొక సబ్సిడీ ఇవ్వడానికి వీలు లేదని కేంద్ర ప్రభుత్వం చెప్పినపుడు ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం 4-2-2000 నాడు జి.ఒ.ఎంఎస్. నెం.8ను ఇష్యూ చేయడం జరిగింది.

ఒక్కొక్క దీపం కనెక్షన్‌కు 5.5 లీటర్ల కిరోసిన్‌ను తగ్గించడంలో మాకు అభ్యంతరం లేదని అన్నారు. వెరసి, జరిగిందేమిటంటే, మన రాష్ట్రానికి 1999లో ఒక సంవత్సరానికి 8,60,322 కిలో లీటర్ల కిరసనాయిలు వచ్చేది. 32 లక్షల దీపం కనెక్షన్లకు ఒక్కొక్క కనెక్షన్ మీద 5.5 లీటర్లు తగ్గించిన తరువాత మనకు ఈవాళ వస్తున్నది, 6,64,448 కిలో లీటర్లు. దాదాపు 2 లక్షల కిలో లీటర్ల కిరనాయిలు మన రాష్ట్రానికి తగ్గింది. ఇది ఒక విషయం.

రెండో విషయం ఏమిటంటే, గతంలో తెల్ల కార్డులు 1.13 కోట్లు మాత్రమే వుండేవి. కాని ఈనాడు 1.66 కోట్లకు అవి పెరిగాయి. ఎ.ఎ.వై. పథకం క్రింద, అన్నపూర్ణ పథకం క్రింద ఇచ్చినవి కూడా కలుపుకుంటే 1.83 కోట్లు కార్డులు వున్నాయి. కార్డులు పెరిగాయి, కిరసనాయిలు తగ్గింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రి గారితోను, సంబంధిత మంత్రి గారితోనూ అనేక సందర్భాలలో గతంలో తగ్గించిన కిరసనాయిలును మళ్లీ మాకు ఇవ్వాలి, కార్డులు కూడా ఎక్కువగా ఇవ్వడం జరిగిందని రిప్రజంట్ చేయడం జరిగింది. లెటర్స్ వ్రాసారు, నిన్న కూడా ముఖ్యమంత్రి గారు లెటర్ పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము కేంద్రాన్ని అడుగుతున్నాము. గతంలో 18 లీటర్లు ఇస్తున్న మాట వాస్తవమే.
ఉ.9.50

నగరంలో 2.10 లక్షల తెల్ల కార్డులుంటే, ఈ రోజు 6.48 లక్షల కార్డులు అయ్యాయి. 200 పర్సంట్ పైన పెరిగింది. అందువల్ల ఆ రోజు 18 లీటర్లు ఉంటే, ఈరోజు 10 లీటర్లు ఇస్తున్నామని గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవమే. ఏది ఏమయినా ఒక క్యాబినెట్ సబ్ కమిటి వేసి, రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఇవ్వాలనేదానితో ఉన్నాము. ఉన్న దానితో సర్దుబాటు చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వం గతంలో విత్‌డ్రా చేసిన కోటా రిలీజు చేస్తే అప్పుడు ఎక్కువగా ఇవ్వడానికి పరిశీలిస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః మంత్రిగారు జవాబులో ఎల్.పి.జి. కనెక్షన్స్ 1999 నుండి 2004 వరకూ 5 లీటర్లు ఇస్తామన్నారు. తరువాత మూడు లీటర్లన్నది జవాబులో లేదు. మంత్రిగారు చెప్పేదేమంటే, 1.13 కోట్ల తెల్లకార్డులు ఉంటే, 1.66 కోట్లు అయ్యాయని అన్నారు. అప్పుడు 18 లీటర్లు ఇస్తే, ఇప్పుడు 10 లీటర్లు ఇస్తూ ఉన్నదానితో అడ్జస్ట్ చేశారా? అంటే 50 శాతం తగ్గించారు. అయినా మిగులుతోంది. 1.66 కోట్లున్న కార్డులకు 10 లీటర్లంటే చాలా తక్కువ. కిరోసిన్ చాలా ముఖ్యమయినది. ఎందుకంటే, కార్డులు ఎక్కువ అయ్యాయి. తక్కువ ఇస్తామంటే ప్రజలకు ఇబ్బంది. హైదరాబాదులో 2.10 వేల కార్డులుంటే, అవి 6.40 లక్షల కార్డులయ్యాయి. కిరోసిన్ 10 లీటర్లు తగ్గించడం జరిగింది. కిరోసిన్ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం అంతైనా ఇవ్వాలి. లేదంటే అంతకన్నా ఎక్కువైనా ఇవ్వాలి. పూర్తిగా 50 శాతం తగ్గింది. దీని మీద ఏమి చర్య తీసుకోబోతున్నారో మంత్రిగారిని చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దీపం కనెక్షన్‌లో 2004లో కూడా, 32 లక్షల దీపం కనెక్షన్స్ ఇచ్చారు. అయితే వాడకం 14 శాతం మాత్రమే ఉంది. ఈ రోజు ఇది 92 శాతానికి వాడకం పెరిగింది. ఈ మూడు సంవత్సరాల్లో ఇంతంగా పెరిగిందనేది మనం గుర్తుపెట్టుకోవాలి.

( అంతరాయం )

2004లో ఉన్న రీఫిల్స్ సంఖ్య 34.10 లక్షలు, ఈరోజు చూస్తే 47.49 లక్షలకు పెరిగాయి. ఇందులో రెండవ విషయం లేదు. బల్క్‌గ్యాస్ చూస్తే, 2004లో 58,000 మెట్రిక్ టన్నుల వాడకం నెలకు ఉంటే, ఈనాడు 72,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ నెలకు వాడుతున్నారు. తగ్గించడం మాకు ప్లెషర్ కాదు. ఈరోజు మున్సిపల్ కార్పొరేషన్‌లో 10 లీటర్లు ఇస్తున్నాము. మున్సిపాలిటీలలో 6 లీటర్లు, మండల హెడ్‌క్వార్టర్స్‌లో 5 లీటర్లు, రూరల్ ఏరియాస్‌లో 3 లీటర్లు, దీపం కనెక్షన్ ఉన్న వారికి 2 లీటర్లు కిరోసిన్ సప్లై చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నాము. వారు పెంచితే దానిని దామాషాగా మళ్లీ పెంచడానికి పరిశీలిస్తాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః మంత్రిగారు ఇంతకుముందు 34 లక్షల రీఫిల్స్ ఉంటే, ఇప్పుడు 47 లక్షల రీఫిల్స్ అయినాయని అన్నారు. కమర్షియల్ సైడ్ బ్లాక్ మార్కెట్‌లో అవన్నీ పోతున్నాయా లేక ఎవరయినా తీసుకువెళ్లి అమ్మడం జరుగుతోందా? మొన్ననే సివిల్ సప్లైస్‌వారు రైడ్ చేస్తే కొన్ని దొరికాయన్నారు. మళ్లీ ఆ విధంగా రైడ్స్ జరుగుతున్నాయా? లేదంటే, ఎవరు వచ్చినా వారికి ఇస్తూ పోతే ఎలా? 2002న ఉత్తర్వు వచ్చిందని అన్నారు. 5.5 లీటర్స్ తగ్గించడం జరిగిందన్నారు. 2002లోఉత్తర్వు వచ్చినా, 2004లో జూలై వరకూ కిరోసిన్ 5.5 లీటర్స్ ఇచ్చారు. ఇప్పుడు 10 లీటర్స్ కూడా కిరోసిన్ హైదరాబాద్ నగరంలో దొరకడం లేదు. దాని మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? రాత్రిపూట కిరోసిన్ సప్లై చేస్తున్నారు. తెల్లవారు దొరకడం లేదు. దానికిగాను చర్యలు తీసుకుంటున్నారా? నగరంలో దీనికి సంబంధించి సమావేశం పెట్టడం లేదు. పేదలకు వంట

చేసుకునేందుకు, ఇంట్లో దీపం పెట్టుకునేందుకు చాలా కష్టంగా ఉంది. దీని మీద తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః క్రితంసారి అసెంబ్లీ సమావేశాలప్పుడు నగరంలోని ఎం.ఎల్.ఏలతో మీటింగ్ పెడతామని వాగ్దానం ఇచ్చాను. అదే ప్రకారంగా ఒకసారి సమావేశాన్ని ఫిక్స్ చేశాము. స్థానికంగా ఉన్న ఎం.ఎల్.ఏలను పిలిచాము. అయితే వారికి ఆ రోజు మరొక మీటింగ్ ఉందని చెప్పడంతో ఈ సమావేశాన్ని పోస్ట్‌పోన్‌చేయడం జరిగింది. వారం, పది రోజులలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం జరుగుతుంది. ఈ 34 లక్షల రీఫిల్లింగ్ నుండి 47 లక్షలకు రీఫిల్లింగ్ పెరిగిందని అన్నారు. కమర్షియల్‌గా డైవర్ట్ అవుతోందాఅని అన్నారు. ఈ రోజు కిరోసిన్, గ్యాస్ డైవర్షన్ జరుగుతున్న మాట వాస్తవమే. దాచిపెట్టవలసిన అవసరం లేదు. దానికిగాను ఈనాడు విజిలెన్స్, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్‌వారు ఎప్పటికప్పుడు దాడులు జరుపుతున్నారు. కంట్రోల్ చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. కిరోసిన్ లీటరు తొమ్మిదిన్నర రూపాయలకు ఇస్తున్నాము. బయట రు.30 పైన ఉంది. తప్పకుండా మిస్‌యూజ్ జరిగే అవకాశం ఉంది. నిన్ననే ఆన్‌లైన్‌లో, ఈ-సేవ కేంద్రాల ద్వారా అదే విదంగా సెల్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు మూమెంట్స్‌అన్నీ మానిటర్ చేయడానికీ, బియ్యం, చక్కెర, గోధుమలకి సంబంధించి మేము లాంజ్ చేయడం జరిగింది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశాము. వచ్చే నెల నుండి కిరోసిన్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ జరగాలి. గ్యాస్‌కి సంబంధించి డైరెక్షన్స్ డైవర్షన్ ఆపడానికి, సి.ఎన్.జీ కానీ ఆటో ఎల్.పి.జి. కేంద్రాలు రాష్ట్రంలో విరివిగా ఓపెన్ చేయడం ద్వారా రాబోయే రోజుల్లో నూటికి నూరు
పాళ్లు డైవర్షన్‌ని కంట్రోల్ చేస్తాము.

## జంట నగరాలలోని నివాస ప్రాంతాలను వాణిజ్య ప్రాంతాలుగా మార్చుట

ప్రశ్న నెం. 108(7167)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ(చంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకత్‌పురా), మహ్మద్ ముక్తాదా ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి(చార్మినార్), మహ్మద్ మొజమ్‌ఖాన్(ఆసిఫ్‌నగర్) - గౌ.న మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో నివాస ప్రాంతాలు వాణిజ్య ప్రాంతాలుగా రూపొందుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, జంట నగరాలలో ప్రస్తుతమున్న నివాస, వాణిజ్య ప్రాంతాల వివరాలేమిటి?

ఇ) నివాస ప్రాంతాన్ని వాణిజ్య ప్రాంతంగా మార్చడానికిగల నిబంధనల వివరాలేమిటి? ఈ నిబంధనలను ఉల్లంఘించినందుకు విధించే శిక్ష ఏమిటి?

ఈ ) గత మూడు సంవత్సరాలలో వాణిజ్య ప్రాంతాలుగా మార్చబడిన నివాస ప్రాంతాల వివరాలు ఏమిటి? మార్పిడి కోసం ప్రతిపాదించిన ప్రాంతాల వివరాలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) అవునండి

ఆ) హైదరాబాదు నగర మాస్టర్ ప్లానులో నివాసం, వాణిజ్యం, పబ్లిక్, సెమి-పబ్లిక్, పరిశ్రమలు, రిక్రియేషన్ వంటి వివిధ వినియోగాల కోసం భూమిని ప్రత్యేకించడమయింది. వాణిజ్య వినియోగం కోసం ప్రత్యేకించిన ప్రాంతాలలో రెండు సెంట్రల్ వ్యార జిల్లాలు అంటే అఫ్జల్గంజ్, ఆబిడ్స్, నాంపల్లి, సుల్తాన్‌బజార్ ప్రాంతాలతో కూడిన హైదరాబాదు ప్రాంతం, రాష్ట్రపతి రోడ్, మహాత్మాగాంధి రోడ్, స్టేషన్ రోడ్, జనరల్ బజార్, ప్రాంతాలతో కూడిన సికింద్రాబాద్ ప్రాంతం చేరివున్నాయి. అన్ని ప్రధాన రోడ్ల వెంబడి గల స్థలాన్ని వాణిజ్య వినియోగానికి ప్రత్యేకించడమయింది. ఆ తరువాత 15.11.2002 తేదీగల మున్సిపల్ పరిపాలన శాఖ ఎం.ఎస్.నెం. 508 జీ.ఓ., 11.3.2004 తేదీగల మున్సిపల్ పరిపాలన శాఖ ఎం.ఎస్.నెంః 92 జి.ఓ.,22.11.2005 తేదీగల మున్సిపల్ పరిపాలన శాఖ ఎం.ఎస్.నెంః944లో 61 రోడ్లను వాణిజ్య రోడ్లుగా ప్రకటించడంమయింది.

( ప్రకటిత వాణిజ్య రోడ్ల జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది )

ఉ.10.00

ఇ ) వాణిజ్యాభివృద్ధి చెందగల సామర్ధ్యం ఆ ప్రాంతంలో ఉండాలి లేదా స్థలాలు ప్రకటిత వాణిజ్య రోడ్డుకు ఆనుకొని వుండాలి. ప్రభుత్వం, హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ నుండి ముందస్తు అనుమతి పొందాలి. ప్రస్తుతమున్న ప్రతిపాదిత భవనం వాణిజ్య భవనాల కోసం నిర్ధిష్ట పరిచిన భవన నియమావలి ప్రకారం వుండాలి.

1955, MCH చట్టంలోని నిభందనల ప్రకారం, అనధీకృత మార్పిడి విషయంలో MCH రూ.5వేంల జరిమానా విధించవచ్చును. ఆ నేరాన్ని అలాగే కొనసాగిస్తున్నట్లయితే, రోజుకు రూ.100/- ల జరిమానా విధించవచ్చును. వర్తక లైసెన్సను రద్దు చేయవచ్చును.

ఈ) గత మూడు సంవత్సరాలలో, 11.3.2004 తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ ఎమ్.ఎస్. నెం. 92 జి.ఓ. 22.11.2005తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ ఎమ్.ఎస్.నెం.944 జి.ఓ.లలో ప్రభుత్వం ఫతేమైదాన్ రోడ్డును జూబ్లీహిల్స్ రోడ్డు నెం. 36ను వాణిజ్య ప్రాంతంగా ప్రకటించింది. అమీర్‌పేట, శ్యామ్‌కర్మ్ రోడ్డును, బంజారాహిల్స్ రోడ్డు నెం.14ను, బంజారా హిల్స్ రోడ్డు నెం.10,11లను కలిపే లింకు రోడ్డున వాణిజ్య ప్రంతాలుగా ప్రకటించాలని హుడా నుండ. మూడు ప్రతిపాదనలు అందాయి . ఇవి ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, this question is a very important one because the City of Hyderabad, at a very fast pace, is being converted into a concrete jungle. The projected population and the growth rate of the City is 67% which supposed to be higher than any state in India and the projections for the next ten years, the total population of the City might cross 2.50 crores. But, the percentage of roads in the City is only 6-½% and the pollution levels - air or noise - have been increased. During the course of the reply given by the Hon'ble Minister that some of the major main roads have been declared as commercial roads which means that any commercial activity can be carried out along the side of these roads. My question is that when these roads are declared as commercial areas, what about the parking places? As there is no sufficient parking places, day-in-and-day-out and from dawn to dusk, traffic jams are taking place in these areas. As per the Municipal Corporation of Hyderabad Act, only

61% of the roads are supposed to be declared for the purpose of commercial activity. Further, in the recent past, the High Court of Andhra Pradesh had also intervened into this matter and pointed out about the violation of the provisions of the Municipal Act in regard t conversion of residential areas into commercial zones. This august House would be surprised to see the list that was submitted to the High Court. According to which, in Circle No. 1, 35 buildings, Circle No. 2, 17 buildings, Circle No. 3, 75 buildings, Circle No. 4, 91 buildings, Circle No. 5, 302 buildings, Circle No. 6, 21 buildings and in Circle No. 7, 330 buildings, totaling to 871 buildings that have been converted from residential to commercial purposes. I would like to know from the Government as to whether any Sub-Committee was constituted by the Government to look into these aspects and if so, whether any recommendations were made to the Government and the action taken therefor.

Mr. Speaker, Sir, if we look into the metropolitan cities like Delhi, Mumbai, Kolkatta etc., certain areas have been earmarked exclusively for commercial activity. You all know it very well as to what had happened in Delhi in the recent past.

The Supreme Court of India had intervened in between the Local Municipality and the State Government and gave its directions stating that in violation of the building rules, in certain areas, the residential areas were converted into commercial areas, hence all those buildings wherein the commercial activities were being carried out, should be sealed forthwith. In this connection, I would like to know from the Hon'ble Minister as to whether any proposal is being mooted by the Government on the lines of Delhi to declare any areas as commercial zones in the City of Hyderabad.

Further, the Hon'ble Minister has also touched upon imposition of fine in the case of violations from one use to another use. Sir, as it is very important, I may please be permitted to read out certain provisions of the Hyderabad Municipal Corporation Act. As per the Sections 441, 442 and 443 nd Schedule (u) of Section 596 of this Act, any violation, work not commenced without any prior notice and without the prior permission of the Commissioner, the fine is about Rs. 5,000/- etc. Sir, it is not only the question of traffic jams in these areas, but also the question of increasing of pollution levels besides causing revenue loss to the exchequer of the Corporation because the power and water tariff is different for residential and commercial purposes. According to the recommendations, 700% fine should be imposed for violation of the building rules.

Further, I would like to know from the Hon'ble Minister that if the Government is serious about the implementation of the recommendations of the Sub Committee, as to how many zones are going to be declared as commercial zones in the City of

Hyderabad. If there were no such recommendations in the report of the said Committee, I want to know as to whether the Government is contemplating to declare any zones as commercial zones and what are those zones? Therefore, I request the Government kindly to examine the points raised by me and take necessary action to effect the suitable amendments to the existing provisions of the Act.

శ్రీ కోనేరు రంగారావు :- అధ్యక్షా, 59 రోడ్లను గత ప్రభుత్వమే వాణిజ్య ప్రాంతాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కేవలం ఒక్క రోడ్డునే కమర్షియల్ రోడ్డుగా డిక్లేర్ చేయడం, వారి వద్ద నుండి వాలంటరీగా ప్రాపర్టీలను తీసుకోవడం, ఆ రోడ్లను అభివృద్ధి చేయడం జరిగింది. హై కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, 1063 ఆతిక్రమణలను గుర్తించడం జరిగింది. వాటికి నోటీసులు ఇచ్చాము. వీటి విషయంలో తొందరలోనే చర్యలు తీసుకొంటాము. కొత్త మాస్టర్ ప్లాన్ తయారౌతుంది. ఆ ప్లాన్‌లో కమర్షియల్ ప్రాంతాలను గుర్తించడం జరుగుతుంది. అతిక్రమించన వాటికి జరిమానా రూ.500 కాదు. రూ 5000 అని తెలియజేస్తున్నాను. అతిక్రమణ అలాగే కొనసాగిస్తున్నట్లయితే, అది రెక్టిఫైచేసుకోకపోతే ఆ కేసుకి ప్రతి రోజుకు రూ.100ల చొప్పున కలక్టు చేయడం జరుగుతుంది. దీనిని సవరించి ఎక్కువగా జరిమానా వేసి వసూలు చేయడానికి ఆలోచిస్తున్నాము. తప్పకుండా త్వరలో ఆ నిర్ణయం తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

ఉ.10.10

గౌ. సభ్యులు చెప్పినట్లు కమర్షియల్ ఏరియాలను డిక్లేర్ చేయడం తప్పకుండా జరుగుతుంది. మీరు ఇచ్చిన లిస్టులో చాలా ఇచ్చాము. ఇప్పుడు అమలులో ఉన్న వాటికి పెనాలటీలను పెంచి తప్పకుండా దానిని అమలు చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ విధంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి పర్మిషన్సుకు విరుద్ధంగా రెసిడెన్షియల్ ఏరియాలలో కమర్షియల్ యాక్టివిటీస్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా చేసినట్లైతే అటువంటి చోట్ల వారిపై చాలా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా చేసిన వారిపై పెనాల్టీలను వేయడమే కాకుండా , వాణిజ్య లైసెన్సులను కూడా రద్దు చేస్తున్నాము. వారు కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశారా అని అడిగారు. కమిటీని కాన్‌స్టిట్యూట్ చేయలేదు. కానీ ఒకటి రెండు విషయాలలో హైకోర్టులో కేసులు ఉన్నాయి. వారి నుండి ఆదేశాలు పూర్తిగా వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటాము. ఒక విషయంలో కోర్టు నుండి ఆదేశం వచ్చింది. దాని మీద చర్యలు తీసుకుంటున్నాము. 10 వేలకు పైగా ఈ రూల్సు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. అందుచేత హైకోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత తప్పకుండా చర్యలు తీసుకుంటాము. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా జనాభా పెరుగుతోంది. కాబట్టి జనాభా పెరుగుదలకు అనుగుణంగా కమర్షియల్ యాక్టివిటీస్ కూడా పెరుగుతున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేము పర్మిషన్సు ఏమీ ఇవ్వలేదు. హుడా వారు ఇంకో 2-3 రోడ్సు కమర్షియల్ ఏరియాలుగా ప్రకటించమని మా అనుమతికై పంపించడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అందుచేత వారు చెందుతున్న ఆందోళనలో మేము కూడా భాగస్వామ్యం తీసుకుంటూ, తప్పకుండా ఈ యాక్టివిటీస్‌ను అరికట్టడానికి మా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఆ విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Sir, I think the Hon'ble Minister did not hear me properly. I mentioned about Rs. 500/- fine on building or any part of the building

originally constructed or authorized to be used for human habitation not to be used as godowns etc.. ….

MR.SPEAKER : Owaisi saab your contention is, that has to be enhanced…..

SRI AKBARUDDIN OWAISI : Sir, it has to be enhanced. Secondly, the Sub Committee has given its recommendations. What about those recommendations? Thirdly, about creation of zones in Hyderabad city. This is most important. Hon'ble Minister has not replied upon that. And also Sir, Hyderabad Municipal Corporation Act needs to be changed. Clause 44 in Schedule (U) needs to be amended so that heavy penalty can be imposed.

The reply given by the Hon'ble Minister stating that only 61 roads are there and that the High Court has also given the list of commercial activities which are going on Residential areas list, I totally do not agree with that why because, how can there be only 1000 buildings which have come up in commercial areas? 70% of the Hyderabad city residential areas are being converted into commercial activities. Nobody is taking serious about this. Sir, many commercial shopping complexes have come up, where they have cellars and, in that cellars also they have shops. What action has been taken in this regard ? The Hyderabad city is turning into a concrete jungle. People are suffering with air pollution. Many commercial activities do not have proper parking place also. My request is that zones should be created .

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు పెనాలటీస్‌ను పెంచడానికి లోగడ ఒక కమిటీని వేశారు. వారు సిఫారసులు చేశారు. వాటిని త్వరలోనే అమలు జరుపుతాము. హెవీగా పెనాలటీలను వేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ సబ్ కమిటీ రిపోర్టు యాక్సెప్ట్ చేసిన విధంగానే పెనాలటీలు వేయడానికి మేము ఆలోచన చేస్తున్నాము. కొత్తగా మాస్టర్ ప్లాన్ ఒకటి తయారు చేశాము. అది ఆమోదించబడిన వెంటనే మేము దానిని అమలు జరుపుతామని , పెనాలటీలను పెంచడం అనేది తప్పకుండా తొందరగా అమలు చేయడం జరుగుతుందని చెప్పి మనవి చేస్తున్నాను. రూల్సును అతిక్రమించినందుకు ఇప్పుడు వేస్తున్న పెనాల్టీలు చాలా తక్కువ. కాబట్టి ఆ విధంగా అతిక్రమణలు చేసిన వారి మీద కఠినమైన చర్యలు తీసుకునేందుకు మా ప్రభుత్వం, మా డిపార్టుమెంట్ కూడా చాలా గట్టిగా ఉందని చెప్పి మనవి చేస్తున్నాను.

నేను ఇందాకే చెప్పాను. వారు ఆందోళన ఏదైతే చెందుతున్నారో దానిపై మేము కూడా భాగస్వామ్యం పొందుతున్నాము. కానీ ఒకటి రెండు విషయాలు కోర్టులో ఉన్నాయి. కోర్టు నుండి ఆదేశాలు రావలసి ఉంది. అవి వచ్చిన తర్వాత తప్పకుండా చర్యలు తీసుకుంటాము. కాబట్టి వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అతిక్రమణలపై మేము కఠిన చర్యలు తీసుకుంటాము, పెనాల్టీలు వేస్తాము. అదే విధంగా 574 సెల్లార్సును ఈ రోజు నిబంధనల ప్రకారం కోర్టు ఆదేశాల ప్రకారం చాలా గట్టి చర్యలు తీసుకుంటాము. దాదాపు 10 వందల మందికి నోటీసులు ఇచ్చాము. 574 సెల్లార్సును మూసి వేశాము. దీనిలో ఏ విధమైన రాజీ లేదు. మేము చాలా ముఖ్యమైనటువంటి విషయాలన్నీ కూడా పరిగణనలోకి తీసుకుని పట్టణంలో అటువంటి అతిక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటాము. ప్రజా యోగ్యమైన విధంగా మా మునిసిపాలిటీ పని చేస్తుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: The Minister has addressed almost all the issues.

SRI AKBARUDDIN OWAISI : I just want to give one example. The list of areas that have been declared as commercial, was given. Why I am bringing this to your notice Sir is because I am sure that everyday you might also be moving on that road i.e., Road No. 12 Sir. Here it is given from Road nos. 1 and 12 to Police Outpost. Sir, you know where is Police outpost and Road no 12, further ahead of Ohris. And, after Ohris, you yourself noticed and many Minister might have noticed how many commercial activities have come up? Heritage Foods have come, other buildings have come, Restaurants have come What is the fine Sir? It is only Rs. 100 per day. Sir, is it reasonable? where is the traffic heading towards? Where is the raod going? The Government needs to act upon this.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, ఈ విషయంలో రిపీటెడ్‌గా చెపుతున్నాను. ఇప్పుడు వేస్తున్న పెనాల్టీ అంత పెద్దది కాదు. కాబట్టి మేము తప్పకుండా పరిశీలన చేస్తాము. హెవీ పెనాల్టీ వేయడానికి మేము ఒక నిర్ణయం తీసుకున్నాము. అది అమలు జరుపుతున్నాము. గనుక దానిని తప్పకుండా అమలు చేస్తాము......

SRI AKBARUDDIN OWAISI : Not roads Sir, Zones should be created. Areas should be earmarked as commercial areas and residential areas.

శ్రీ కోనేరు రంగారావు: గౌరవ సభ్యులకు తెలుసు. కొన్ని విషయాలలో, కమర్షియల్ యాక్టివిటీస్ విషయంలో ప్రజా ప్రతినిధుల నుంచి రెకమెండేషన్స్ వస్తాయి. వాటిని పరిశీలన చేయవలసిన పరిస్థితి మాకు వస్తుంది. అంత మాత్రాన రూల్సును అతిక్రమించే వారిపైన చర్యలు తీసుకోకపోవడం ఉండదు. కొన్ని సందర్భాలలో లీనియన్స్ స్టెప్స్ తీసుకునే అవకాశం ఉండదు. కమర్షియల్ యాక్టివిటీస్‌లో ప్రభుత్వ అనుమతి లేకుండా, అతిక్రమణలు జరిగిన చోట్ల మేము , మా మునిసిపల్ అధికారులు చాలా తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను. హెవీ పెనాల్టీలు వేయడంలో ఏ విధమైన మరొక ఆలోచన మాకు లేదు. తప్పకుండా రెసిడెన్షియల్ ఏరియాలలో కమర్షియల్ యాక్టివిటీస్ జరిగితే , అక్కడ వాటిని ఎలవ్ చేసే సమస్యే లేదు అన్న విషయాన్ని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మాస్టర్ ప్లాన్ తయారు చేయడంలో, జనాభాను పరిగణనలోకి తీసుకుని తప్పకుండా కమర్షియల్ యాక్టివిటీస్ చేయవలసి ఉంటుంది. గౌ. సభ్యులు రెండు కోట్ల దాకా జనాభా పెరిగే పరిస్థితి ఉందని అంటున్నారు. దాని ప్రకారం కమర్షియల్ యాక్టివిటీస్ కూడా కావాలి కదా? వారికి అవకాశాలు కల్పించాలి కదా? We must observe Rules and regulations..మేము నిబంధనలకు విరుద్ధంగా ఏ విధంగా కూడా మా అధికారులు ఓవర్ టేక్ చేసే సమస్యే లేదు. నిబంధనలను అతిక్రమించిన వారిపై తప్పకుండా కఠినమైన చర్యలు మా అధికారులు తీసుకుంటారని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No.40(7201) has been postponed at request of the Member

**ఉ.10.20** **తారాకరామ లిఫ్టు ఇరిగేషన్ రెండవదశ**

**ప్రశ్న నెం. 84( 7536)**

సర్వశ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు(నందిగామ),డి.నరేంద్ర కుమార్(పొన్నూరు),ఎస్.మారుతి(చొప్పదండి),వినరేందర్ రెడ్డి (మహబూబాబాద్),కె.వెంకటేశ్వర

రావు(గుడివాడ), కె.సుబ్బరాయుడు(నర్సాపురం) - గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. కృష్ణా జిల్లా, మైలవరం నియోజకవర్గంలో 18000 ఎకరాలకు నీటిని అందించాలనే ఉద్దేశంతో రూపొందించినట్టి తారకరామ ఎత్తిపోతల సాగునీటి పథకం రెండవ దశ కోసం నాబార్డు రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించిన మాట వాస్తవమేనా?

ఆ. 1వ దశ, 2వ దశకు సంబంధించిన పనులు ఇప్పటివరకు ప్రారంభించని విషయం వాస్తవమేనా?

ఇ. అవసరమైన నిధులు లభ్యంగా ఉన్నప్పటికీ పనులు చేపట్టకపోవటానికి గల కారణాలు ప్రభుత్వానికి తెలుసా?

ఈ అయితే, 2007 సంవత్సరంలో ఈ పథకాన్ని పూర్తి చేయటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి(శ్రీ పొన్నాల లక్ష్మయ్య) ః**

అ. 2వ దశ క్రింద 4242 ఎకరాలకు సాగునీటి సౌకర్యాలను కల్పించడానికి నాబార్డు రు. 9.85 కోట్లను కేటాయించింది.

ఆ. 1వ, 2వ దశల క్రింద పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ ఈ పథకాలను మార్చి,2008 నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ డి.ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, తారకరామ ఎత్తిపోతల పథకం క్రింద జిల్లాలోని నందిగామ, మైలవరం,నూజివీడు, గన్నవరం నియోజకవర్గాలలోని 8 మండలాలలోని 64 గ్రామాలలో 56 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి తేబడుతుంది. RIDF-8 క్రింద మొదటి దశలో 12,556 ఎకరాలకు రు. 24 కోట్ల 97 లక్షలు మంజూరు చేయబడింది. రెండవ దశ RIDF-10 క్రింద 4,242 ఎకరాలకు రు. 10 కోట్ల 93 లక్షలు మంజూరు చేయబడింది. మొత్తం రు.35 కోట్ల 90 లక్షలు మంజూరైనప్పటికీ ప్రభుత్వం పనులు ఎందుకు చేయలేకపోతున్నదో మంత్రి గారు చెప్పాలి. అదేవిధంగా వెల్లటూరు,కౌలూరు, చెరువుమాదారం సబ్ లిఫ్టులలో పనులకు సంబంధించిన టెండర్లు ఎప్పుడు ఫైనలైజ్ చేసి, ఎప్పుడు పనులు ప్రారంభిస్తారో కూడా మంత్రి గారు చెప్పాలి. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద నందిగామ, మైలవరం, తిరువూరు, నూజివీడు, గన్నవరం ప్రాంతాల్లో శ్రీశైలం, సాగర్ డ్యాముల్లో నీళ్లున్నప్పటికీ మా జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు క్రిష్ణా జలాలు రావటం లేదు. ఇదే వేదిక ద్వారా మేం జీరో అవర్‌లోనూ, వాయిదా తీర్మానం ద్వారానూ మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. మీరు కూడా మంత్రి గారికి ఒక సమావేశం ఏర్పాటు చేసి మాకు నీళ్లు ఇవ్వమని కూడా చెప్పారు. కాని ఇప్పటి వరకు మంత్రి గారు మాతో కాని, సాగర్ అధికారులతో కాని సమావేశం ఏర్పాటు చేయలేదు. చివరికి లిఫ్ట్ ఇరిగేషన్‌లో కూడా నాబార్డు కార్యక్రమాల పనులకు సంబంధించి సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టులు తొమ్మిది నెలలుగా ఖాళీలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 400 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికి మంత్రి గారికి వాటిని ఫిలప్ చేయటానికి తీరిక లేదు. దాని వల్ల పనులు నత్తనడక నడుస్తున్నాయి. అట్లాగే భూసేకరణ ఇంకా ఎంతవరకు చేయాల్సిన అవసరముంది? పనుల కొరకు డబ్బులు మంజూరైనా ఎందుకు చేయలేకపోతున్నారు?పనులు నత్తనడక ఎందుకు నడుస్తున్నాయి? మంత్రిగారు పర్యవేక్షణ

చేస్తున్నారా లేదా? తారకరామ ఎత్తిపోతల పథకం క్రింద మూడవ దశ క్రింద చేపట్టబోయే పనులు ఏ దశల్లో ఉన్నాయి? ఇవన్నీ మంత్రి గారు సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఇప్పటివరకు 6130 ఎకరాలకు సాగునీరు అందించే దిశలో పనులు పూర్తి అయ్యాయి. అదేవిధంగా కౌలూరు, వెల్లటూరు ప్రాంతాలలోని 5,400 ఎకరాలు సాగునీరందించే అవకాశాల క్రింద భూసేకరణలో జాప్యం జరిగింది. ఈ భూసేకరణకు సంబంధించి రైతులు హైకోర్టును ఆశ్రయించినందువల్ల భూసేకరణలో వివాదాలు తెలెత్తినందువల్ల ఆల్టర్నేట్ డిజైన్‌ను ప్రతిపాదించటం జరిగింది. దాని వల్ల కాలువల ద్వారా కాకుండా ప్రెషర్‌మైన్ల ద్వారా నీరందించటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం ప్రకారం అందుకవసరమైన టెండర్స్ కూడా పిలవటం జరిగింది. ఈ నెల 29లోపల టెండర్లు పూర్తవుతాయి. ప్రైస్ బిడ్ ఓపెనింగ్ వచ్చే నెల 2వ తేదీన జరుగుతుంది. వచ్చేనెల నుంచి పనులు జరగటానికి అవకాశమున్నది. ఇంతే కాకుండా మొత్తం పనులు ఫేజ్ వన్ మరియు ఫేజ్‌టుకు సంబంధించి 2008 నాటికి పూర్తి చేయటానికి నిర్ణయం జరిగింది.

శ్రీ డి.ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, మంత్రి గారు పూర్తి సమాధానం చెప్పలేదు. మీరైనా చెప్పండి...... మూడవ దశ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి? వాటి ప్రతిపాదనలు నాబార్డుకు వెళ్లాయా లేదా? అదేవిధంగా మొదటి, రెండు దశల్లో 16,798 ఎకరాలకు గాను ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారు? మూడవ దశ ఎప్పుడు ప్రారంభం చేస్తారు? అదేవిధంగా 56 వేల ఎకరాలలో మూడు దశల క్రింద 24,930 ఎకరాలు పోతే మిగతా 31 వేల ఎకరాలకు పోలవరం రైట్ కెనాల్ క్రింద చేపట్టాల్సిన పనులు సుప్రీం కోర్టు సాధికారిక కమిటీ పరిధిలో ఉన్నాయి కాబట్టి నాబార్డు క్రింద ప్రతిపాదన చేసే ఆలోచన చేయాలి. మూడవ దశ మంజూరు ఎప్పుడు చేస్తారు? మొదటి, రెండు దశల్లో ఇప్పటి వరకు డబ్బు ఎంత ఖర్చు పెట్టారు? భూసేకరణ క్రింద ఎంత ఖర్చు పెట్టారు? పనుల క్రింద ఎంత ఖర్చు పెట్టారు? నాగార్జున సాగర్ కెనాల్‌కు సంబంధించిన సిఇతో నందిగామ, మైలవరం, తిరువూరు,నూజివీడు, గన్నవరం ప్రాంతాలకు సంబంధించిన నీటి కేటాయింపుల విషయమై ఎప్పుడు మీటింగ్ ఏర్పాటు చేస్తారు? డ్యామ్ సిఇ గారితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి కనీసం చెరువులకు నీరిచ్చే ప్రయత్నమైనా చేయమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చనుమోలు వెంకట రావు (మైలవరం): అధ్యక్షా, వారు చెప్పినట్లుగా ఏమీ లేదు. ప్రోగ్రెస్ జరుగుతోంది. ఇ ఇల ఖాళీలున్నా ఇన్‌ఛార్జ్ ఇ ఇల ద్వారా పనులు జరుగుతున్నాయి. దేరీజ్ నో ప్రాబ్లం. అయితే ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లం ఉన్న మాట మాత్రం వాస్తవం. ల్యాండ్ అక్విజిషన్ అవాయిడ్ చేయటం కోసం ప్రెషర్ మైన్స్ ద్వారా డిజైన్స్ చేశారు. అవి కూడా టెండర్స్ పిలిచారు. The works are in progress. సెకండ్ స్టేజ్ కంప్లీట్ అవుతుంది.ఈ సంవత్సరంలోనే కంప్లీట్ అవుతుంది. థర్డ్ ఫేజ్‌కు ఎస్టిమేట్స్ తయారయ్యాయి. పంపించారు. శాంక్షన్ అవుతాయి. I am satisfied with the works going on in my Constituency

పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాల జోలికి పోవటం లేదు. ఫేజ్ వన్‌లో 12,556 ఎకరాలకు నిర్ణయం చేస్తే అందులో 1,026 ఎకరాలు పోలవరం రైకెనాల్ క్రింద వస్తుందని, అదేవిధంగా ఫేజ్‌టు లో 4,142 ఎకరాలకు పనులు చేపట్టటానికి టెండర్స్ ప్రక్రియ మొదలైంది. ఫేజ్ త్రీలో 8,132 ఎకరాలకు సాగునీరు అందించటానికి ఎస్టిమేట్స్ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. అవి ఈ మధ్యనే వచ్చాయి. ప్రభుత్వ పరిశీలన తరువాత తుది నిర్ణయం తీసుకొని ఆ పనులు మొదలుపెట్టటానికి ప్రయత్నం

చేస్తాము. అదేవిదంగా బ్యాలన్స్ ఏదైతే ఉందో..... చివరి ఆయకట్టు పోలవరం రైట్ కెనాల్ క్రింద వచ్చే అవకాశమున్నందున దాని ప్రస్తావన తీసుకురావటం లేదు. ఏదియేమైనా నీటిపారుదల శాఖలో ఇంజనీరింగ్ సిబ్బంది చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టి చాలా ఖాళీలున్నవి. అయినప్పటికీ ప్రమోషన్ల ద్వారా ఆ ఖాళీలను భర్తీ చేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. త్వరలో ఈ పోస్టులను ఫిలప్ చేస్తాము.

MR. SPEAKER : Minister garu you can have a meeting with the concerned MLAs.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః తప్పనిసరిగా వచ్చేవారంలో ఈ మీటింగ్ ఏర్పాటు చేస్తాను సర్..........

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### నిజాం సాగర్ ప్రజెక్టు నుండి సింగనూరు రిజర్వాయరుకు నీటిని విడుదల చేయుట

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.84-ఎ(7526 క్యూ)**

సర్వశ్రీ పి.సుదర్శన్ రెడ్డి (బోధన్), బి.గోవర్ధన్ (ఆర్మూర్), ఎస్.గంగారాం (జుక్కల్), ఎ.ఇంద్రకిరణ్‌రెడ్డి (నిర్మల్), కె. కోనప్ప (సిర్పూర్ కాగజ్‌నగర్) - గౌరవనీయులైన భారీ సాగునీటి, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద సింగనూరు రిజర్వాయర్‌ను నిర్మించిన విషయం వాస్తవమేనా?

ఆ. నిజాంసాగర్‌లో నీటి మట్టాలను క్రమబద్ధం చేస్తూ, సింగనూరు రిజర్వాయరుకు నీటిని విడుదల చేస్తూ ఎమ్ఎస్ నెం.93 జిఓను ప్రభుత్వం జారీ చేసిన విషయం వాస్తవమేనా?

ఇ. జి.ఓ.లో నిర్ణయించిన విధంగా నీటిని విడుదల చేయడం లేదన్న విషయం కూడ వాస్తవమేనా?

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**భారీ సాగునీటి, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :**

అ. లేదండీ. అయితే నిజాంసాగరు ప్రాజక్టు ఎగువ ప్రవాహం వైపున సింగూరు రిజర్వాయరును నిర్మించడమయింది.

ఆ. నిజాం సాగరు ప్రాజెక్టు ఎగువ ప్రవాహం భాగాన వున్న సింగూరు రిజర్వాయరుకు సంబంధించి ప్రభుత్వం 24.2.1990 తేదీ గల ఎమ్.ఎస్. నెంబర్ 93 జిఓ.లో సింగూరు డ్యాము తాత్కాలిక నిర్వహణ నియమావళిని జారీ చేసింది. అంటే జంటనగరాలకు నీటి సరఫరా చేసే నిమిత్తం సక్రమంగా, సకాలంలో నీటిని విడుదల చేసేలా చూడటానికి ప్రతి నెల 1వ తేదీన కనీస రిజర్వాయరు మట్టాలను నిర్వహించాలని ఆ నియమావళిలో తెలియజేసింది.

ఇ. లేదండీ.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.30

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : అధ్యక్షా, 1931 లో నిజాం పీరియడ్‌లో నిజాంసాగర్ డ్యామును పూర్తి చేశారు. అప్పుడు వుండే 113 టిఎంసిల నీటి వనరులను దృష్టిలో పెట్టుకుని నిజాంబాదు డిస్ట్రిక్ట్‌లో 2.75 లక్షల ఎకరాలను సాగు చేయడానికి అవకాశం ఇచ్చారు. 1931 నుంచి 1970 వరకు 2.75 లక్షల ఎకరాలలో పంటలు పండించుకుంటే, 1970 తర్వాత ఒకసారి వాటర్ తగ్గితే హైడ్రాలిక్ సర్వే చేస్తే , ఆ సర్వేలో 18 టిఎంసిల మేరకు పూడిక వుందని తేలితే, దాన్ని దృష్టిలో పెట్టుకుని నిజాంసాగర్‌ను మళ్లీ బాగుచేయాలనే ఉద్దేశ్యంతో ఎఫ్ఆర్ఎల్ నాలుగున్నర ఫీట్లు పెంచిన తర్వాత, ఆ రోజున 18 టిఎంసిల ప్రాజెక్టు కెపాసిటీ తగ్గిపోయింది. అదే విధంగా ఏదైతే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మన జిల్లాలో కట్టారో, దాంట్లో కూడా 44 వేల నిజాంసాగర్ ఆయకట్టు ముంపుకు గురైంది. మిగిలిన 2. 31 లక్షల ఎకరాలకు పదహేడేళ్ల తర్వాత కనీసం 3 టిఎంసి ల నీరు రావాలనే ఉద్దేశ్యం తో, ఎక్కడైతే పూడిక తీసే అవకాశం లేదో, దాన్ని దృష్టిలో పెట్టుకుని, నిజాంసాగర్‌కు ఎక్కడి నుంచైతే వాటర్ వస్తోందో, ఆనిజాంసాగర్‌కు పైన సింగనూరు వద్ద 30 టిఎంసిల కెపాసిటీతో ఆనకట్ట కట్టారు. ఏదైతే హైదరాబాదు-సికింద్రాబాదు జంట నగరాలకు ఇచ్చే నాలుగు టిఎంసిల నీరు పోను బ్యాలెన్స్ పది, పన్నెండు టిఎంసిల తర్వాత ఏదైతే ఓవర్‌ఫ్లో వుందో దాన్ని నిజాంసాగర్‌కు వదలాలని ఆరోజు జీ.ఓ. ఇచ్చారు. అయితే ఆ జీఓ ను ప్రక్కన బెట్టి గత 1993 నుంచి 2004 వరకు ఫస్ట్ క్రాప్‌కు కూడా నీరు ఇవ్వలేదు. దాన్ని దృష్టిలో పెట్టుకుని మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని అడుగుతున్నాను. 1993 లో ఒకటిన్నర టిఎంసి వదిలితే ఒక టిఎంసియే వచ్చింది . 1994 లో ఒకటిన్నర టిఎంసి వదిలితే ఒక టిఎంసి వచ్చింది, 1996-97 లో మూడు టిఎంసిలు వదిలితే ఒకటిన్నర టిఎంసి వచ్చింది, 97-98 లో ఐదు టిఎంసి లు వదిలితే రెండున్నర టిఎంసిలు వచ్చింది. 2000 సంవత్సరంలో ఆరు టిఎంసిలు వదిలితే నాలుగు టిఎంసి లు మాత్రమే వచ్చింది. విడుదలైన వాటర్ కూడా సింగనూరు నుంచి నిజాంసాగర్ రావడానికి, ఇక్కడ చూస్తే 50 కిలోమీటర్లున్నా ఏదైతే నది ప్రవహిస్తోందో అది 135 కిలోమీటర్లుంది. మీరు ఏదైతే సెకండ్ క్రాప్‌కు నీరు వదలుతున్నారో అందులో 50 శాతం కూడా మాకు రావడం లేదు. కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని మాకు ఏదైతే నీరు వదలుతున్నారో ఆ నీటిని ఫస్ట్ క్రాప్‌కు వదలాలి. ఏదైతే ఎక్సెస్ వాటర్ వుందో 10 టిఎంసి తర్వాత దాన్ని ఫస్ట్ క్రాప్‌లో కనీసం 1.31 లక్షల ఎకరాలకు ఇవ్వాలి. ఎనో సంవత్సరాల నుంచి నీరు లేక, పంటలు పండక ఆ భూములన్నీ బీడు భూములుగా మారిపోతున్నాయి. ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డిగారు వచ్చిన తర్వాత వారు జలయజ్ఞం స్టార్ట్ చేయడం వల్ల , మన దగ్గర వున్న వున్న అలీసాగర్, గుత్పా ఈ రెండు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను రెండు నెలల్లో స్టార్ట్ చేసే పొజిషన్‌లో వున్నాం . వీటి క్రింద 90 వేల ఎకరాలు పోగా బ్యాలెన్స్ వున్న ఎకరాలకు ఫస్ట్ క్రాస్‌కు నీరు ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక కెనాల్స్ విషయానికి వస్తే అవి చాలా కాలం క్రితం నిర్మాణం చేసినవి కాబట్టి వాటిని రిపేర్ చేయవలసిన అవసరం వుంది. మొదట మూడు వేల క్యూసెక్కులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వాటిల్లో ఇప్పుడు కేవలం 1600, 1700 క్యూసెక్కులు వదిలితే కూడా ఆ వాటర్ చివరి వరకు వచ్చే పరిస్థితి లేదు. ఈ యు.టి. లన్నీ కూడా 75 సంవత్సరాల క్రింద నిర్మాణం చేయబడ్డవే . ఆ యు.టి. లు చాలా ఎక్కువగా వున్నాయి, అవి ప్రస్తుతం ఉపయోగంలో లేవు కాబట్టి వెంటనే వాటిని టేకప్ చేయాలి. సింగీత, కళ్యాణి ఆనకట్టల వంటి చిన్నచిన్న సోర్సెస్ నుంచి ఒక టిఎంసి చొప్పున వాటర్ నిజాంసాగర్‌కు వస్తోంది. లెవెల్ పర్మిట్ చేయకుంటే డైరెక్టుగా ఆ వాటర్‌ను కెనాల్‌లోకి వేసుకుంటున్నాం . పోచారం నుంచి రెండు టిఎంసిలు, అలాగే నక్కవాగు నుంచి ఈవిధంగా ఐదారు టిఎంసిల నీరు వస్తోంది. మాకు కూడా ఈ ఆరు టిఎంసిల నీటిని డైరెక్టుగా వదలితే ఫస్ట్ క్రాప్ పండించుకోవడానికి అవకాశం ఉంటుంది. కావున ఈ విషయాన్ని మంత్రిగారు తప్పకుండా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిమమ్ రిజర్వాయర్ లెవెల్స్‌కు పైన వున్న వాటర్‌ను వదలాలని వారు ప్రధానంగా అడుగుతున్నారు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మీరన్నట్లుగా మినిమమ్ రిజర్వాయర్ వాటర్ లెవెల్స్ పైన వున్న నీటిని వదలాలనే అంశం ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. అయితే మినిమమ్ వాటర్ లెవెల్స్ ప్రతి నెలా కూడా జీ.ఓ. ప్రకారం మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే దాదాపు 6.96 టిఎంసిల నీరు జంటనగరాల తాగునీటి అవసరాలకు ప్రత్యేకంగా కేటాయించిన నేపథ్యంలో ఈ లెవెల్స్ మెయిన్‌టెయిన్ చేయవలసిన అసరం వుంది. లోయర్ రైపేరియన్ రైట్స్ వున్న మహబూబ్‌నగర్ కెనాల్, ఫతేనగర్ కెనాల్ ఈ రెండింటికీ 4 టిఎంసిలు విడుదల చేయవలసి వుంటుంది. ఆ తర్వాతే నిజాంసాగర్‌కు 8.35 టిఎంసి ల నీటిని విడుదల చేయవలసి వుంటుంది. గత సంవత్సరం 200-06 రబీలో 8 టిఎంసిల నీరు విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో 1.30 లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఈ సంవత్సరం రబీలో 1.50 లక్షల ఎకరాల కోసం నీటి విడుదల ప్రణాళిక సిద్ధం చేయబడింది. ముఖ్యంగా మొదట ఖరీఫ్‌లోనే నీటిని విడుదల చేయాలంటే దాని మీద ఒక అధ్యయనం చేయవలసిన అవసరం వుంది. ట్రాన్స్‌మిషన్ లాసెస్ విషయంలో గానీ, మొదటి పంటకు నీరు ఇచ్చే విషయంలో శాఖాపరంగా అధ్యయనం చేయించిన తర్వాత ఆ విషయాన్ని సభ దృష్టికి, గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొస్తాను.

మిస్టర్ స్పీకర్ : యు.టి. కెనాల్స్ బాగా లేవు, నిజాంసాగర్ సమగ్ర డెవలప్‌మెంటు కోసం కొన్ని ప్రతిపాదనలు వున్నాయి, వాటి విషయంలో ఏమి చేస్తారని సభ్యులు అడుగుతున్నారు. May be, you can have meeting with the concerned district MLAs and others.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీటింగు పెట్టవచ్చు . ఇప్పటికే ఈ అంశం ప్రత్యేకంగా ప్రభుత్వ పరిశీలనలో వుంది. విడుదల చేసిన నీరు సగం కూడా నిజాంసాగర్ కు రావడం లేదనే అంశం ప్రభుత్వ పరిశీలనలో వుంది. అలాగే యు.టి. ల నిర్మాణం జరిగి చాలా కాలం అయింది, వాటిని రిపేర్ చేయాలనే అంశం కూడా వుంది. వీటన్నింటిపై శాఖాపరంగా నివేదిక తెప్పించుకుని తప్పని సరిగా చర్యలు తీసుకుంటాం .

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి : కెనాల్స్‌కు సంబంధించి గత సంవత్సరం చాలా అధ్వాన్నమైన పరిస్థితి వుంది. ఇమ్మీడియేట్‌గా మెయిన్ కెనాల్స్‌ను టేకప్ చేయాలి. రెండు స్పెల్స్‌లో మీరు వాటర్ వదిలితే అందులో 50 శాతం వాటర్ కూడా రావడం లేదు. వీటి మీద ఒకసారి మీటింగు పెట్టండి, ఈ ప్రాబ్లమ్స్‌ను డిస్కస్ చేయవచ్చు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : తప్పనిసరిగా వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే ఇక్కడే మీటింగ్ ఏర్పాటు చేస్తాను.

## ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయితీలకు రూ.5 లక్షలు మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.84-బి(7526- E )

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి (పరిగి), జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట) - గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)	పంచాయతీలకు ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయతీ సంస్థలకు ప్రభుత్వం రూ. 5 లక్షలను కేటాయిస్తోందని ప్రకటించిన విషయం వాస్తవమేనా?

ఆ)	అయితే, జిల్లా వారీగా అట్టి పంచాయతీల వివరాలు, వాటికి కేటాయించిన నిధుల మొత్తం ఎంత?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి(శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ):**

అ)	అవునండీ

ఆ)	ఈ క్రింద పేర్కొనబడిన వివరాల ప్రకారం రూ. 145.15 కోట్ల మొత్తం అవసరం అవుతుంది. We have already circulated that Statement to the Hon'ble Members.

| వరుస సంఖ్య | జిల్లా పేరు | పంచాయతీల మొత్తం సంఖ్య | మొత్తం .... లక్షలలో |
|---|---|---|---|
| 1. | ఆదిలాబాదు | 49 | 245.00 |
| 2. | అనంతపూర్ | 109 | 545.00 |
| 3. | చిత్తూరు | 330 | 1650.00 |
| 4. | కడప | 273 | 1365.00 |
| 5. | తూర్పు గోదావరి | 65 | 335.00 |
| 6. | గుంటూరు | 229 | 1145.00 |
| 7. | కరీంనగర్ | 59 | 295.00 |
| 8. | ఖమ్మం | 52 | 260.00 |
| 9. | కృష్ణా | 109 | 545.00 |
| 10. | కర్నూలు | 166 | 850.00 |
| 11. | మహబూబ్‌నగర్ | 95 | 475.00 |
| 12. | మెదక్ | 55 | 275.00 |
| 13. | నల్గొండ | 89 | 445.00 |
| 14. | నెల్లూరు | 199 | 995.00 |
| 15. | నిజామాబాదు | 76 | 380.00 |
| 16. | ప్రకాశం | 224 | 1120.00 |
| 17. | రంగారెడ్డి | 26 | 130.00 |
| 18. | శ్రీకాకుళం | 236 | 1180.00 |
| 19. | విశాఖపట్నం | 71 | 355.00 |
| 20. | విజయనగరం | 165 | 825.00 |
| 21. | వరంగల్లు | 92 | 460.00 |
| 22. | పశ్చిమ గోదావరి | 128 | 640.00 |
| | | మొత్తం : 2897 | 14515.00 |

రూ. 145.15 కోట్లు

ఉ. 10.40

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో 21,800 పంచాయితీలున్నాయి. 2800 గ్రామ పంచాయితీలు యునానిమస్‌గా ఎన్నిక అయ్యాయి. ప్రభుత్వం ఎన్నికల మొదట్లో ప్రోత్సాహకంగా చిన్న పంచాయితీలకు రు.5 లక్షలు , మేజర్ పంచాయితీలు రు.15 లక్షలు ఇస్తామన్నారు. మొత్తం రు.145 కోట్లు అవుతుంది. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ఉన్న జిల్లాలలో గ్రామ పంచాయితీలకు వచ్చే జెజెఎస్‌పై, జెఆర్‌పై అన్నింటిలో డబ్బులు ఇవ్వడం లేదు. ఈ రోజు గ్రామ పంచాయితీలకు ఒక్క రూపాయి కూడా డబ్బు లేదు. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీకి సెపరేట్‌గా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా అర్థం కావడం లేదు. గ్రామ పంచాయితీలు నిర్వీర్యం అవుతున్నాయి. గ్రామ స్వరాజ్యం కావాలని చెప్పిన ప్రభుత్వం , వారికి ఉన్న డబ్బులను తీసుకున్నది. యునానిమస్‌గా ఎన్నికైన వాటికి డబ్బులు ఎప్పటివరకు ఇస్తారు? ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ రాష్ట్రం అంతా వస్తుంది. రాష్ట్రంలో ఉన్న పంచాయితీలకు వచ్చిన డబ్బులను కట్ చేశారు. దానిని ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీకి మార్చారు. గ్రామ పంచాయితీలు ఎలా బాగుపడతాయి? వాటిలో ఒక్క రూపాయి పని కూడా జరగడం లేదు. గ్రామాలలో పారిశుధ్యం, రోడ్లు, బల్బులు వేసే పరిస్థితి లేదు. యూనానిమస్ డబ్బులు ఎప్పుడు ఇస్తారు?

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం)ః అధ్యక్షా, స్థానిక సంస్థలకు ఎన్నో మోసాలు చేశారు. అందులో ఇది కూడా ఒక మోసం . మంత్రిగారు సమాధానంలో ఏ ఏ జిల్లాల్లో ఎన్ని పంచాయితీలు యునానిమస్ అయ్యాయి? దానికి ఎంత డబ్బు అవసరం ఉంటుంది? అంటే మంత్రిగారు సమాధానంలో ఈ బడ్జెట్‌లో పెట్టామని, ఇన్ని రోజులలో రిలీజ్ చేస్తామని ఎక్కడా చెప్పలేదు. 2897 పంచాయితీలు యునానిమస్ అయ్యాయి. వాటికి రు.145 కోట్లు అవసరం ఉందని మంత్రిగారు సమాధానం చెప్పారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు అయి సంవత్సరం అవుతుంది. బడ్జెట్ సెషన్ అయిన తరువాత గ్రామ పంచాయితీ ఎన్నికలు అయ్యాయి కాబట్టి ఈ నిధులు విడుదల చేయడానికి అప్పుడు కుదరలేదు. రోశయ్యగారు మొన్న బడ్జెట్‌లో అయినా పెడతారని చాలా ఆశతో చూశము. ఈ డబ్బు గురించి చాలా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని అందరికీ తెలుసు. మంచి ప్రోత్సాహకాలు ఇచ్చారని చాలా పంచాయితీలు అయ్యాయి. ఎప్పుడు విడుదల చేస్తారోనని ఆదుర్దాతో చూస్తున్నారు. మీరు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోయారు. ఇది గ్రామ పంచాయితీలకు సంబంధించింది. అందులో లోకల్‌బాడీస్‌కు సంబంధించిన విషయం కాబట్టి దయఉంచి ఈ డబ్బులు జిల్లాల వారీగా ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారు? బడ్జెట్‌లో పెట్టలేదు. ఇన్‌కార్పోరేట్ చేస్తారా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః వారు ఎన్ఆర్ఇజిపి నుండి అని చెప్పారు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెట్టిన స్కీమ్. స్టేట్ గవర్నమెంట్ 10 శాతం, సెంట్రల్ గవర్నమెంట్ 90 శాతం ఇస్తుంది. దానికి గ్రామ పంచాయితీలకు ఏ మాత్రం సంబంధం లేదు. అచ్చన్నాయుడుగారు అడిగినట్లు రు.145 కోట్లు అవుతుంది. బడ్జెట్‌లో పెట్టలేదని చెప్పారు. కాని చిన్న పొరపాటు జరిగింది. ఈ అప్రాప్రియేషన్ బిల్‌లో పెట్టి శాంక్షన్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ సంవత్సరం తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డిః మంత్రిగారు మరచిపోయారని చెప్పారు. అప్రాప్రియేషన్ బిల్‌లో పెడతామని అన్నారు. చాలా సంతోషము. ఈ పిఎమ్‌జిపై రోడ్సు అన్నీ టెండర్సు పిలిచినా ఎవరూ తీసుకోవడం లేదు.

# జీరో అవర్

శ్రీ కె. మోహన్‌రావు (పాతపట్నం)ః అధ్యక్షా, గత మూడు సంవత్సరాలుగా జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాన్ని సభ్యులకు లెటర్‌ద్వారా సమాధానం అందివ్వాలని చాల సంధర్భాలలో రూలింగ్ ఇచ్చారు. ఈ మూడు సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా సమాధానం రాలేదు. ఇక్కడ అడిగితే నోట్ చేసుకున్నామని, సమాధానాలు పంపుతామని చెబుతున్నారు. కాని తమరు ఇచ్చిన రూలింగును ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదు.

Mr.Speaker: I have already had a meeting with the Minister for Legislative Affairs.వారితో మీటింగ్ జరిగింది. ఈ మధ్య కాలం ముఖ్యమైంది. They are expediting it. It will be done. They are keeping track.

శ్రీ కె. మోహన్‌రావుః గత మూడు ఏళ్లుగా ఆర్‌అండ్‌బి రోడ్సు పూర్తి స్థాయిలో పాడయ్యాయి. చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. గత మూడు ఏళ్లలో ఎప్పుడూ రోడ్లు రిపేర్ చేయించిన సంఘటనలు మా జిల్లాకు సంబంధించి లేవు. మొత్తం డబ్బు ఈస్ట్‌గోదావరి, కడప జిల్లాలకు అలాట్ చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఆర్‌అండ్‌బి రోడ్సు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ కోట్ వేస్తారు. అటువంటివి ఇప్పటి వరకు జరగలేదు. అధిక వర్షాల వల్ల శ్రీకాకుళం జిల్లాలో రోడ్లు పూర్తి స్థాయిలో పాడయ్యాయి. ఫోర్ వీలర్సు, త్రీ వీలర్సు, టు వీలర్సు రోడ్డు మీద వెళ్లే పరిస్థితి లేదు. కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేసిన పాపాన పోలేదు. నా నియోజక వర్గానికి సంబంధించి అలికాంబత్తిలి రోడ్డు, పాలకొండ నుండి హద్దుబంగి రోడ్డు, కిమిళి కళింగపట్నం రోడ్డు, పలాస నుండి పర్లాకిమిడి రోడ్డు , కిమిడి రుగడ రోడ్లు పూర్తి స్థాయిలో పాడయ్యాయి. బస్సులు నడవడానికి చాలా ఇబ్బంది అవుతుంది. చాలా యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. ప్రభుత్వం సత్వరమే చర్య తీసుకుని రోడ్లు మరమ్మత్తులు చేయించాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేసి చర్య తీసుకుంటాము.

శ్రీ ఇ. రాజేందర్ (కమలాపూర్)ః అధ్యక్షా, తెలంగాణా జిల్లాలో జమ్మికుంట అగ్రికల్చర్ మార్కెట్ రెండవ పెద్ద మార్కెట్. నేను అక్కడ ఎన్నిక అయినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు ఫైర్ యాక్సిడెంట్సు అయ్యాయి. రు.7 కోట్ల పత్తి కాలిపోయింది. మంత్రిగారికి సుమారు 15సార్లు అర్జీ పెట్టుకున్నాము. స్టేట్ గవర్నమెంట్ బ్యాన్ ఉందని, సెంట్రల్ గవర్నమెంట్ నుండి వస్తున్నాయని వారు చెప్పారు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి శాంక్షన్ అయ్యాయా? ఎప్పటి లోగా అమలు చేస్తారో చెప్పాలి.

ఉ.10.50

అది ఎప్పటిలోగా అమలుచేస్తారో తప్పకుండా చెప్పాలి, ఎందుకంటే చాలా బాధగా వుంది. ఈ సంవత్సరం కూడా దాదాపు రెండున్నర కోట్ల రూపాయల పత్తి కాలిపోయింది. అందుకని మంత్రిగారు ఎప్పుడు జమ్మికుంటలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తారో, వారు స్పెసిఫిక్‌గా చెప్పాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాము.

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ) : అధ్యక్షా, ఇది ముఖ్యమైన సమస్య సార్. రాష్ట్రం మొత్తంలో కోటిమంది అసంఘటిత రంగములో పని చేసే కార్మికులు వున్నారు. వివిధ రంగాలలో వారు పనిచేస్తున్నారు. హమాలీ కార్మికులుగా, బిల్డింగ్ నిర్మాణంలో పనిచేసే కార్మికులు, ట్రాన్స్‌పోర్టు రంగములో పనిచేసే కార్మికులు, క్వారీలలో పనిచేసే కార్మికులు, హోటల్స్‌లో గాని, వర్క్ షాపులలో గాని, లాడ్జీలలో గాని వివిధ రంగాలలో పనిచేసేటటువంటి కార్మికులు సుమారుగా కోటిమంది ఇవాళ అసంఘటిత రంగములో పనిచేస్తున్నారు. వీరు చాలా అన్యాయానికి, దోపిడీకి గురవుతున్నారు. వీరికి కనీస వేతనాలు అనేవి అమలు అయ్యేటటువంటి పరిస్థితి లేదు. ఉద్యోగ భద్రత లేదు. ఏ విధమైన చట్టపరమైనటువంటివి వారికి అమలు అయ్యేటటువంటి పరిస్థితి లేదు. ఇవి అమలు చేయడానికి చట్ట పరిధిలో అమలుచేయించేటటువంటి పని ఈ రోజు లేబర్ డిపార్టుమెంట్ చేయడం లేదు. ప్రేక్షక పాత్ర వహించడం జరుగుతూ వుంది. అందుకని వీరు చాలా అన్యాయానికి గురవుతున్నారు. అదే విధంగా పి.యఫ్.,గాని, ఇ.యస్.ఐ. సౌకర్యం గాని, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు గాని వీరికి వర్తించే పరిస్థితి లేని విధంగా వుంది. అట్లాగే మూడు లక్షల యాభై వేల మంది ఈ రోజు ప్రభుత్వ రంగములో వున్న వివిధ శాఖలలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు. ఈ రోజు వేలాదిమంది "ఛలో హైదరాబాద్, ఛలో అసెంబ్లీ కార్యక్రమం" పెట్టుకొని వచ్చారు. నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మీటింగ్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : ముఖ్యమంత్రి గారు ఈ ఇష్యూ పైన ఈ రోజున స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ జె. రంగారెడ్డి : అందుకని ఈ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పైన ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. మన పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు, వెస్ట్ బెంగాల్, కేరళ ఈ మూడు రాష్ట్రాలలో అక్కడ వీరి సంక్షేమానికి సంబంధించి ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసి, ఆ రకంగా కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తున్నారు. అందుకని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఈ కోటిమంది కార్మికులకు సంబందించిన సమస్యల పైన ఆ రకంగా ఒక సంక్షేమ కమీషన్ ఏర్పాటు చేసి అమలు చేయమని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేస్తారని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : దీనిపైన ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ జి. వినోద్ : గౌరవ సభ్యులు చెప్పిన పాయింట్ గురించి నిన్ననే మీటింగ్ అయింది. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఆయన దాని గురించి చెబుతారు.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఇది స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నటువంటి సమరయోధులకు సంబందించిన సమస్య. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగినటువంటి పోరాటాన్ని స్వాతంత్ర పోరాటంలో భాగంగా భావించి ఆనాటి ప్రధానమంత్రి, కీర్తిశేషులు శ్రీమతి ఇందిరాగాంధీ గారు స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించుటకు నిర్ణయించారు. మొదట కీర్తిశేషులు శ్రీ యన్. గిరిప్రసాద్ గారిని ఛైర్మన్‌గా వేశారు. వారు పరమపదించిన తరువాత శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు గారి అధ్యక్షతన ఆనాడు

పోరాటంలో పాల్గొన్నటువంటి అన్ని పార్టీల ప్రముఖులతో స్టీరింగ్ కమిటీని వేశారు. ఆ కమిటీ నలభై ఒక్క వేల దరఖాస్తులను పరిశీలించినది. అందునుండి స్టీరింగ్ చేసి పదమూడు వేల ఐదు వందల దరఖాస్తులను రికమెండ్ చేశారు. ఈ సంఖ్య పెద్దగా అనిపించవచ్చు గాని ఆనాడు నిజాం రాచరికానికి వ్యతిరేకంగా దాదాపు వంద, నూట యాభై సరిహద్దు క్యాంపులను పెట్టడం, వేలాది మంది పోరాటంలో పాల్గొనడం, అనేక కష్టాలు అనుభవించడం, పోరాటంలో పాల్గొన్న వారిని కూడా ప్రభుత్వం గుర్తించింది. అయితే ఆ తరువాత వచ్చిన యన్.డి.ఏ., ప్రభుత్వం ఈ పదమూడు వేల ఐదు వందల సంఖ్య ఎక్కువగా వుందని, పునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించింది. అయితే వారు అప్పుడు ఇచ్చిన గైడ్‌లైన్స్ క్రమంలో క్రింది యం.ఆర్.ఓ., మొదలుకొని రాష్ట్ర స్థాయి సెక్రటరీ వరకు పరిశీలించి, అన్ని దరఖాస్తులు కూడా స్క్రీనింగ్ చేసి తిరిగి కేంద్రానికి పంపించారు. అయితే అందులో కూడా 3,500 దరఖాస్తులు మంజూరు చేశారు. మంజూరు చేసిన వాటిని కూడా పెండింగ్‌లో పెట్టారు. దానికి కారణం ఏమిటంటే జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారి ఈ పథకాన్ని వ్యతిరేకిస్తున్నారు. మొత్తం ఈ పథకాన్ని ఆయన స్తంభింపచేశారు. అసలు ఈ స్కీం ఆయనకు ఇష్టం లేదని అర్థమవుతుంది. దీనిపైన మన రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, యం.పి.,లు అందరూ కలసి ప్రధానమంత్రికి విన్నవించారు, హోం మినిష్టరు గారికి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులందరూ పార్లమెంట్ ముందు ధర్నా చేశారు. అయినప్పటికీ ఆ శాఖలో కదలిక లేదు. అయితే ప్రధానంగా నేను తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వంను కోరేదేమిటంటే ఈనాడు వృద్ధులై, వృద్ధాప్య దశలో వుండి, అంటే రేపో, మాపో చనిపోతున్న దశలో వున్న వారందరూ తీవ్రమైన ఆందోళనలో వున్నారు. అనారోగ్యం పాలై వున్నారు. తిండి లేకుండా వున్నారు. ఇబ్బందుల పాలౌతున్నారు. అనేక కష్టాలలో వున్నారు. వారు ఆనాడు ఎంతో త్యాగాలు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. తెలంగాణా ఏదైతే వుందో ప్రత్యేకంగా హైదరాబాదు సంస్థానాన్ని ఇక్కడ భారతదేశంలో కలపడానికి పోరాటం చేశారు. వారి త్యాగాలను మనం వెలగట్టడానికి వీలులేదు. అందువల్ల ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కేంద్రం పైన వత్తిడి చేసి తప్పనిసరిగా వారికి మంజూరు చేసేటట్లు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ ః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు విధంగా చర్యలు తీసుకుంటాము.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Speaker Sir, The issue that I am raising now relates to the increase of kidnappings in Hyderabad and Secunderabad city. Sir yesterday too, the mysterious woman kidnapper has struck once again and in the past six weeks, four small children have been kidnapped. One was from Banjara Hills and again day before yesterday, a boy, by name Kartik was kidnapped from Fatehnagar. In the last three years, if we look into the cases of missing children, the number of missing children for the year 2004 was 6,076. In the year 2005 also, the number of missing cases was 6,539. The number of children missing for the year 2004 was 2,772. And in the year 2005, the number of children missing are 2,995. Upto the month of November, 2006, 3,199 children were missing. In Hyderabad city, in the year 2004, 3,168 cases were booked. Out of that, 2,253 were identified and again, in the year 2005, 3,476 were booked and 1,714 were identified. But Sir, on an average, for the last three years, the cases which were not identified have risen to 3,978. As far as Hyderabad and Cyberabad are concerned, in the year 2004, in Hyderabad Commissionerate, the number of children missing was 1,023 and in Cyberabad Commissionerate, it was 352. Children who were identified are 1,045. Till now, 270 children have not yet been identified and are still missing for the year 2004 and in the year 2005, 1,629 cases were booked. Of this, 855 children are identified and rescued. Uptill now, in the year 2005,

774 children are missing. This House would be surprised and shocked to know these figures. Every year, as per the above figures, 11,000 children under the age of 5-10 years are being exported from India to other countries. The mysterious lady is striking again and again. Through you, I would like to bring to the notice of the Government to please act upon this and find out all the missing children and also steps should be taken to nab the mysterious woman and get the kidnappings stopped immediately.
ఉ. 11.00

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, బంజారాహిల్స్ మరియు అథర్ ఏరియాస్‌లో రీసెంట్‌గా జరిగిన కిడ్నాప్‌ల విషయం గురించి నేను సమీక్ష చెయ్యడం జరిగింది. అందుకు ఒక స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేసి అన్వేషణ సాగిస్తున్నాము. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఐడెంటిఫై చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఇల్లందు): అధ్యక్షా, నేను లేవనెత్తే అంశానికి ముఖ్యమంత్రి గారు చెబుతారో, పంచాయతీరాజ్ మినిస్టర్ గారు చెబుతారో తెలియదు. ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించిన గ్రామాలలో ఈ సంవత్సరం గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఇంతకు ముందు ఇందిరమ్మ గ్రామాలకు సంబంధించిన గ్రామాలలో కొన్ని అవకతవకలు జరిగాయని గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చెయ్యడం జరిగింది. అవి గ్రామసభలలో జరిగాయి కాబట్టి ఇంకేమి చేసేది లేదని అనుకోవడంతో ఆ సంవత్సరం గడచిపోయింది. ఈ సంవత్సరం గ్రామ పంచాయతీలను ఆదర్స గ్రామపంచాయతీలుగా ప్రకటించి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. వృద్ధాప్య పింఛన్లు, వితంతు ఫించన్లకు సంబంధించిన విషయం కొద్దిగా అభ్యంతరకరంగా ఉంది. వితంతు పింఛన్లకు సంబంధించి ఈ ఫించను రావాలంటే 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, వృద్ధాప్య పింఛను రావాలంటే 65 సంవత్సరాల నిండి ఉండాలని అంటున్నారు. యాభై సంవత్సరాలు, యాభై అయిదు సంవత్సరాలు, యాభై ఎనిమిది సంవత్సరాలు కలిగిన మహిళలు కూడా భర్తలు మరణించి వితంతువులై ఉన్నారు. అటువంటి వారిని పింఛనుకు అర్హులు కారని వారి పేర్లను రికార్డు చేసుకోవడం లేదు. గవర్నమెంట్ నుండి అటువంటి ఆదేశాలున్నాయా? మన ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే, 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకి బిడ్డలు, కొడుకులు ఉన్నారా లేదా, ఆస్తిపాస్తులు ఉన్నాయా లేవా అనేవి చూడకుండా వృద్ధులుగా పరిగణించాలి, వారికి పింఛన్లు ఇవ్వాలని అంటున్నారు. వితంతువులుగా పరిగణించాలని చెప్పిన మాటలు మనం ఇక్కడ విన్నాము. ముఖ్యమంత్రి గారి ప్రసంగాలలో వివిధ సందర్భాలలో మనం విన్నాము. కాని, 45 సంవత్సరాల లోపు ఉన్నటువంటి వితంతువులకే పింఛను అర్హత ఉంటుంది, ఆ పైన వయస్సు కలిగిన వారు అర్హులు కారని అంటున్నారు. ఆ విషయానికి సంబంధించి చూడాలి. ఇళ్లకి సంబంధించి కూడా ఇరవై వేల రూపాయల ఆదాయం కలిగిన వారికి ఇస్తామని లేకపోతే ఇళ్లకు అర్హులు కారని చెబుతున్నారు. అది కూడా చూడాలి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాము.

శ్రీ బి. సుబ్బారెడ్డి (దర్శి): అధ్యక్షా, ఈరోజు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన సమస్య. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో పొదిలి, దొనకొండ మెట్ట ప్రాంతాలకు ఎటువంటి జీవనాధారం లేదు. 1970 లో ఎన్.ఎస్.పి సాగర్ ఆయకట్టు క్రింద సర్వే చేయబడి వదిలి వేయబడింది. ఆ తరువాత త్రాగునీటికి, సాగునీటికి సమస్య ఏర్పడింది. ఆ ప్రాంత రైతులు వలస వెళ్తున్నారు. ముఖ్యమంత్రి గారు 27.10.04 లో రాజీవ్ పల్లెబాట

సందర్భంగా పొదిలి వచ్చినప్పుడు, దయతలచి, ఆ ప్రాంతానికి ఎర్రవామనపల్లి మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఇస్తామని ప్రామిస్ చేశారు. దాని వల్ల ఆ ప్రాంతంలో ముప్ఫై వేల ఎకరాల మెట్టకు, ఇరిగేషన్ అవకాశం ఉంది. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఆ ప్రాజెక్టును ఎవరూ సర్వే చెయ్యలేను, ఎవరూ అనుకోలేదు కారణం తెలియదు. దీని వల్ల సెల్ఫ్ క్యాచ్‌మెంట్ ఏరియాలో ఒకటిన్నర టి.యం.సిల వాటర్ వస్తుంది. దానికి కావలసిన వాటర్ మూడున్నర టి.ఎం.సిలు. ఒకటిన్నర టి.ఎం.సిలు సెల్ఫ్ క్యాచ్‌మెంట్ ఏరియాలో వస్తుంది. మిగతా వాటర్ ఫ్లడ్ వాటర్ ద్వారా ఎన్.ఎస్.పి కెనాల్ కురిచేడు ఎస్కేప్ నుండి నాలుగు రోజులు ఇచ్చినట్లయితే ఆ రిజర్వాయర్ నిండుతుంది కాబట్టి మీ ద్వారా చీఫ్ మినిస్టర్ గారికి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారని ఆశిస్తూ మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారు రాగానే వారికి పాస్ చేస్తాను.

శ్రీ ఎన్. మనోహర్ : అధ్యక్షా, గుంటూరు జిల్లా తెనాలి డివిజన్‌లో ఎన్.వి.ఆర్ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి చాలా భయంకరమైన పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యానికి అప్పజెప్పింది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రైతులకి సహాయం అందించాలంటే కేవలం సహాయం రంగం ద్వారా అందించాలనే భావనతో ఎన్నో అడ్డంకులకు గురైనా, వాటిని అధిగమించి వారికి రుణం తీసుకొచ్చి ఫ్యాక్టరీని మరొక సారి పునరుద్ధరించారు. కాని, అక్కడ పాలకమండలి తరువాత అధికారులు భారీఎత్తున అవకతవకలతో, కుంభకోణాలతో ఫ్యాక్టరీని లాస్ మేకింగ్‌కి తెచ్చారు. ఈ ఫ్యాక్టరీ యాజమాన్యం, పాలకవర్గం, అధికారుల మీద తక్షణమే ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా గవర్నమెంట్‌కు తెలియజేస్తున్నాను. రైతులు కూడా చాలా ఆందోళన చెందుతున్నారు. నా దగ్గర పేపర్ కటింగ్స్ ఉన్నాయి. ప్రతిరోజు రైతులు ఫ్యాక్టరీ ముందు ఎన్నో ధర్నాలు చేస్తున్నారు. కనీస మద్దతు ధర ఏదైతే ఉందో అది కూడా యాజమాన్యం పే చెయ్యడం లేదు. కాబట్టి తక్షణమే దీని మీద ఒక థరో ఎంక్వయిరీ చేయించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రితో మాట్లాడి తీసుకున్న చర్యను కూడా వారికి తెలియజెప్పడం జరుగుతుంది.

శ్రీ పి. శ్రీనివాసులరెడ్డి (కోవూరు): అధ్యక్షా, ఇది వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారికి సంబంధించిది. నా నియోజకవర్గం ప్రధాన కేంద్రమైన కోవూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది. ఈ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చెయ్యమని గత అసెంబ్లీ సమావేశాలల్లో గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దరిదాపు లక్షాయాభై వేల మంది పేద ప్రజలు నివసిస్తున్న పరిస్థితులలో ఆ హాస్పిటల్‌లో ఎటువంటి వసతులు లేవని రోశయ్య గారి దృష్టికి తీసుకెళ్లాము. ఈ సంవత్సరం దానికి సంబంధించి, నిధులు కేటాయించి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని వైద్య విధాన పరిషత్ లో కలపాలని, ఆ హాస్పిటల్‌ని యాభై పడకల ఆసుపత్రిగా మార్చడానికి గతంలో వారిచ్చిన హామి ప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ హాస్పటల్‌లో అధ్వానమైన పరిస్థితి ఉంది. అక్కడున్న పేద ప్రజలకు వైద్యాన్ని అందించే పరిస్థితిలో లేము కాబట్టి ఆ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్‌లో కలిపి, యాభై పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి విషయాన్ని తెలియజేస్తాను.

శ్రీమతి పి. సుజాత(ఆచంట) : సార్, ఆచంట నియోజకవర్గంలో బూరుగుపల్లి గ్రామం బెల్లానికి చాలా ప్రసిద్ధి. వర్తకులు ఆ బెల్లాన్ని కల్తీ చేస్తున్నారు. సంవత్సరాల తరబడి రైతులు పండించిన పంటను బట్టీలలో ఉంచుతున్నారు. కరీదు చెయ్యడం లేదు. పంచధార ద్వారా బెల్లాన్ని తయారు చేస్తున్నారు. ఆరోగ్య నిరోధక శాఖ వారు కుమ్మక్కై రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నారు. అదే విధంగా వారి పై కేసులు పెట్టి ఎదురుదాడికి దిగుతున్నారు. కల్తీ బెల్లాన్ని అరికట్టి, పంచధార ద్వారా బెల్లాన్ని తయారుచెయ్యకుండా ఒక జి.ఒను విడుదల చెయ్యాలని, అదే విధంగా రైతుల పై పెట్టిన కేసులను ఎత్తివెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI N. RAGHUVEERA REDDY: We will get it enquired and we will take necessary action.

MR. SPEAKER: Yes, Tea Break for 10 minutes.
(The House then adjourned at 11.10 AM for Tea Break)

The House Re-assembled at 11-31 AM
with Hon'ble Speaker in the Chair

***

Mr.Speaker: Now, I will request the Minister for Tourism and Sugar to move the bill for Introduction.

**ప్రభుత్వ బిల్లు**

**2007, ఆంధ్రప్రదేశ్ చెరకు (సరఫరా, కొనుగోలు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు**

(ప్రతిపాదించబడినది)

DR.J.GEETHA REDDY: Sir, I beg to move:

" That leave be granted to Introduce Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase ) (Amendment) Bill, 2007"

MR.SPEAKER: Motion moved
Now, the question is:

" That leave be granted to Introduce Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase ) (Amendment) Bill, 2007"

(Pause)

The motion was ado[ted amd tje Bill was Introduced.

MR.SPEAKER Now, Statement by Chief Minister on Organized Sector.

MR.SPEAKER Now, Members can seek clarifications. Now, Sri Gafoor ......Gafoor garu try to be as brief as possible.

శ్రీ ఎం .ఏ.గఫూర్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అసంఘటిత రంగంలోని కార్మికులకు సంబంధించి ప్రకటన చేసినందులకు ధన్యవాదాలు. అయితే ఈ సభలో మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి, ప్రభుత్వం దృష్టికి కొన్ని విషయాలు తీసుకవస్తాను. ఈ సోషల్ సెక్యూరిటీ మెజర్స్‌కు సంబంధించినంతవరకు ఉన్నతాధికారుల బృందం వివిధ రాష్ట్రాలలో పర్యటించి, రెండు మాసాలలోపు రిపోర్టు చేస్తుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ బృందం సిఫార్సులను మేం ఇంప్లిమెంట్ చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రధానంగా ఆలోచించవలసింది ఇంతకు ముందు గ్రామ సేవకుల విషయమై ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్ల విషయంలో ఇతర రాష్ట్రాలలో చూడవలసింది ఏమీ లేదు. గ్రామ సేవకుల గురించి గతంలో ఈ సభలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. వారికి డిఏ మంజూరుకు సంబంధించి ప్రభుత్వం గతంలో వాగ్దానం చేసింది. రెవిన్యూ సెక్రటరీ కొత్త వ్యవస్థను తెస్తున్నామని చెబుతున్నారు కావున ఆ వ్యవస్థలో ఉత్పన్నమయ్యే ఖాళీలను గ్రామ సేవకులలో అర్హులైనవారి నుంచి భర్తీ చేయమని అడుగుతున్నారు.

రెండవది మున్సిపల్ పరిపాలన శాఖను ప్రొవిన్షియలైజ్ చేయాలనే విషయంలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగుతున్నారు. ఇది మన రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన సమస్య. మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగితే పబ్లిక్ హెల్త్ విషయంలో మున్సిపాలిటీలు గందరగోళానికి గురవుతాయి. చెత్త ఎత్తేవారుండరు. మురుగు కాల్వలు శుభ్రంచేసే వారుండరు. కావున ఇటువంటి సమస్యల మీద ప్రభుత్వం తక్షణం స్పందించాలి.

ఇంకొక ప్రధాన సమస్య ఈ రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులు ఎక్కువ మంది ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తే ఎక్కువ మొత్తంలో వేతనాల రూపంలో చెల్లించవలసి ఉంటుంది కాబట్టి ఆ భారాన్ని తగ్గించడంకోసం కాంట్రాక్టు కార్మికులను నియమిస్తున్నారు. ఈ కాంట్రాక్టు కార్మికులను సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలు చెల్లించడం జరుగుతున్నది. కానీ కాంట్రాక్టర్లు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలుచేయకుండా చాలా అన్యాయం చేస్తున్నారు. అట్లాగే కాంట్రాక్టరు

మారినప్పుడు ఉద్యోగులను మార్చాలనే పద్ధతి ఉండడంతో కాంట్రాక్టు కార్మికులకు కనీస భద్రత కూడా లేకుండా పోతున్నది. వారి వేతనాలకు భద్రత లేదు, జీవించే భద్రత కూడా లేదు. చాలా పెద్దసంఖ్యలో ఇటువంటి కార్మికులు ఉన్నారు. గ్రామసేవకులు, మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల విషయంలో ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం స్పందించాలి. వేతనాల విషయంలో ప్రభుత్వం నిర్ధారించిన వేతనాలను అమలుచేయడంకోసం లేబర్ డిపార్టుమెంట్‌లోని మెషినరీ సరిగా లేదు. లేబర్ డిపార్టుమెంట్‌లోని మెషినరీని పటిష్టపరిచేందుకు ప్రభుత్వం ఆలోచించాలి. సుమారు కోటిమంది ఆధారపడి ఉన్న ఈ రంగం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ఆ కుటుంబాలకు ప్రభుత్వానికి ఉన్న పరిధిలోనే ఎక్కువ ఆర్థిక భారం పడకుండా కూడా ఎంతో మేలు చేయవచ్చునని మేం సూచిస్తున్నాం. ఇప్పుడు ఏర్పాటుచేసిన కమిటీ ఈ విషయాలన్ని పరిశీలిస్తుందా? సోషల్ సెక్యూరిటీ మెజర్స్ వరకే ఈ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. కావున కోటి కుటుంబాలకు సంబంధించి ప్రభుత్వం స్పందించి, విషయాలన్నీ పరిశీలించి సాంఘిక భద్రత కలిగించగలిగితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది కావున ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ విషయంలో స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం గురించి అధ్యయనం చేయడంకోసం వివిధ రాష్ట్రాలకు అధికారుల బృందాన్ని పంపించి, వారు అక్కడ జరుగుతున్న విధానాలను పరిశీలించి, రిపోర్టు ఇచ్చిన తరువాత అమలుపరుస్తామని ప్రకటన చేసినందుకు చాలా సంతోషం . అందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. అసంఘగటిత రంగంలోని కార్మికులు చాలా అన్యాయాలకు గురవుతున్నారు. ఎన్నో చట్టాలు ఉన్నా కూడా అవి అమలు కావడంలేదు. ఉదాహరణకు పర్మనెంట్ వర్కర్లను వీఆర్ఎస్ పేరుతో, గోల్డెన్ షేక్‌హ్యాండ్ పేరుతో రిటైర్‌మెంట్ ఇచ్చి పర్మనెంట్ వర్కర్లను తగ్గించి ఆ స్థానంలో నలుగురు కాంట్రాక్టు వర్కర్లను నియమించుకుంటున్నారు. సమానపనికి సమాన వేతనం విధానం అమలుకావడంలేదు. ఈ విధంగా అసంఘటిత రంగంలో చాలా అన్యాయాలు జరుగుతున్నవి. ఇంతకు ముందు మిత్రులు గఫూర్‌గారు చెప్పినట్లు గ్రామసేవకుల గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాలి. కనీస వేతనాలు నిర్ధారించి చాలా కాలం అయింది. ఇప్పటివరకు ఈ కనీస వేతనాల పెంపు గురించి ప్రభుత్వం ఆలోచించడంలేదు. ఇది చాలా అన్యాయం . ప్రభుత్వం టైం టు టైం మినిమం వేజెస్ అమలుచేస్తే అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రయోజనకరం కాబట్టి చట్టాలను ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు అసంఘటిత రంగంలోని కార్మికుల సంక్షేమం గురించి ప్రకటన చేశారు. ఈ ప్రకటనలో వివిధ రాష్ట్రాలలో అసంఘటిత రంగంలో అమలవుతున్న తీరుతెన్నులను పరిశీలించడానికి అధికారుల బృందాన్ని ఏర్పాటుచేశారు. ఈ బృందంలో పరిశ్రమల శాఖకు చెందిన అధికారులను కూడా చేర్చి ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం. ఎందుకంటే సహజంగా అసంఘటగిత రంగం అంటే ఇంతకు ముందు మూడు, నాలుగు శాఖలకే పరిమితమై ఉండేది. ఇప్పుడు అనేక రంగాలలో అసంఘటిత రంగం విస్తరించియున్నది. ఈ రంగం మానవ సమాజంలో ఒక భాగంగా మారిన పరిస్థితి ప్రస్తుతముంది.

ఉ 11.40

ఇవ్వాళ బిల్డింగ్ వర్కర్స్‌కు సంబంధించి ప్లంబర్స్‌కు సంబంధించి అనేక పద్ధతులలో హమాలీ కార్మికులు వివిధ రంగాలలో పని చేసే కంట్రాక్ట్ ఉద్యోగలు లేదా జెన్‌కో లో పని చేసే కంట్రాక్ట్ ఉద్యోగులు రకరకాల ఉద్యోగులకు భద్రత లేని పరిస్థితి ఉంది. గ్రామసేవికులు కానీ ఇలా అసంఘటిత రంగాలలో పని చేసేవారికి అనేక సమస్యలు ఉన్నాయి. వీటికి సంబంధించి తమిళనాడు, కేరళ, వెస్ట్ బెంగాల్ మిగతా రాష్ట్రాలలో ఒక ఫండ్ పెట్టుకుని వాళ్లకు పెన్షన్స్ ఇస్తున్నారు. యాక్సిడెంట్ అయినప్పుడు వారికి ఎక్స్-గ్రేషియో ఇస్తున్నారు. ఇలాంటివన్నీ ఇంప్లిమెంట్ వుతున్నాయి. అవన్నీ స్టడీ చేయడానికి మంచి నిర్ణయం తీసుకున్నారు. నేను అభినందిస్తున్నాను. ఇప్పుడు ఉన్న చట్టాలను అమలు చేయడానికి, గ్రాట్యుయిటీ కానీ ఇన్‌స్యూరెన్స్ కానీ అమలు చేయడానికి ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటే మంచిది. దీనికి సంబంధించి తప్పనిసరిగా ఈ టీమ్ ఆఫ్ ఆఫీసర్స్‌ను వెంటనే రెండు నెలల్లోపల యుద్ధప్రాతిపదిక మీద చర్య తీసుకుని అమలు చేయడానికి పూనుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. 50 లక్షల పైబడి అసంఘటిత రంగంలో పొట్ట చేతపట్టుకుని కార్మికులు పని చేస్తున్న పరిస్థితి ఉంది. ఉద్యోగ భద్రత లేని పరిస్థితి ఉంది. వీటి మీద ప్రభుత్వం వెంటనే స్పందించినందుకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్థన రెడ్డి:- అధ్యక్షా, ఈ అసంఘటిత కార్మికులు సుమారు కోటి వరకు ఉన్నారు. ఈ కార్మికులకు ఆర్గనైజేషన్స్ కానీ యూనియన్స్ కానీ ఏమీ లేవు. కానీ పది సంవత్సరాల నుంచీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, ఐ.టి వారు వచ్చిన తరువాత వారికి వేలకు వేలు జీతాలు 70 వేలు లక్ష రూపాయలు ఉన్నాయి. కాంట్రాక్ట్ లేబర్‌గా పని చేస్తున్న వారికి 1500, 2000 రూపాయలు ఉన్నాయి. కావున వీళ్ల బ్రతుకు తెరవులో కూడా చాలా డిఫరెన్సెస్ ఉన్నాయి. బియ్యం కానీ, నిత్యావసర వస్తువులు కానీ సాఫ్ట్‌వేర్ వారు బజారుకు పోయి కొనాలన్నా అదే రేటు, కాంట్రాక్ట్ లేబర్ పోయి కొనాలన్నా అదే రేటు ఉంటుంది. కావున ఇది చాలా ఇబ్బంది కరంగా ఉంది. బీడీ వర్కర్స్, సినిమా హాల్స్‌లో పని చేసే అనార్గనైజ్డ్ వర్కర్స్ హోటల్ వర్కర్స్ ఉన్నారు. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ చేసే వారు చాలా మంది శ్రీకాకుళం నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తున్న వారున్నారు. వారు బిల్డింగుల మీద నుంచీ పడి చనిపోతున్నారు. వారికి ఎటువంటి సదుపాయాలు లేవు. మేము మాట్లాడి వారికి లక్షా, రెండు లక్షల రూపాయలు ఇప్పిస్తున్నాము. ఆపద్బంధు జనరల్‌గా ఉంది. అనార్గనైజ్డ్ వర్కర్స్‌కు సంబంధించి ఛీఫ్ సెక్రటరీ లెవల్ ఆఫీసర్‌ను పెట్టి కమిటీ వేయడం జరుగుతుంది, ఆఫీసర్స్ స్టడీ చేస్తారు అంటున్నారు. ఆఫీసర్స్‌తోబాటు అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులను పెట్టినట్లయితే వాళ్లు డిస్కస్ చేసి వచ్చిన తరువాత మళ్లీ కన్సల్ట్ చేయడం బాగుండదని నా అభిప్రాయం. కాబట్టి ట్రేడ్‌యూనియన్ లీడర్స్‌ను కూడా ఇందులో పెట్టినట్లయితే వారికి ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ తెలుస్తాయి కనుక వారు మంచి సలహాలు ఇవ్వగలుగుతారు. ఇప్పుడు మునిసిపాలిటీలలో కూడా మొత్తం పర్మనెంట్ వర్కర్స్ పోయి కాంట్రాక్ట్ లేబర్‌ని తీసుకుంటున్నారు. వారు 20 ఏళ్లు పని చేసినా కూడా కొన్ని చోట్ల వారికి గ్రాట్యుయిటీ కట్ కావడం లేదు. పి.ఎఫ్ కట్ కావడం లేదు. ఇఎస్ఐ లేదు. వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటువంటి కార్యక్రమాలు తీసుకుంటే ఇందిరమ్మ ఆత్మకు కూడా శాంతి కలుగుతుంది అని మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభకు ఇచ్చిన స్టేట్ మెంట్‌కు నిజంగా స్వాగతం పలుకుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో అనార్గనైజ్డ్ సెక్టార్‌లో కార్మికులు చాలా అన్యాయాలకు గురవుతున్నారు. పెరుగుతున్నటువంటి ఈ యొక్క జనాభాలో తీసుకున్నటువంటి మారినటువంటి నూతన ఆర్థిక విధానాలలో గ్యాప్ పెరిగిపోయింది. ఒక దిక్కు సాఫ్‌వేర్ ఇంజనీర్స్ లక్షా, రెండు లక్షల రూపాయలు సాలరీ

స్‌గా మన హైదరాబాద్‌లోనే తీసుకుంటూ, మరొక దిక్కు క్రింది స్థాయిలో పని చేస్తున్న అసంఘటిత కార్మికులు ఎవరైతే ఉన్నారో వారి సంక్షేమం చాలా దెబ్బ తింటుంది. ఈ హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీసుకు వస్తున్నటువంటి పరిస్థితులలో రాత్రంతా కష్టపడి పని చేస్తున్న వారు అంటే చెత్త తీస్తున్న వారు ఉన్నారు. నేను రెగ్యులర్‌గా వారితో టచ్‌లో ఉంటాను. వారికి మినిమమ్ వేజెస్ ఇవ్వాలని చెప్పి ప్రభుత్వం నియమం పెట్టినా కంట్రాక్టర్స్ వారికి ఇవ్వకుండా రు.1300, 1400 లు ఇస్తూ వారిని వేధిస్తున్నారు. ప్రభుత్వం కంట్రాక్టర్‌కు ఇస్తుంది. కానీ కంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వని పరిస్థితి. 29.1.2007 న ముఖ్యమంత్రి గారు ఒక ఉత్తరం రాశారు. చదువుతాను. ప్రాణాయామ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. It has been brought to the notice of Hon'ble Chief Minister that the present sweepers and scavengers are being paid Rs.150/-. అంటే ఇప్పుడు 10 సంవత్సరాల నుంచి పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలకు రు.150 లు ఇస్తున్నారని ముఖ్యమంత్రి గారి సంతకంతో ముఖ్యమంత్రి గారి పేషీ నుంచి రాసిన ఉత్తరం. ముఖ్యమంత్రి గారు ఉత్తరం రాశారు చాలా సంతోషం. Hon'ble Chief Minister desires that this amount to be increased to a reasonable amount. నేను ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. కానీ వ్యవస్థలో ఏ రకంగా ఉంది? స్వీపర్లుగా, స్కావెంజర్లుగా గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో పని చేస్తున్న వారికి రు.150 లు పేమెంట్ చేస్తున్నాము అంటే మన వ్యవస్థ ఎక్కడ ఉంది? మనం ఎక్కడున్నాము అన్న విషయం ఆలోచన చేసి ముఖ్యమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్‌కు నిజంగా స్వాగతం పలుకుతున్నాను. దీనిలో ఆఫీసర్స్ టీమ్ మెంబర్స్‌తో బాటుగా దానిని ఎఫెక్టివ్‌గా జరిగే విధంగా, ఇంప్లిమెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. దాని మీద ఇంకా సమగ్రంగా చర్చ జరగవలసిన అవసరం ఉందని చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు హౌస్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చినందుకు అభినంది స్తున్నాను. కానీ తెలుగులో ఉంటే బాగుండేది. ఎందుకంటే అసంఘటిత రంగ కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి అందరికీ కూడా చదువు రాదు. కానీ ఇంగ్లీషులో ఇవ్వడం వల్ల ఇబ్బంది అవుతుంది.

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌లో అడిగారు. వెంటనే వచ్చేసింది.

శ్రీ జె. రంగారెడ్డి:- మంచిది సార్. గ్రామ పంచాయతీ వర్కర్లకు, మునిసిపల్ వర్కర్లకు ట్రెజరీస్ ద్వారా వారికి జీతాలు ఇస్తే బాగుంటుంది. గతంలో కూడా హామీ ఇచ్చారు. అలా ఇవ్వకపోవడం వల్ల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. 5, 6 మాసాల నుంచీ వారు వేతనాలు పొందలేకపోతున్నారు. అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి ఏమంటే సమగ్రమైన శాసనాన్ని ప్రభుత్వం కనుక అసంఘటిత కార్మికుల కొరకు తీసుకువచ్చినట్లయితే కోటి మందికి న్యాయం జరుగుతుంది. గవర్నమెంట్‌కు కూడా మంచి పేరు వస్తుంది. కనుక ఒక సమగ్రమైన శాసనాన్ని ఈ సభలో తీసుకురావాలి. వారి సంక్షేమం గురించి పట్టించుకోవాలి. ఆ విష యాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు సీరియస్‌గా దృష్టిలో తీసుకుని ఆ రకంగా ఒక శాసనం తీసుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్):- అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు అసంఘటిత రంగం పైన వారి వెల్ఫేర్ కోసం స్టడీ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక ఆఫీసర్స్ కమిటీ వేశారని చెప్పి ప్రకటన చేశారు. చాలా సంతోషం. కాకపోతే నా ఉద్దేశ్యం ఏమంటే ఆల్‌రెడీ బెంగాల్‌లో, తమిళనాడులో కానీ ఇతర రాష్ట్రాలలో ఉంది. నాకు తెలిసి నేను ఒకసారి క్యాబినెట్ సబ్ కమిటీలో కమిటీ జరిగినప్పుడు అసంఘటిత కార్మికులపైన చర్చ

వచ్చింది. నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఆల్‌రెడీ డిపార్టుమెంట్‌లో చాలా ఇన్‌ఫర్మేషన్ ఉంది. ఈ రోజు వివిధ కారణాల మూలంగా జరుగుతున్నటువంటి, వస్తున్నటువంటి ఆర్థిక సంస్కరణల వల్ల, ఔట్‌సోర్సింగ్ అని రకరకాల కారణాల మూలంగా అభద్రతా భావం చాలామందిలో ఉంది. అభద్రతతో చాలా మంది ఉన్నారు కూడా. కన్‌స్ట్రక్షన్ రంగంలో, ఇతర రంగాలలో పెద్ద సంఖ్యలో పేద వర్గాల వారు వారికి చేతులు, కాళ్లు ఉన్నన్ని రోజులు పని చేస్తారు. కనీస ఆస్థి పాస్తులు లేని నిరుపేద కుటుంబాల వారు చాలా మంది ఈ రంగంలో ఉన్నారు. వాటి పైన ప్రభుత్వం కనీస భద్రత, జీవించే హక్కు, జీవించడానికి కావలసిన కనీస అవసరాల కోసం కావలసిన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఉందని చెప్పి కోరుతున్నాను. ఈ కమిటీ యొక్క రిపోర్టు అతి త్వరలో తెప్పించాలని నేను ముఖ్యమంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇది పెరిగిపోతున్న రంగం. భవిష్యత్తులో కూడా మనకు ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో తక్కువ ఎంప్లాయ్‌మెంటేషన్ వస్తుంది. వెస్టరన్ కంట్రీస్‌లో సప్లయ్ అండ్ డిమాండ్ మధ్యలో చాలా గ్యాప్ ఉంటుంది. తక్కువ మంది సభ్యులు పని చేసేవారు ఉంటారు. పని ఎక్కువగా ఉంటుంది.

ఉ. 1150

మన దగ్గర సభ్యులు ఎక్కువ , పని తక్కువ వుంటుంది. ఎక్స్‌ప్లాయిటేషన్‌కు ఎక్కువ స్కోప్ వున్న సమాజం మన సమాజం . అసంఘటిత రంగ కార్మికులను ప్రత్యేక చట్టాల ద్వారా ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం వుంది. త్వరలోనే రిపోర్టు తెచ్చి సభలో పాలసీ ప్రకటన చేసి , వారు జీవించడానికి కావలసిన కనీస వసతులు కల్పించి, వారి హక్కులను పరిరక్షించే విధంగా చట్టాలు చేయాలని, ఆ విధంగా యినిషియేషన్ తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రికి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, వివిధ పార్టీల శాసనసభ్యులు అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను గురించి మాట్లాడారు - How in the name of contract employment, contractors are exploiting the workers అని,
గవర్నమెంట్ స్టిపులేషన్స్ ప్రకారం యివ్వవలసిన వేజెస్ వీరికి యివ్వకుండా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నార ని, జాబ్ షూరిటీ లేకుండా పోతున్నదనని అ న్నారు మునిసిపల్ ఎంప్లాయీస్‌కి సంబంధించి శాలరీస్ మూడు, నాలుగు మాసాలుగా రావడం లేదని, వీరిని అల్టిమేట్‌గా ప్రొవి న్షియ లైజ్ చేసే దిశగా ప్రయత్నం సా గాల ని, విలేజ్ సర్వెంట్స్ విషయంలో ప్రమోషన్ టు నెక్స్ట్ కేటగిరీ యిఫ్ దె అర్ ఎలిజిబుల్ అని, కంపాషనేట్ ఎంప్లాయ్‌మెంట్ విషయం చెప్పమని , To include a Representative from the industry also in this Committee అని, యింకా చాలా రకాలుగా సజషన్స్ యిచ్చారు. గవర్నమెంట్ తప్పకుండా వీరి ఆలోచనలను కూడా కన్సిడర్ చేస్తుంది. రిపోర్టు ఫైనలైజ్ చేసే ముందు తప్పకుండా ట్రేడ్ యూనియన్స్ రిప్రజెంటేటివ్స్‌తోను, దీని గురించి యింటరెస్ట్ వున్న వారితో పబ్లిక్ హియరింగ్ లాగా కండక్ట్ చేయడం జరుగుతుంది. అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వున్న వారు ఎక్స్‌ప్లాయిట్ చేయబడకూడదు. వారికి మినిమం సెక్యూరిటీ వుండాలి. ఇటువంటి కార్యక్రమాలు చేసే విషయంలో , ఎక్కడెక్కడైతే మంచి ప్రాక్టీసెస్ జరుగుతున్నాయో, మన రాష్ట్రంలో కంటే మేలైన విధంగా మిగతా రాష్ట్రాల్లో ఏయే కార్యక్రమాలు జరుగుతున్నాయో చూసి ఆ విధంగా చేయడం జరుగుతుంది. సంక్షేమం ఈ ప్రభుత్వం యొక్క ముఖ్యాంశం . ఇంతకుముందు నా స్టేట్‌మెంట్‌లో మెన్షన్ చేసినట్లు సోషల్ సెక్యూరిటీ పెన్షన్స్

మన రాష్ట్రంలో యిస్తున్న విధంగా మరే యితర రాష్ట్రంలో యివ్వడం లేదు. ఇందిరమ్మ ఫేజ్ వన్‌లో 11 లక్షల కొత్త పెన్షన్స్ యివ్వడం జరిగింది. రాబోయే రెండు సంవత్సరాల్లో మరొక 20 లక్షలకు పైగా పెన్షన్స్ యిచ్చే కార్యక్రమం చేపట్టబోతున్నాము. రాష్ట్రంలో 50 లక్షలమందికి పైగా రు. 200 పెన్షన్ యిచ్చే కార్యక్రమం జరుగుతోంది. హెల్త్ విషయంలో కూడా – మాకు తెలుసు – అన్‌ఆర్గనైజ్డ్ సెక్టర్‌లో వున్న వారే కాకుండా సామాన్య ప్రజలు కూడా చాలా రకాల యిబ్బందులకు గురి అవుతున్నారు. మరీ ముఖ్యంగా హెల్త్ విషయంలో కష్టపడుతున్నారు. ఏవిధమైన సెక్యూరిటీ లేకుండా పోతున్నది. లోపం ఎక్కడుందనేది పక్కకు పెడితే , చిన్న, పెద్ద జబ్బుల కంటే గుండె జబ్బులు, రు. 1 లక్ష , రు. 2 లక్షలు ఖర్చయ్యే పెద్ద జబ్బులు ఎక్కువైతున్నాయి. ఈ జబ్బులతో హాస్పిటల్‌కు పోవడానికి, ఖర్చు భరించడానికి ఏ మార్గాలు లేక అప్పు చేసి హాస్పిటల్‌కు పోయి అప్పుల ఊబిలో యిరుక్కుపోయి వున్నారు. దీనికి సంబంధించి ' ఆరోగ్య శ్రీ ' భీమా పథకం ఏర్పాటుచేయబోతున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, అనంతపురం ఈ మూడు జిల్లాలలో మొదలుపెడుతున్నాము. రు. 70 కోట్లు ప్రీమియం అవుతుంది. రు. 70 కోట్లు ఖర్చయినా పేద వారిని ఒక్క రూపాయి అడగడం లేదు. ఎక్కడైనా భీమా అంటే కొంత గవర్నమెంట్ కడుతుంది, కొంత మీరు కట్టండి అనే పరిస్థితి కనబడుతుంది. కానీ ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సామాన్య ప్రజలను అడగకుండా కేవలం వైట్ కార్డే హాస్పిటల్‌కు టికెట్ లాగా , ఒక్క రూపాయి కూడా హాస్పిటల్‌లో ఛార్జ్ చేయకుండా రు.1 లక్ష నుండి రు. 2 లక్షల దాకా ప్రొటెక్షన్ యిప్పించే కార్యక్రమం భీమా పథకం ద్వారా ఏర్పాటు చేస్తున్నాము. ఇన్ డ్యూ కోర్స్ యితర జిల్లాలలో కూడా ఏర్పాటు చేసే కార్యక్రమం చేస్తున్నాము. సంక్షేమం గురించి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం వెనుకాడదు. అన్ని రకాలుగా అనాథరైజ్డ్ సెక్టర్‌ను ఆదుకునే ప్రయత్నం చేస్తాము. వారు ఎక్స్‌ప్లాయిట్ కాకుండా చట్టాలు మార్చి అయినా కాంట్రాక్ట్ లేబర్ ఎక్స్‌ప్లాయిట్ కాకుండా వుండే విధానాలు సమగ్రంగా ఏర్పాటు చేసే ఏర్పాటు చేస్తాము.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులు ముఖ్యమంత్రి గారికి ఒక రిక్వెస్ట్. ఈ వ్యవస్థలో కాంట్రాక్టర్స్‌ను, మధ్యదళారీలను తీసివేసి కంపెనీలు డైరెక్ట్‌గా కాంట్రాక్ట్ లేబర్‌ను తీసుకునే విధానం ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల దోపిడీ విధానం పోతుంది. అంతే కాకుండా వారికి మినిమం వేజెస్ లభిస్తాయి. ఈ విషయం ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, యిప్పటికే ముఖ్యమంత్రి గారి స్టేట్‌మెంట్‌ను అందరు వెల్‌కం చేశారు. మేము ముందుగానే దీనికి సంబంధించి వివరాలు చెప్పాము. గ్రామసేవకులు కోరిన ఐదు డిమాండ్స్‌కు సంబంధించి మూడు రెవిన్యూ మినిస్టర్ సమక్షంలో అమలుచేస్తామని చెప్పారు. వాటిని దీనితో కలపవద్దు. ఒప్పుకున్న అంశాలను ఆ రకంగా చేయండి. మంత్రిగారు డిఏ పెంపు విషయంలో ముఖ్యమంత్రిగారిని అడిగి చెబుతామని చెప్పారు. ఆ ఒక్క విషయం, రు. 20 నుండి రు. 40 చేసి వేతనం పెంచే విషయం ఆలోచిస్తామని అన్నారు. ఈ నాలుగింటిని మార్చ్ నెలాఖరు తరువాతైనా చేయండి. గ్రామ సేవకుల విషయంలో మనం ఎన్నికలకు ముందే కమిట్ అయినాము. అన్‌ఆర్గనైజ్డ్ సెక్టర్ గురించి తమకు తెలుసు. ఇక్కడ దీనికి సంబంధించి పెట్టిన బిల్ నేను మూవ్ చేశాను. ఎలాబరేట్ చర్చ జరిగింది. ఆరోజు అది

ప్రైవేట్ బిల్ కాబట్టి బాగా చర్చ జరిగిన తరువాత వీగి పోయింది. దీనికి సంబంధించి బిల్ పెట్టడం వల్ల మంచి సెక్యూరిటీ వస్తుంది. మీరు బాగా వెల్ఫేర్ కార్యక్రమాలు చేస్తున్నారు. చట్టబద్ధత వుంటే యింకా లాభం చేకూరుతుంది. రెవిన్యూ మంత్రి గారు ఒప్పుకున్న డిమాండ్స్‌ను తీర్చాలని, అందుకు ఐదు పైసలు భారంకూడా పడదని చెబుతున్నాను.

మ.12.00

అధ్యక్షా, మీ ద్వారా నేను గౌ.సభ్యులందరికీ తెలియచేసేదేమిటంటే, ఆర్టీసి డిపోలు అనేవి కేవలం బస్సుల మేయిన్‌టెనెన్స్ కొరకే ఉన్నాయి. గతంలో ఆర్గనైజేషన్ సౌకర్యం కోసం కాకుండా, కొన్ని ఏరియాల్లో రాజకీయ కారణాల వల్ల గాని, స్థానికంగా ఉండే పలుకుబడుల వల్ల గాని, డిపోలు పెట్టడం జరిగింది. అయితే అవి రాను రాను సంస్థకు చాలా వరకు భారంగా మారాయి. నేను గౌ.సభ్యులందరికీ తెలియచేసేదేమిటంటే, 204 డిపోల్లో దగ్గర దగ్గర 91 డిపోలు ఈరోజున నష్టాల్లో నడుస్తున్నాయి. అయితే, ఆ 91 డిపోలను మూసివేయాలని అనుకోలేదు. ఏవయితే భవిష్యత్తులో రెవైవ్ కానటువంటి పరిస్థితులు ఏ డిపోల్లో అయితే ఉన్నాయో, వాటిని మాత్రమే మూసివేయాలనే నిర్ణయం సంస్థ తీసుకున్నది. ఇటీవల కాలంలో ఆర్టీసి సంస్థకు ప్రభుత్వం ఇచ్చిన సపోర్టు వల్ల గాని, కొన్ని రిఫామ్స్ ప్రవేశపెట్టడం వల్ల గాని, కొన్ని డిపోలు లాభాల బాటలో పడ్డాయి. కాబట్టి, మొత్తం 91 డిపోలను మూసివేయాలని అనుకోవడం లేదు. కాబట్టి ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు, ప్రజలకు తెలియచేసేదేమిటంటే, డిపోల మూసివేత వల్ల ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది కలగదు. బస్సు డిపోలు అనేవి కేవలం బస్సుల నిర్వహణకు సంబంధించినవే తప్ప, ప్రయాణీకులకు సంబంధం లేని విషయం........

(నమ్మమంటారా అని తెలుగుదేశం పార్టీ సభ్యులు ఒకరు అన్నారు)

నమ్మకపోతే నమ్మకండి. ఆర్టీసి సంస్థ గురించి తెలిసిన వాడు నమ్ముతాడు, తెలియని వాడు నమ్మడు. మెలకువుగా ఉండి నిద్ర పోతున్నట్లుగా వ్యవహరించేవాడు నమ్మడు, సంస్థను పూర్తిగా చంపేసిన వాళ్లు నమ్మరు.

బస్సు డిపోలు అనేవి పూర్తిగా బస్సుల నిర్వహణకు సంబంధించినవి మాత్రమే. ఇందులో ప్రయాణీకులకు సంబంధించినది ఏదీ లేదు. అయితే బస్సు స్టేషన్లు మాత్రం ప్రజలకు గాని, ప్రయాణీకులకు గాని సంబంధించిన విషయం. బస్సు డిపోల మూసివేత వల్ల ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు రానీయము. ముఖ్యమంత్రిగారు కూడా అదే హామి ఇచ్చారు. ఆర్టీసి సంస్థను రక్షించేందుకు, ఆర్టీసి సంస్థను

స్ట్రెంథన్ చేయడం కోసం కొన్ని బస్సు డిపోలను మూసివేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మ.12.10

అంతే తప్ప వేరేది కాదు. దీని ద్వారా ప్రజలకు మేలైన సేవలు ఆర్టీసీ చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. దీని వల్ల ప్రజలకు అసౌకర్యం కలగదు. అంతే గాని, మేము చెప్పిన చోటనే బస్సు సర్వీసు చేసుకోవాలని, నేను చెప్పిన చోటే మా ప్రాంతంలోనే బస్సుని కడుక్కోవాలని, మా ప్రాంతంలోనే బస్సుకి నట్లు, బోల్టులు బిగించుకోవాలని అంటే నేను చేయగలిగింది ఏమీ లేదు. ఇది పూర్తిగా ఆర్‌టీసీ ఆర్గనైజేషనుకు సంబంధించిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ డి. నరేంద్ర కుమార్ : స్పీకర్ సార్, మేము ఆశించింది కనీసం మినిస్టరు గారు సరైన సమాధానం ఇస్తారని, సరైన చర్చ జరుగుతుందని. కాని మంత్రి గారి సమాధానం చాలా బాధ కలగజేస్తోంది. మంత్రి గారు ఏమన్నారంటే, అసలు డిపోలకు ప్రజలకు సంబంధం ఏమీ లేదని. ప్రజలు వేరు, డిపోలు వేరు అని. డిపోలు ప్రజల కోసం పెట్టలేదంటున్నారు. లేదా, ఎవరైనా పలుకుబడి ఉంటే పెట్టుకోవడం అన్నట్లు మాట్లాడుతున్నారు. ఇట్లా వారు చేసిన తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికే తప్ప, మంత్రి గారు బాధ్యతాయుతంగా చెప్పి వుంటే బాగుండేది. ఇంత బాధ్యతారాహిత్యంగా మంత్రి గారు సమాధానం చెప్పడం సరైనది కాదు. ఒక్క విషయం.

మూసి వేసిన డిపోలలో పొన్నూరు డిపో కూడా ఉంది. సుబ్బారెడ్డి గారి పత్తికొండ ఉంది. 2004-05 లోని లాసెస్ గురించి చెప్పారు. మంత్రి గారిని సభలో ఛాలెంజ్ చేస్తున్నాను. 2005-06లో లాస్ ఎంత వచ్చింది? మీరు డిపో మూసే నాటికి పొన్నూరు డిపో లాస్ ఎంత? మీ వద్ద ఫిగర్సు లేకపోతే నేను చదువుతాను. స్పీకర్ సార్, 2005-06 అక్టోబరు నెలలో డిపో మూసి వేశారు. 2005-06లో రూ.83 లక్షలు ఉన్న నష్టం 2006-07 నాటికి రూ.42 లక్షలకు తగ్గిపోయింది. పొన్నూరు డిపోలో అధికార యంత్రాంగాన్ని కోరాము. మేము పుట్టక ముందు నుంచీ ఉన్న డిపో అది. డిపోలు అభివృద్ధికి సంకేతాలు. బస్సు స్టేషన్సు గ్రామాల స్థాయిని పెంచుతాయి. కాని ఇటువంటి అభివృద్ధి సంకేతాలైన డిపోలను నిట్టనిలువునా ఈ ప్రభుత్వం మూసివేసే ప్రయత్నం చేసింది. మంత్రి గారు చెప్పిన స్టేట్‌మెంటులో రేట్ ఆఫ్ ఎర్నింగ్స్ పెరగడం లేదు కాబట్టి అంటున్నారు, మంత్రి గారిని సభలో పెట్టమనండి. గుంటూరు డివిజనులో రీజియన్‌లో ఆర్‌టిసి పెర్ఫార్మెన్సు ఇండికేటర్సు చూసుకుంటే మా డిపో కంటే ఎక్కువ నష్టాలలో ఉన్న డిపోలు ఉన్నాయి. ఇది ఆర్‌టిసి వారు వేసిన పాంప్లెట్. ( కొన్ని కాగితాలను ఎత్తి చూపారు.) ప్రగతికి దర్పణం అని వేసిన పాంప్లెట్. దీనిలో ఇ.పి.కె. పొన్నూరు 13.93 ఉంటే, రేపల్లె డిపో 13.17 ఉంది. ఇది జులై నెలలో. మంగళగిరిలో 13.45 ఉంది. బాపట్ల డిపోలో 13.52 ఉంది. జులై నెలలో గుంటూరు జిల్లా రేపల్లెలో నష్టాలలో ఉంది. పెర్ఫార్మెన్సు ఇండికేటర్సు చూసినప్పటికీ మంత్రి గారు చదివి వినిపించారు. ఈవేళ అయినా మేము సిద్ధంగా ఉన్నాం. మూసి వేసిన డిపోలను ఏ ప్రాతిపదిక మీద అని చెప్పి చదివేరో ఆ కారణం మీద మూసివెయ్యలేదు. అక్కడ స్థానికంగా ఉండే రాజకీయ పరిస్థితులు. ఎక్కడైతే మూసివేసే ఆస్కారం ఉందో అక్కడ అపోజిషన్ వాళ్లు గాని, ఇంకొకరు గాని ఉండి, ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురైతే దానిని అధిగమించగలం అని అనుకున్న చోట్ల వాటిని మూసివేశారు తప్ప మరొకటి కాదు.

సభలో పెట్టండి. 2004-05 కాదు, 2005-06, 2006-07 లలో ఆర్‌టిసి 221 డిపోల నష్టాలను సభలో పెట్టండి. ఏ డిపోలో ఎంత నష్టం వచ్చింది? జగ్గయ్యపేటలో రూ.2 కోట్ల 24 లక్షల నష్టం వస్తే, అటువంటి డిపోలను కొనసాగిస్తున్నారు. ఇంకా కొన్ని డిపోలను నష్టం వచ్చినా కొనసాగిస్తున్నారు. మేము స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధులం రోడ్లు ఎక్కాం. ఆందోళన చేశారు. అధికారులను కదలనీయకుండా చేశారు. ప్రతి అందోళన ప్రభుత్వానికి కనబడలేదని అంటే, కళ్లు ఉండి కూడా చూడలేని ప్రభుత్వం ఇది. ప్రజలు రోడ్డెక్కి మా డిపోలను మాకు ఇవ్వండి. మేము కాపాడుకుంటాం. సమయం ఇవ్వండి. ఏ సర్వీసులు చెబుతారో చెప్పండి, మాకు సమయం ఇస్తే, లాభాలు చూపిస్తాము అన్నారు. అధ్యక్షా, ఒక పేషెంటుకు జబ్బు చేస్తే డాక్టరు వైద్యం చేసి రక్షించడానికి ప్రయత్నం చేయాలి గానీ, జబ్బు వచ్చింది కాబట్టి చంపేస్తాము అన్నట్లుంది మినిస్టరు గారి సమాధానం. నష్టాలలో ఉండే డిపోలను ఇంప్రూవ్ చేయడానికి ఆర్టీసీ పరంగా మీ ప్రభుత్వం వచ్చేక తీసుకున్న చర్చలు ఏమిటి? కనీసం ఒక్క చర్య కూడా లేదు. వాళ్లు చేసింది, తాళాలు వెయ్యడమే. ఎంత దురదృష్టం అంటే, బ్రిటిషు వాళ్లు మన సంపదను దోచుకువెళ్లారు. ఉన్నతాధికారులు, ప్రజలు ఆందోళన చేస్తున్నారు. బస్సులను కదలనీయలేదు. ఏ బస్సులు ఎక్కడకు వెళ్లాయో తెలుసుకుని, సాయంత్రం కండక్టర్లు, డ్రైవర్లు వద్ద డబ్బులు, షీట్సు కలెక్టు చేసుకుని, దొంగల్లాగా ప్రయత్నం చేశారే తప్ప, ప్రజాస్వామ్య యుతంగా ప్రజలను కాన్ఫిడెన్సు లోకి తీసుకుని, నమ్మకం ఉంచి, వారి ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని, రివైవ్ చేసే విధంగా ప్రభుత్వం చేయలేదని తెలియజేస్తున్నాను.

మంత్రి గారు చెప్పారు, మేము ఆర్టీసీకి బ్రహ్మాండంగా చేశామని, మోటారు వెహికిల్ టాక్సును తగ్గించామని, ఇంకొకటి తగ్గించామని. ఈ చేత్తో ఇచ్చి, ఇంకో చేత్తో తీసుకున్నారు. మేము న్యూస్ పేపర్సులో చదివేము, ముఖ్యమంత్రి గారిని కలిసి అడిగితే ఇది మాకు సంబంధం లేదు, ఆర్‌టిసి ఎండితో మాట్లాడండి అన్నారు. డిపోలు ఇష్టారాజ్యంగా మూసి వేస్తూ వుంటే ప్రభుత్వం కళ్లు మూసుకుందా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? ఆర్టీసీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థ. ఆర్టీసీకి సామాజిక బాధ్యతలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, ఉట్నూరు డిపో వంటి వాటిని మూసి వేస్తే, ఆ ప్రాంతంలో ఉండే గిరిజనులు ఏమైపోతారు? మంత్రి గారిని కోరేది, సంస్థను సంస్థగా చూడమని. డిపోని, డిపోగా, మనిషిని మనిషిగా చూసి, వాటిని బాగు చేయడం కోసం ప్రయత్నం చేయాలి గాని, ఏ కాలుకి ఆ కాలు , ఏ చెయ్యికి ఆ చెయ్యి తీసివేసి, పాడైపోయిందని చెప్పడం సరి కాదు. మొత్తంగా చూసి, ఏ డిపోలలో నష్టాలు ఉన్నాయి, వాటిని ఏ విధంగా రివైవ్ చేయాలి, ప్రభుత్వ పరంగా ఏం చర్యలు తీసుకోవాలనేది చూడాలి.

మూసివేసే డిపోల రీజినల్ మేనేజర్ల వద్దకు అనేకసార్లు వెళ్లాము. అయ్యా, మా సర్వీసులు తీసుకుపోతున్నారు, బస్సులు తీసుకుపోతున్నారు, కనీసం 6 మాసాలు టైము ఇవ్వండి. మా ప్రాంతంలోని పార్టీలకు సంబంధించిన వాళ్లం కమిటీగా ఏర్పాటయ్యాం అని చెప్పి, బస్సు స్టాండుల్లో సెంటర్లలో నిలబడి, ఆటోలను లేకుండా చేసి, బస్సులలో ఎక్కమని ప్రయాణీకులకు చెప్పాము. కనీసం వాటిని రివైవ్ చేసే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయకుండా అధికారం ఉంది కదా అన్న అహంకారంతో మంత్రి గారి స్టేట్‌మెంటు ఉంది. వారి సమాధానం చూస్తే, మాకు ఆయన వల్ల న్యాయం జరిగేలా కనబడటం లేదు. నేను ఒకటే అడగుతున్నాను. మంత్రి గారి సమాధానంలో స్పష్టత లేదు.

మ . 12 .20

ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఏదన్నా వస్తే నాకు సంబంధం లేదని అంటున్నారు . నిర్ణయాలు ఎవరు చేస్తున్నారు? ప్రభుత్వం చేస్తుంది . ఆ ప్రభుత్వం యొక్క ఆలోచనలకు అనుగుణంగా ఇక్కడ వున్న ఆర్‌టిసి అధికారులు అత్యంత ఉత్సాహం చూపించి లాభాలకు బదులుగా నష్టాలు తగ్గించుకుంటూ పనిచేస్తున్న డిపోలను కూడా మూసివేసే మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నారు . ఈ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత, ఇందాక మినిస్టరుగారు చెప్పారు, మోటారు వెహికల్ ట్యాక్స్ తగ్గించాము, ప్రభుత్వం ఇవ్వాల్సిన కన్సెషన్ ఇచ్చాము అంటారు . ఇవన్నీ ఒక ఎత్తయితే , ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకున్న నిర్ణయాలు, రాత్రి ఒక నిర్ణయమయితే, ఉదయం ఒక నిర్ణయం తీసుకుంటున్నారు . జివో నెం . 5 తెచ్చి ఆర్‌టిసి కార్మికులను తొలగించడానికి నిర్ణయం చేస్తే, వారు ఆందోళన చేస్తే ఆ జివోను రద్దు చేశారు . 34 వేల మంది ఆర్‌టిసి కార్మికులను తీసివేయాలని నిర్ణయం చేశారు . అద్దెబస్సులు 10 శాతం ఉంటే ఇప్పుడు 20 శాతానికి పెంచారు . గతంలో కిలోమీటరుకు ఎవరు తక్కువ ఇస్తే వారికి ఇచ్చేవారు . ఇప్పుడు మినిమం లాభాలు వచ్చే విధంగా టెండర్లు వేయమనే పరిస్థితి ఉంది . ప్రైవేటు ఆపరేటర్లకు స్థానం కల్పించడంలో ఉన్న శ్రద్ధ, ఆర్‌టిసి పునర్వ్యవస్థీకరించడంలో, డిపోలను లాభాలవైపు పయనింపజేయడంలో ఈ ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరం . ఈ రోజు ఏమి చెబుతున్నారు ? జివో 94 విడుదల చేశారు . 104 రూట్స్ ప్రధానంగా చిత్తూరు, అనంతపూర్ జిల్లాల్లో ఆదాయం వచ్చే రూట్స్ ప్రైవేటైజ్ చేశారు . ప్రయివేటు ఆపరేటర్లకు అవకాశం కల్పించారు . హైదరాబాద్ సిటీలో చూస్తే గతంలో అక్కడక్కడున్న సెట్విన్‌బస్సులు , పర్మిట్ తీసుకున్న వాళ్లు కూడా ఇండ్లకు పోతే, వాళ్లందరినీ పిలిపించి వాళ్ల సన్నిహితులకో నాయకులకో ఇచ్చి, దాదాపు 100 సెట్విన్ బస్సులు ప్రవేశపెడితే, ఆర్‌టిసికి వచ్చే లాభాలు ఈ సిటీలోనే వస్తాయి . లాభాలు వచ్చేచోట ప్రభుత్వస్థాయిలో నిర్ణయాలు తీసుకుని, ఆర్‌టిసికి నష్టం కలిగించేవిధంగా చేస్తున్న విషయం వాస్తవం కాదా ? నిన్న కాక మొన్న మినిస్టరుగారు , రవాణా కార్యదర్శిగారు ఆదేశాలు ఇచ్చారు . ఆర్‌టిసి కొత్త బస్సులు కొనాలంటే వీలులేదు, అద్దెబస్సులు తెచ్చుకోవాలని అన్నారు . మళ్లీ ఆందోళన చేస్తే, అది రద్దుచేశాము, మీరు తెచ్చుకోండి అంటారు . ఈ పరిపాలన ఏమిటి ? ఎటువైపు పోతుంది ఈ ప్రభుత్వం ? మేము ఏదో చేస్తున్నామని చెప్పి ఆర్‌టిసి ఆస్థులు , స్థలాలు 33 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం జరిగింది . మా డిపో మూసివేసిన తరువాత ఆర్ . ఎం వచ్చి చెబుతున్నారు . మేము ఈ స్థలాలను లీజుకు ఇస్తాము . అమ్ముతాము . ఎవరి ఆస్థి . ఆ రోజు 40 సంవత్సరాల క్రిందట అక్కడ వున్న పెద్దలు తీసుకుని వచ్చి , స్థలాలు కొనిసించి డిపోలు కట్టారు . ఇపుడు ఈ ప్రభుత్వం వచ్చి గుడ్డిగా వాటిని మూసివేసే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అధ్యక్షా ?

( మైకు ఉపసంహరించినందుకు గాను టిడిపి గౌరవ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

ఛైర్మన్ ః క్లారిఫికేషనా, డిస్కషనా ఏమిటి చెపండి . దయచేసి కూర్చోండి . అచ్చన్నాయుడు గారూ, కూర్చోండి .

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః స్పీకర్ సర్, తెలుగుదేశం పార్టీ వారు మాట్లాడిన దానికి నేను సమాధానం చెప్పిన తరువాత మిగతా వారికి ఇవ్వండి . ఆర్‌టిసికి సంబంధించినంతవరకు టిడిపి ఒకటి, మిగిలిన పార్టీలు ఒకటి . టిడిపివారు మాట్లాడిన తరువాత నాకు అవకాశం ఇవ్వండి . మిగిలిన వారు

మాట్లాడిన తరువాత కూడా నేను సమాధానం చెబుతాను. చాలా మాట్లాడారు. టిడిపి మాట్లాడిన తరువాత నాకు అవకాశం ఇచ్చి, తరువాత అందరికీ ఇవ్వండి.

శ్రీ డి. నరేంద్రకుమార్ : సార్, ఈ ప్రభుత్వం ఒకవైపు, ముఖ్యమంత్రిగారు ఒకవైపు మేము ఆర్‌టిసి వ్యవహారాలలో జోక్యం చేసుకోము అంటూనే రహస్య ఎజెండాను అమలుచేస్తుంది. ఆర్‌టిసిని ప్రైవేటైజేషన్ చేసేవిధంగా, వ్యవస్థను నిర్వీర్యం చేసేవిధంగా రాబోయే మూడు సంవత్సరాలలో 25 వేలమంది కార్మికులను తొలగించేవిధంగా ఒక రహస్య ఎజెండా వాళ్లు పెట్టుకున్నారో దానిని అమలుచేసే కుట్రలో భాగమే ఈ డిపోల మూసివేత అని తెలియజేస్తున్నాను. మంత్రిగారిని ఒకటే అడుగుతున్నాను ఖచ్చితంగా మీరు డిపోలు ఏదైతే మూసివేస్తున్నారో వాటిని తిరిగి తెరవండి. ప్రజాప్రతినిధులుగా మేము ముందుకు వస్తాము. అన్ని పార్టీలతో కమిటీలు వేసుకుని, మూసివేసిన డిపోలను లాభాలలోకి తెచ్చి చూపెడతామని తెలియజేస్తున్నాను. మంత్రిగారు, ప్రభుత్వం ఆ విధంగా ముందుకు రావాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, తెలుగుదేశం తరపున, ఆర్‌టిసి గురించి టిడిపి వారు మాట్లాడుతుంటే, దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది తప్ప, లేకపోతే ఏదో సమస్య గురించి మాట్లాడుతున్నారు అని అనుకోను. 1995-96 లో ఆర్‌టిసి రు. 45. 7 కోట్ల లాభాలతో ఉంది. ఆక్యుపెన్సీ రేషియో 74 శాతం. 1996-97 లో రు. 6. 31 కోట్లుగా తగ్గింది. ఆక్యుపెన్సీ రేషియో 70 శాతం. 1997-98 లో రు. 50 కోట్లు నష్టం. 69 శాతానికి ఆక్యుపెన్సీ దిగజారింది. 1998-1999 లో రు. 99 కోట్లు నష్టం ఆక్యుపెన్సీ రేషియో 68 శాతానికి పడిపోయింది. 1999-2000 సంవత్సరానికి వచ్చి రు. 152 కోట్లు నష్టంతో ఆక్యుపెన్సీ రేషియో 67 శాతానికి వచ్చింది. 2000-2001 కు రు. 210 కోట్ల నష్టం, 61 శాతానికిఆక్యుపెన్సీ రేషియో పడిపోయింది. 2001-2002 లో రు .272 6 కోట్లు నష్టం ఆక్యుపెన్సీ రేషియో 61 శాతానికి పడిపోయింది. 2002-2003 వచ్చేప్పటికి రు. 181 47 కోట్లు నష్టం, ఆక్యుపెన్సీ రేషియో 63 శాతంగా ఉంది. 2003 -2004 నాటికి రు. 142. 4 కోట్ల నష్టంతో, 60 శాతం ఆక్యుపెన్సీ రేటుగా వచ్చింది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేప్పటికి రు. 45 కోట్లు లాభం, 74 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో అప్పగించిన సంస్థ రు. 224 కోట్లు నష్టం, 60 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో మాకు అప్పగించారు. ఈ రోజు ఈ సంస్థ మీద ప్రభుత్వం ఎంత కన్సరన్ చూపించకపోతే, డా. వైఎస్ రాజశేఖర రెడిగారు వచ్చిన తరువాత, ప్రతిపక్ష నాయకుడుగా వున్నపుడు వారు ఆర్‌టిసి కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆ సంస్థకు ఎంత సపోర్ట్ ఇవ్వకపోతే ఈ రోజు ఆర్‌టిసి మళ్లీ లాభాలలోకి వచ్చి 70 శాతం ఆక్యుపెన్సీ రేషియోకి వెళ్లింది ? మీరు ట్యాక్స్ తగ్గించారు అని గౌరవసభ్యులు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడుగా వున్నపుడు, ఆర్‌టిసికి మోటారు వెహికల్ ట్యాక్స్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరు ఇంత మొసలి కన్నీరు కారుస్తున్నారు. 24 రోజులు ఆర్‌టిసి కార్మికులు సమ్మెచేస్తే 14 .14 శాతం నుండి 12. 5 శాతానికి మోటారు వెహికల్ ట్యాక్స్ తగ్గించుకున్నారు. ఒక్క రోజు కూడా సమ్మె చేయకుండా ఆర్‌టిసి కార్మికులు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి 12. 5 శాతం నుండి 7 శాతానికి ట్యాక్స్ తగ్గించుకున్నారు.
మ.12.30

10 శాతం నుంచి 5 శాతానికి టాక్స్‌ను తగ్గించింది ప్రభుత్వం. దగ్గర దగ్గరగా రు.1000 కోట్ల వరకూ ఆర్.టి.సి. పెనాల్టీతోసహా చెల్లించవలసిన బకాయిలను, 2005-06 నాటికి ప్రభుత్వం తరపున ఈక్విటీ క్రింద తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఇంతకు ముందు, ఏదో సామెత చెప్పినట్లుగా, ఎవరి సొమ్మో, ఎవరో దానం చేసినట్లుగా ...

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అట్లానే వచ్చారు కదా అధికారంలోకి. పాపం మామ గారిని వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారు. ఆయన సొమ్ముతోనే ఒక్కసారిగా కుర్చీని లాక్కున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్, నేను చెప్పిన ఆ సామెతను సబ్‌స్టాన్షియేట్ చేసి చెబుతాను. బస్ పాసులను లక్షల కొద్దీ అనౌన్స్ చేసి, ఆర్.టి.సి.కి మళ్లీ రీ-ఎంబర్స్ చేయకుండా, దగ్గర దగ్గరగా సంవత్సరానికి రు.380 కోట్ల దాకా ఖర్చయ్యే బస్ పాసులకు సంబంధించి మేము డబ్బులు ఇవ్వము, మీరు సముద్రంలో కలవండి, మీ చావు మీరు చావండి కాని, నేను పాస్‌లను అనౌన్స్ చేసేస్తాను, వీరికీ, వారికీ అందరికీ ఫ్రీ బస్ పాసులను అనౌన్స్ చేసేస్తాను, ప్రభుత్వం నుంచి డబ్బులు ఇవ్వనని తేల్చి చెప్పారు.

అంతే కాదు, జన్మభూమి కార్యక్రమానికి బస్సులను వాడుకున్నారు, ప్రభుత్వం నుంచి డబ్బులు ఇవ్వలేదు. ఇకపోతే ముఖ్యమంత్రి గారు ఎక్కడకు వెళ్లినా కూడా డ్వాక్రా మహిళలను మీటింగ్‌కు తీసుకురావడానికి ఆర్.టి.సి. బస్సులను వాడుకున్నారు, పార్టీ మీటింగ్‌లకు ఆర్.టి.సి. బస్సులను వాడుకున్నారు. డబ్బులు మాత్రం ఇవ్వలేదు. ఈ రకంగా ఆర్.టి.సి.ని సర్వ నాశనం చేసింది మీరు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రోజున ఆర్.టి.సి. గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీ వారికి లేదని నూటికి నూరు శాతం నొక్కి వక్కాణించి చెబుతాను.

( తిరిగి అంతరాయం )

కూర్చోవయ్యా, చాతకాకుండా చేసి ఇప్పుడు ఛాలెంజ్ చేస్తున్నావు. 204 డిపోలలో 91 డిపోలు నష్టాలలో వున్నాయి. వాటినన్నిటినీ మూసివేయాలని నిర్ణయం తీసుకోలేదు. కొత్తగూడెం డిపో ఈ రాష్ట్రంలో వున్న డిపోలు అన్నిటిలో ఎక్కువ నష్టాలలో నడుస్తోంది. అయినా దానిని మూసివేయాలని మేము అనుకోలేదు. ఎందుకంటే, అది ఆర్గనైజేషన్‌కు చాలా కన్వీనియంట్‌గా వుంది. మిగతా డిపోలు దానికి చాలా దూరంలో వున్నాయి కాబట్టి కొత్తగూడెం డిపోను మూసివేస్తే, ఆ జిల్లాలో ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయనే ఉద్దేశ్యంతో దానిని మూసివేయలేదు. మొత్తం 91 డిపోలు నష్టాలలో నడుస్తున్నాయి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : సర్, ఒక చిన్న అవకాశం ఇవ్వండి, మంత్రి గారు చెబుతున్న వాటికి అన్నిటికీ నేను చెబుతాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః సర్, తెలుగుదేశం ప్రభుత్వం 2002లో కొన్ని డిపోలను మూసివేయాలని నిర్ణయం తీసుకోగా, అందులో నరేంద్ర కుమార్ గారి పొన్నూరు డిపో కూడా వుంది. ఆయన అప్పుడు శాసన సభ్యుడిగా కూడా వున్నారు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

కూర్చో, నీకు చాలా ధైర్యం వుంది కాబట్టే చాలా ధైర్యంగా మూసివేసారు. ధైర్యంగా మూసివేసి, మీకు చాతనైంది చేసుకోమని చెప్పారు ప్రజలకు. మరి మీకున్న ధైర్యం మాకు ఎక్కడ వుంది ? మీకు ధైర్యం వుంది కాబట్టే ఆర్.టి.సి.కి సమాధి కట్టించి మీకు చాతనైంది చేసుకోమని చెప్పారు ప్రజలకు.

బిఒటి, డిఒటి బేసిస్ మీద ఆర్.టి.సి. స్థలాలను లీజుకు ఇవ్వాలనే నిర్ణయం 2002 లోనే, అప్పటి బోర్డు తీసుకున్న నిర్ణయం ఈ రోజుకూ కొనసాగుతోంది. ఇక జిఒ 94 గురించి చెప్పారు వారు. మరి దాని గురించి కూడా చెప్పాలి కదా. తెలియకుండా మాట్లాడితే ఎట్లా ? విషయం తెలిసి, చదువుకుని అసెంబ్లీలో మాట్లాడితే సమాధానం చెప్పగలుగుతాము. అసలేమీ తెలియకుండా ఏదో మాట్లాడేస్తే ఎట్లా ?

( తెలుగుదేంశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

చైర్మన్ ః చాలా క్లారిఫికేషన్లు వున్నాయి, వాళ్లందరి క్లారిఫికేషన్లు అయిపోయిన తరువాత ఒకేసారి సమాధానం చెబుదురు గాని.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ః సర్, తెలుగుదేశం పార్టీకి సంబంధించి ముందు చెప్పిన తరువాత మిగిలిన వాళ్లకి చెబుతాను. సర్, ఆయన జిఒ 94 గురించి చెప్పారు కదా, దాని గురించి కూడా నేను చెప్పాలి. ఈ రాష్ట్రంలో 95 శాతం నేషనలైజ్డ్ సెక్టార్ క్రింద, 5 శాతం ప్రైవేటు సెక్టారులోనూ, సిటీ సర్వీసులలో 8 కిలోమీటర్ల లోపల నడుస్తున్నాయి. ఆర్.టి.సి. నేషనలైజ్ అయినప్పటి నుంచీ ఇది ఒక ఆనవాయితీగా వస్తున్నది.

1994లో సెంట్రల్ గవర్నమెంట్ చట్టానికి ఒక చిన్న క్లాజును అమెండ్ చేసారు. ఎక్కడైనా ఆర్.టి.ఎ. స్థాయిలో ప్రైవేటు రూట్ ఇవ్వాలి అంటే, వితిన్ ప్రిస్క్రైబ్డ్ కిలో మీటర్లు ఇవ్వాలని అంటే సంస్థ రూట్లను ఫార్ములేట్ చేయాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌ను అమెండ్ చేసింది. అప్పటి నుంచి, అంటే 1995 నుంచి 2002 వరకూ వివిధ జిల్లాల నుంచి ప్రభుత్వానికి అప్లికేషన్లు వచ్చి పెండింగ్‌లో వున్నాయి. ఆ విధంగా అప్పటి నుంచీ వచ్చి కమీషనర్, ట్రాన్స్‌పోర్ట్ దగ్గర పెండింగ్‌లో వున్న అప్లికేషన్లను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. అందులో వితిన్ ది ప్రిస్క్రైబ్డ్ ఏరియాలో, యాక్ట్ ప్రకారం వున్న వాటికి ప్రభుత్వం రూట్ ఫార్ములేషన్‌కు అనుమతిస్తూ జిఒ ఇచ్చారు. అందులో రూల్‌కు అగైనెస్ట్‌గా వున్న వాటిని రిజక్ట్ చేస్తూ ఇచ్చిన వాటికి సంబంధించినదే జిఒ 95.

కాని ఆయన అనేది అనంతపురంలో, చిత్తూరులో కొంత మందికే ఇచ్చారని అన్నారు. ఆ విషయం నాకు తెలియదు. 1995 నుంచీ 2002 వరకూ ప్రభుత్వంలో ఎవరు వున్నారు ? అవే అప్లికేషన్లను యాక్ట్ ప్రకారం వున్న వాటిని ప్రాసెస్ చేసి 94 జిఒ ను ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాకు 22 ఇస్తే, అందులో ఒక్కటే తిరుగుతోంది. ఆర్.టి.ఎ.లో ఆర్.టి.సి. ఒక పార్టీగా వుంటుంది. ఆర్.టి.సి. తరపున ఒక అడ్వొకేటు

అపియర్ అంవుతారు. ఆర్.టి.సి.కి అభ్యంతరకరంగా ఏమైనా వుంటే, ఆర్.టి.ఎ. తీసుకునే ప్రసక్తే లేదు. అది జిఒ 94. తెలియకుండా, చదువుకోకుండా, అర్థం చేసుకోకుండా ప్రభుత్వం మీద నిందలు మోపి, గాలికి మాట్లాడితే ఏమీ చేయలేము. ప్రభుత్వం ఆర్.టి.సి.ని ప్రైవేటైజ్ చేయదలచుకుందని మాట్లాడడం కరెక్ట్ కాదు.

ఆర్.టి.సి.ని ప్రైవేటైజ్ చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎట్టి పరిస్థితులలోనూ లేదు. మీరు ఆర్.టి.సి. యొక్క మంచిని కోరితే ఈ రోజున ఆర్.టి.సి.తీసుకున్న నిర్ణయాలను బలపరుస్తారు. ఆర్.టి.సి. పెళ్లి బావిలో పడనీ మాకు సంబంధం లేదు, మా ప్రిస్టేజ్‌ను గురించే మాట్లాడతామని అంటే మాట్లాడండి. ఆర్.టి.సి.ని తగలబెట్టాలనే నిర్ణయం తీసుకుంటే, మీరు అట్లాగే మాట్లాడండి, నాకు అభ్యంతరం లేదు.
మ.12.40

ఆర్.టి.సిని బాగుపరచాలని కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. దీనివల్ల ప్రజలు, కార్మికులు ఇబ్బందిపడకూడదు. ప్రజలు, కార్మికులు ఎఫెక్ట్‌కాకుండా మెయిన్‌టెనెన్స్ కోసం జరిగేది. నేను చెప్పిన చోట్ల నట్స్, బోల్ట్స్ బిగించుకోవాలి, నేను చెప్పిన చోట్లే సర్వీసింగ్ చేయించుకోవాలి అని ఇలా అడగడం ఏమిటి అధ్యక్షా? వారు రూట్ బస్ కావాలని అడిగితే ఫరవాలేదు. నేను చెప్పిన చోట్లనే చేయించుకోవాలని వారంటే ఎలా?

( అంతరాయం )

శ్రీ ఎ. గోవింద్‌నాయక్ (ఖానాపూర్): నేను గిరిజన శాసనసభ్యుడిని. నా డిపో కూడా పోయింది. తమ ద్వారా తెలియచేసేదేమంటే, ఎంతో ఆశతో ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తున్నారనిఅంటే, ఎదురుచూస్తున్నాము. ప్రభుత్వం పరిశీలించి తప్పకుండా బస్సులు బస్సులు తెరిచే ప్రయత్నం చేస్తుందని అనుకున్నాను. మా గిరిజనులు దురదృష్టవంతులు. ఎందుకంటే, తెరుస్తారని అనుకుంటే, అలాకాకుండా, మంత్రిగారు వారు చెప్పే రూట్‌లో మమ్ములను సముదాయించాలని ప్రయత్నం చేస్తున్నారు. నేను తమ ద్వారా రెండు విషయాలు చెప్పదలచాను. ఉట్నూరులో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.ఏ.ఎస్., ఉంటారు. ఆల్‌మోస్ట్‌ఆల్ అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి పెద్దగా కలెక్టరేట్‌లోకలెక్టర్‌గారు ఉన్నట్లుగా వీరు కూడా ఉంటారు. సబ్ కలెక్టర్ కూడా ఐ.ఏ.ఎస్., అధికారి ఉన్నారు. పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి., ఆర్.డబ్ల్యు.ఎస్., స్పెషల్ ఎమ్.ఐ., మొదలైన డివిషన్స్, డి.ఎస్.పి., అందరూ ఉన్నారు. నూటికి నూరు పాళ్లు ఏజెన్సీ ఏరియా. అక్కడున్న గిరిజనులందరూ ఈ హైదరాబాద్‌కి వచ్చి చదువుకునే అవకాశం ఉంది. అందరూ ఇక్కడికి వస్తారు. మంత్రిగారు మాట్లాడుతూ ఇబ్బంది ఏమి ఉండదని చెప్పారు. వారు ఒక్కసారి వచ్చి చూస్తే తెలుస్తుంది. ఒక్క బస్సు మీద వందల మంది కూర్చుని ఉంటారు. బస్ టాప్ మీద వందలాది మంది ప్రయాణిస్తుంటారు. ఒక్క బస్సుకూడా ప్రాపర్‌గా నడవదు. చాలా ఇన్‌కన్వీనియంట్. ఇబ్బందిపడుతున్నారు. ఏజెన్సీఏరియా. అందులో ఉన్న అధికారులందరూ మా దగ్గర సబ్ కలెక్టర్‌గా, ప్రాజెక్ట్ ఆఫీస్‌లోనూ పని చేసి వచ్చారు. వారందరికి తెలుసు. ఆ డిపోకి ఎంత ప్రాముఖ్యత ఉందో వారందరికి తెలుసు. డిపార్ట్‌మెంట్ అసమర్థత వల్ల ఈ డిపోకి నష్టం వచ్చిందని చెబుతున్నారు. ప్రజలకు చాలా ఇన్‌కన్వీనియంట్‌గా ఉంది. ఇబ్బందులపాలవుతున్నారు.ఒక్కో గిరిజనుడు రు.10 ఇచ్చి ఆటోలలో, జీపులలో వెళ్లే పరిస్థితి లేదు. ఆసుపత్రికి వెళ్లాలన్నా ఇబ్బంది పడుతున్నారు. నానా అగచాట్లు పడుతున్నారు. మంత్రిగారు ఇందాక చెప్పినట్లు ' ఎ., నుండి జి.హెచ్.' వరకూ చదువుకున్నారు. ఏ విధంగా సరిచేసుకున్నా బస్సులు వచ్చే విదంగా చూడవలసిన అవసరం డిపార్ట్‌మెంట్‌కి ఉంది. ఎట్టిపరిస్థితుల్లో అయినా, ఈ ఉట్నూరు బస్సుడిపో తెరవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇప్పటికయినా మంత్రిగారు పునరాలోచించి బస్సు డిపోలు తెరిపించి బస్సులను నడిపించాలని కోరుతున్నాను. తమ ద్వారా నాకు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీని ద్వారా ఆర్.టి.సి., అభివృద్ధికి, ఆర్.టి.సి, మరింతగా ప్రయాణీకులకు ఉపయోగపడే విధంగా ఏమీ లేదు. స్టేట్‌మెంట్‌లో బస్ డిపోలను మూసి వేయడానికి శాసనసభ ద్వారా ఆమెదం పొందాలనే తాపత్రయం కనబడుతోంది. ఎందుకంటే, ఆర్.టి.సి., మనది. ఇది చాలా ప్రిస్టేజియస్ ఆర్గనైజేషన్. నేషనల్, ఇంటర్‌నేషనల్ అవార్డ్స్ మన ఆర్.టి.సి.కి వచ్చాయి. లెక్కలేనన్ని వరల్డ్ రికార్డ్స్ పెట్టుకొని మరింతగా ఎలా విస్తరించాలని ఆలోచించవలసినదిపోయి గత ప్రభుత్వం ఏమి చేసిందో, మేమూ అదే చేస్తామంటే ఎలా? తేడా ఎలా కనుబడుతోంది? నేను ఒప్పుకుంటాను. మంత్రిగారు చెప్పిన దానిలో 1995 నుండి క్రమేపి నష్టాలలో ఉందన్నారు. దానికి కారణాలు, పాయింట్స్ ఏమిటో మిస్ అవుతున్నారు. ఒక్కసారి చూస్తే, గత ప్రభుత్వం ఒక బ్లండర్ మిస్టేక్ చేసింది. టాక్సేషన్ పెంచింది. దాని మీద వర్తించే పద్ధతిలో విపరీతంగా పెంచడంవల్ల లాభాలలో ఉన్న ఆర్.టి.సి. నష్టాలపాలయింది. అలా కావడానికి ఆర్.టి.సి. మేనేజ్‌మెంట్, కార్మికులు చేయడంవల్ల జరిగిందనడం తప్పు. ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలవల్ల ఆర్.టి.సి.,ని పిండుకోవడం వల్ల, ఆ మొత్తం రక్తం పిండిన తరువాత బలం ఎలా వస్తుంది, ఆ విధంగా ఆర్.టి.సి., అయింది. వీరొక మంచి పని చేశారు. కొంత ట్యాక్సెస్ తగ్గించారు. అది సరిపోదు. ఇంటర్‌నేషనల్‌గా డెవలప్డ్ కంట్రీస్‌ని చూడమంటున్నాను. అక్కడ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌కి పోతున్నారు. పొల్యూషన్ పెరిగిపోతోంది. రోడ్లలో కార్లు విపరీతంగా ఉండి, అభివృద్ధి చెందిన దేశాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంని ఎంకరేజ్ చేస్తూ సబ్సిడీ ఇస్తున్నాయి. మనం సబ్సిడీ ఇవ్వకుండా దాని నుండి డబ్బులు లాగుతూ ఉంటే ఎలా? నగరంలో 5 శాతానికి తగ్గిస్తామన్నారు. దానిని 5 శాతం కాదు, జీరో పర్సంట్ చేయమంటున్నాను. దీని వల్ల రు.50 కోట్లు అవుతుందో, రు.100 కోట్లు అవుతుందో, లెక్కలయితే నాకు తెలియదుకానీ, నగరాలు బాగుపడతాయి. ప్రజలు క్రమేపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌కి అలవాటు పడతారు. మంచి బస్సులు తీసుకుంటే, కార్లు మానుకుంటారు. ఆ విధంగా ఆర్.టి.సి., అభివృద్ధి ఇన్‌డైరెక్ట్‌గా it reflects on the people. అది చూసుకోకుండా, పన్ను ఎలా రాబట్టుకోవాలని గత ప్రభుత్వంలో పొరపాటు జరిగింది. అందుకు గతంలో మేము కొట్లాడాము. ఇప్పుడు కూడా చెబుతున్నాము. ఈ పన్నులు తగ్గించేది మంచిది. జీరో చేయండి, ఆ విధంగా చేస్తే ఎక్కువగా ఉపయెగం ఉంటుంది. రెండవది, 2002లో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తీర్మానం చేశారని మంత్రిగారు చెప్పారు. అప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంది. 2002లో వారు పొరపాటు చేశారు కాబట్టి 2004లో వీరు అధికారంలోకి వచ్చారు. తరువాత వీరు తెలుగుదేశం హయాంలోని నిర్ణయాలు అమలుచేస్తామని మాట్లాడడం ఎలా సబబు? ఇక్కడ మా అనుమానం ఏమంటే వారిని ఒక అదృష్టశక్తి ఆ రోజు నడిపించిందిఅని మేము ఆరోపించాము. అదే అదృష్టశక్తి వీరిని నడిపిస్తోందా? ఆ రోజు ప్రపంచ బ్యాంక్ కండీషనాలిటీస్ తెలుగుదేశం ప్రభుత్వాన్ని ముంచేశాయి. అవే కండీషనాలిటీస్ వీరి మీద పని చేస్తున్నాయా? 2002 నిర్ణయాలను ఇప్పుడు బయటకు తీసి ఆ భూతాన్నంతా ఇంప్లిమెంట్ చేస్తామంటే ఆ అదృష్ట శక్తి వీరినీ ముంచేస్తుంది. నష్టాలు వచ్చాయని డిపోలను మూయాలన్నారు. నష్టాలు వస్తున్నాయని ఆర్‌టిసి.,ని మూస్తారా? లాభనష్టాలతో ఆర్.టి.సిని చూస్తారా? ప్రజలకు ఏది ఉపయోగం, ప్రజలకు సౌలభ్యంగా ప్రయాణ సదుపాయాలను ఎలా కల్పించాలనే ఆలోచన చేయడానికి మేము రీ-ఆర్గనైజ్ చేస్తున్నాము, ఖర్చులు అడ్జస్ట్ చేస్తున్నామని చెబుతున్నారు, అంటే ఈ 16 డిపోలను మూసివేస్తే ఆర్‌టిసి బ్రహ్మాండంగా నడుస్తుందా? తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేసేదేమంటే, ఎందుకు ఈ రోజు ఇల్లిసిట్ ఆపరేషన్స్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. ఎన్ని బస్సులు వచ్చేసాయో, సాయంత్రం వారిని లక్డీకాపూల్ సెంటరో, పంజాగుట్టాలోనో వెళ్లి చూడమనండి.

ఎన్ని బస్సులు ఉన్నాయో, ఎన్ని ట్రాన్స్‌పోర్ట్ బస్సులు ఉన్నాయో తెలుస్తుంది. వందల ప్యారలల్ సర్వీసులు నడుస్తూ ఉంటే ఆర్.టి.సి., ఎలా బ్రతకాలి? ప్యారలల్ సర్వీసులను ఎందుకు అలౌ చేస్తున్నారు. చట్టంలో లొసుగులు ఉన్నాయో, వాటిని సరిచేయమనండి. దానికి మేము సపోర్ట్ చేస్తాము. హైకోర్ట్ ఒక సందర్భంలో ఒక స్ట్రిక్చర్ పాస్ చేశారని, ఇలిసిట్ ఆపరేషన్స్ ఎంకరేజ్ చేసే కొద్దీ ఆర్‌టిసి నష్టాలపాలవుతుంది. వారి వద్ద సామర్ధ్యం లేకుండా కాదు. సామర్ధ్యం ఉంది. ఆర్.టి.సి నష్టాలకు, కుట్ర, కుతంత్రాలు జరుగుతున్నాయి. దయచేసి ఇలిసిట్ ఆపరేషన్స్ కంట్రోల్ చేయమనండి. అధికారంలో ఉండే ఇలిసిట్ ఆపరేషన్స్‌ని ఎంకరేజ్ చేస్తే ఎలా ఆర్‌టిసి లాభపడుతుంది. ప్యారలల్ సర్వీసెస్ ఉన్నాయో వాటిని మూసి వేయమనండి. ఆటోమ్యాటిక్‌గా ఆర్‌టిసి లాభాల్లో నడుస్తుంది. మూసివేయవలసిన అవసరం లేదు. తమ ద్వారా ప్రభుత్వానికి తెలియచేసేదేమంటే, ట్రాన్స్‌పోర్ట్ శెక్రటరిగారు ఆర్.టి.సికి ఒక ఆదేశం ఇచ్చారు. కొత్త బస్సులు కొనవద్దని అన్నారు. వీరు ఆర్.టి.సి విస్తరణ కోసం ఉన్నారా? ఆర్.టి.సి.ని కుదించడానికి ఉన్నారా?

మ. 12.50

అద్దె బస్సులను పెంచుకొండి అంటున్నారు. పెంచుకొంటూ వెళితే డ్రైవర్స్ ఉండరు. అద్దె బస్సుల్లో Ticket issuing machines (TIMS)ని పెట్టడం వల్ల కండక్టర్స్ ఉండరు. అంటే ఆర్.టి.సి బోర్డు మాత్రం మిగిల్చి, ఆ ఆర్.టి.సి.ని వేరే వేరే వాళ్లకు అప్పజెపుతారా. ముక్కలు ముక్కలు చేసి తీసుకోడానికి మీరు అనుమతి ఇస్తున్నారా. మీ పాలసీ ఎమిటి చెప్పండి. ఐ.ఐ.ఎమ్. నివేదికలో ఏమి చెప్పింది. ఆ నివేదిక ను సభలో పెట్టండి. సభని కాన్ఫిడెన్స్‌లో తీసుకోవాల్సిన పనిలేదా. సభలో నివేదికపై చర్చిద్దాం. ఆర్.టి.సి.ని పరిపుష్టం చేయాలి. బస్సు డిపోలను మూసేయడం వల్ల పెద్దగా లాభం ఉండదు. మా జిల్లాలో పత్తికొండ బస్ డిపోని మూసివేశారు. ఇప్పుడు కోయలకుంట, డోన్ బస్ డిపోలను మూసేద్దామనుకొంటున్నారు. ఇవి వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న డిపోలు. బ్యాక్‌వర్డ్ రీజియన్స్‌లో నష్టాలు వస్తాయి. ఈ ప్రాంతాల్లో నష్టాలు వస్తున్నాయని చెప్పి మూసేస్తున్నామని అంటున్నారు. ఇది దారుణం. ఇదంతా వరల్డ్‌బ్యాంకు గైడెన్స్‌తో, కుట్రతో, వరల్డ్‌బ్యాంకు స్క్రీన్ ప్లే తో మీరు చేస్తున్నారు. వరల్డ్ బ్యాంక్ పెట్టే షరతులకు మీరు లొంగుతున్నారు. డిపోలను మూసివేయడమే మార్గం కాదు. ఇల్లీసిట్ ఆపరేషన్స్‌ని మీరు కంట్రోల్ చేయండి. మీకు ఓ.ఆర్ పెరుగుతుంది. పన్ను తగ్గించాలి. ఆర్.టి.సి.కి గొప్ప చరిత్ర ఉంది. ఈ సంస్థను మరింత అభివృద్ధి చేసుకొందాము. ప్రపంచబ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా మీరు వెళ్లవద్దని మేము డిమాండ్ చేస్తున్నాం.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆర్.టి.సి. కి ఉన్న పేరు ప్రతిష్టల గురించి చాలా వివరంగా చెప్పారు. కానీ స్టేట్‌మెంట్ చివరలో దీనికి మచ్చు తెచ్చే విధంగా బస్ డిపోల మూసి వేత అంశంతో ముగించారు. ఇది బాధాకరమైన స్టేట్‌మెంట్‌గా మేము అభిప్రాయపడుతున్నాం. గత ప్రభుత్వ పాలనలో జరిగిన లోపాలకు సంబంధించి మంత్రి గారు చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఆర్.టి.సి.లో జరిగిన లోపాలను, నష్టాలను ఆనాడు వారు తీసుకొన్న చర్యల గురించి మంత్రిగారు చెప్పారు. మేము ఆ ప్రభుత్వ హయాంలో తీవ్రమైన ఆందోళన చేసిన వారమే. ఆర్‌టిసి ని రక్షించాల్సిన బాధ్యత మా భుజస్కందాలపై వేసుకొని, మా కార్యకర్తలు జైళ్లకు వెళ్లిన విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆర్.టి.సి.ని పరిరక్షించడానికి అనేక పద్ధతులలో ఉద్యమాలు నడుస్తున్న విషయం తెలియజేస్తున్నాను. ఆర్.టిసి. సంస్థ భారత దేశంలోనే కాదు, ఆసియా ఖండంలోనే అత్యున్నతమైన, ప్రతిష్టాత్మకమైన, అతి పెద్దదైన ప్రభుత్వ రంగ సంస్థ మరొకటి లేదని తెలియజేస్తున్నాను. దీన్ని మరింత పరిపుష్టి చేయడానికి, సంస్థను బాగు చేయడానికి, ప్రజల పరం చేయడానికి, రవాణా సౌకర్యాలు కలుగ జేయడానికే పుట్టిన ఈ సంస్థ పరిధిని విస్తృ

తం చేయడానికి మరింత కృషి చేయాల్సి ఉందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో తీసుకొన్న తప్పుడు నిర్ణయాలను ఈ ప్రభుత్వ హయాంలో కొనసాగించడం భావ్యం కాదని మనవి చేస్తున్నాను. టి.డి.పి. హయాంలో ఆక్యుపెన్సీ రేటు 60శాతం ఉండగా, దాన్ని ఈ ప్రభుత్వ హయాంలో 70శాతానికి పెంచామని మంత్రి గారు చెప్పారు. మీరు పెంచలేదని మేము అనడం లేదు. ట్యాక్సులకు సంబంధించి మనకు తెలుసు. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు బస్సులపై ట్యాక్స్ తక్కువే ఉంచి, ఆర్.టి.సి.కి ఎక్కువ వేస్తే మేము ఆందోళన చేశాము. గత ప్రభుత్వ కాలంలో తప్పులు జరిగితే మేము ఆందోళనలు, ఉద్యమాలు చేశాము. అందువల్ల ట్యాక్స్‌లు తగ్గించారు. గ్రామీణ ప్రాంతాలో 12.5 శాతం నుండి 7 శాతానికి తగ్గించారు. పట్టణ ప్రాంతాలలో పది నుండి 5శాతానికి తగ్గించారు. పాత బకాయిలు రూ.988.26 కోట్లు ఈక్విటీగా ఇన్‌స్టాల్‌మెంట్స్ వారిగా చెల్లించాలని అన్నారు. దీనిని రద్దు చేసుకొన్నారు. చాలా సంతోషం.

(అంతరాయం)

ఈక్విటి క్రింద చేసుకొన్నారు. దీన్ని రద్దు చేసుకొంటే మరింత మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. గత ప్రభుత్వ కాలంలో రాయితీలపై పాసెస్ ఇచ్చారు. వికలాంగులకు, విద్యార్థులకు తదితరులకు పాస్‌లు ఇస్తున్నాము. ఇవ్వాల్సినదే. కానీ వాటికి ప్రభుత్వం తరపునుండి రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే పద్ధతి లేదు. ఆర్.టిసి. సొంతంగా తన కాళ్లపై తాను నిలబడాలని చెపుతూనే ప్రభుత్వం మరో ప్రక్క నుండి పెత్తనం చేస్తున్నది. స్వయం ప్రతిపత్తితో నడిపించుకోవాలని మీరే అంటున్నారు. మరో ప్రక్క దానిపై పెత్తనం చేయడం రెండు విధాల సాగుతోంది. నేడు ఇల్లిసిట్ ఆపరేషన్స్ జరుగుతున్నాయి. 19వేల పైబడిన బస్సులు ఉన్నాయి. ఒక లక్షా20వేల మంది కార్మికులు ఉన్న ఈ ప్రభుత్వ రంగ సంస్థ ఇది. దీని భవిష్యత్తుని గురించి మనం చర్చిస్తున్నాము. దీనికి సంబంధించి సీరియస్ నిర్ణయాలు తీసుకోవాలి. సభలో ముఖ్యమంత్రి గారు ఉంటే బాగుండేదని మేము అభిప్రాయపడుతున్నాము. ఈ 12వ శాసనసభలోనే మేము సంతోష్‌రెడ్డి గారు రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. వారు స్పందించి ఐ.ఐ.ఎమ్. వారితో కమిటి వేయగా వారు నివేదికను ఇచ్చారు. ఆ కమిటి రిపోర్టుని సభ ముందు పెడితే బాగుంటుంది. ఆ నివేదికను ఈ స్టేట్‌మెంట్‌తో పొందుపరిస్తే బాగుండేది. దీన్ని అందరం స్టడీ చేసే వారం. మీరు ఆ నివేదికను ఎంత వరకు స్టడీ చేశారు. ఎంత వరకు అమలు చేశారు. అమలు చేయడంలో వెనుకంజ ఎందుకు వేస్తున్నారు. అమలు చేస్తే ఇబ్బందులు ఏమిటి, అమలు చేస్తే బాగుంటుందా. ఈ సభ ముందు కమిటి నివేదికను పెడితే బాగుండేదని తెలియజేస్తున్నాను. ఆర్.టి.సి.కి సంబంధించి, ఆయిల్‌పై ప్రభుత్వం సేల్స్ ట్యాక్స్ 22.33శాతం విధిస్తున్నది. రైల్వేలో నాలుగు శాతం వేస్తున్నారు. ఈ విషయాన్ని నేను గతంలో కూడా పాయింట్ అవుట్ చేశాను. మన రాష్ట్రంలోనే సేల్స్ ట్యాక్స్ 22.33శాతం విధిస్తున్నారు. ఏమిటి ఈ పద్ధతి. మనం ట్యాక్స్ తీసుకొంటున్నాము. అలాగే అనేక పద్ధతుల్లో ఈ ఆర్‌టిసి పైన భారం మోపుతున్నాము. రైల్వే డీజిల్‌పైన నాలుగు శాతం తీసుకొంటున్నాము. అదీ రవాణా రంగంమే, ఇదీ రవాణా రంగమే. ఈ ఆర్.టి.సి. ప్రజలకు ఎక్కువగా ఉపయోగకరంగా ఉంది. మరి దీనికి దానికి వివక్ష ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. మంత్రి గారు సమాధానం చెపుతూ, ఈ డిపోలను మూసివేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, అసౌకర్యాలు ఏమీ లేవని, కావాలనే ప్రజాప్రతినిధులు తమ రాజకీ లాభం కోసం, లబ్ది గురించి ఏదో రకమైన ఆందోళనకు గురౌతున్నారని చెప్పారు. మంత్రి గారు ఎక్కడెక్కడ డిపోలు మూసేస్తారో వారే పరిశీలన చేసి, మేము న్యాయబద్ధంగా మూసేశామనే మాట ప్రజలకు చెపితే వారు దానికి ఒప్పుకంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఆ రోజుల్లో డిపోలను రాజకీయ ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేశారని చెప్పారు. ఎవరి ప్రయోజనాల కోసం ఏర్పాటు చేశారో మాకు తెలియదు. ఈ రోజు డిపోలు అక్కడ ఉన్నాయి. మేము ప్రజా ప్రతినిధులుగా అక్కడ ఉన్నాము.

నీవు ప్రజా ప్రతినిధిగా ఇక్కడ ఎందుకున్నావని ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. డిపో తీసివేస్తే మా తలకాయలు తీసేసినట్లే అని ప్రజలు అంటున్నారు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అడుగుతున్నారు . కొత్త రకమైన పద్ధతిలో, కొత్త పథకాలతో ప్రజలకు దగ్గరగా తీసుకువెళ్లి ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరగాలి తప్ప కేంద్రీకరణ జరిగే విషయం ఏమిటి. సౌకర్యాలు పెంపొందించి, సౌకర్యాలు తగ్గించుకొనే పరిస్థితి ఎందుకని నేను అడుగుతున్నాను. గ్రామాల్లో, చిన్న చిన్న పట్టణాల్లో మేజర్ పంచాయతీలో చూస్తున్నాము. ఒక బస్‌స్టాండ్ వచ్చిందంటే వెలుతురు వస్తుంది. డిపో వస్తే వెలుతురు వస్తుంది. దీనిని మూసేస్తే చీకటి అవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీరు ఎన్నో చర్యలు గైకొని ఆర్.టి.సి.ని సమర్థవంతంగా నడుపుతున్నారు. సమర్థవంతమైన అధికారిని నియమించామని చెపుతున్నారు. డిపోల మూసివేతతో మీరు అప్రతిష్టను మూట కట్టుకొంటున్నారు. ఇది సరైంది కాదు. దీని విషయంపై మీరు పపునరాలోచించండి. మీరు విజ్ఞతతో ఆలోచించండి. గతంలో వేసిన కమిటి నివేదికను పరిశీలించండి. ఎట్టి పరిస్థితుల్లోనూ డిపోలను మూసివేసే నిర్ణయాన్ని పునరాలోచించకపోతే, దీనిపై ప్రజల నుండి, మా నుండి తీవ్రమైన ఆందోళనను మీరు చవిచూడాల్సి ఉంటుంది.

మ. 1.00

అడ్జర్న్‌మెంటు మోషన్‌పై మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మాకు తీవ్రమైన ఆవేదన, ఆందోళన ఉన్నాయి. ఇప్పుడు కూడా ప్రభుత్వంపై ఈ విషయమై ప్రజలకున్న అసంతృప్తి పొడచూపక తప్పదని, ప్రభుత్వానికి మచ్చ రాక తప్పదని, అలా రాకుండా చూసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆర్‌టిసి కార్మికులకు ఎప్పుడూ లేని విధంగా అన్ని బెనిఫిట్స్ ఇచ్చే మంచి నిర్ణయం ఈ ప్రభుత్వం తీసుకున్నందుకుగాను, ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడంతోబాటు, నేను నా బాధను కూడా వ్యక్తం చేస్తున్నాను. ఎందుకంటే, ఆర్‌టిసి వారు డిపోలను నష్టాల పేరిట మూసి వేయాలనే నిర్ణయం తీసుకున్నారు. అది చాలా బాధాకరం . ఏదైనా నష్టాలలో ఉన్నప్పుడు దాని ఆర్గనైజేషన్, జిల్లా ట్రాన్స్‌పోర్టులో వేలాది ప్రైవేటు సంస్థలు బస్సులను నడుపుతున్నాయి. వాటిని అరికట్టడం ద్వారా లాభాల బాటలోకి ఆర్‌టిసిని తీసుకు రావాలి. కానీ నష్టాల పేరుతో డిపోలను మూసి వేయండం అన్నది అధికార పార్టీ శాసన సభ్యుడిగా నాకు చాలా బాధను కలిగిస్తున్నది.

గతంలో సింగరేణి సంస్థ రూ. 16 వేల కోట్లు నష్టాలలో ఉంది. అలాంటిది ఈ రోజు ప్రభుత్వ పరంగా, అధికారులు బాగా కష్టపడి పనిచేయడం ద్వారా లాభాల బాటలోకి వచ్చింది. దానిని చూసినప్పుడు, ఈ రోజు ఆర్‌టిసి వారు నష్టాలలో ఉన్నాయని ఈ 16 డిపోలను మూసివేయడం అన్నది ప్రభుత్వం యొక్క ఇనెఫిషియన్సీయే అవుతుంది. ఈ విషయాన్ని మంత్రి గారు ఒకసారి ఆలోచించాలి.

నిజాం కాలం నుంచి నార్కెట్‌పల్లిలో బస్ డిపో ఉంది. అది చరిత్రాత్మకమైన డిపో. దాదాపు 75-76 సంవత్సరాల చరిత్రగల డిపో అది. దానిని మూసి వేయడం ఆ ప్రాంత ప్రజలను చాలా బాధిస్తున్నది. దాని మీద ఎంతో మంది ఆధారపడి పని చేస్తున్న వారు, బ్రతుకుతున్న వారు ఉన్నారు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. ఇన్‌ఛార్జ్ మినిస్టరు గారు, హోం మినిస్టరు గారు ఈ జిల్లాకు చెందిన

వారే. అక్కడ బస్సులను ఆపండి, మంచి రూట్స్ బస్సులు వేయండి. తప్పకుండా మంత్రి గారు, ప్రభుత్వం ఈ విషయాన్ని ఆలోచించుకోవాలి. ప్రజల పక్షాన ఒకసారి ఆలోచించండి. ఇప్పుడు నా స్థితి కార్మికుల పక్షాన, ప్రజల పక్షాన విధిలేని పరిస్థితి. ఎందుకంటే గతంలో నేను ఆర్‌టిసిలో ఛైర్మన్‌గా ఉన్నాను. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వ హయాంలో , అ నాడు ఈ డిపోను వారు మూసి వేస్తున్నారంటే, వద్దని వారికి చెప్పడం, డిపోను మూసి వేయకూడదని పోరాటం చేయడం జరిగింది. అందువల్ల , మేము ఈ రోజు ఈ 16 డిపోలను మూసి వేయకుండా అవి లాభాల బాటలోకి రావాలంటే కూడా సలహాలు ఇస్తాము. వాటిని మూసి వేయకుండా నడిపించ వలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శశిధర రెడ్డి (మెదక్) : అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదర్ఘమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 16 డిపోలు మూసి వేస్తున్నట్లుగా మంత్రి గారు చెప్పారు. మంత్రి గారు ఆర్‌టిసి గురించి అది పూర్తిగా లాభాలతో నడుస్తున్నదని చెబుతున్నారు. మీ ద్వారా వారికి మేము సూచనలు చేస్తున్నాము. వారు డిపోను యాజ్ ఎ యూనిట్‌గా కాకుండా, రాష్ట్రాన్ని యాజ్ ఎ యూనిట్‌గా తీసుకున్నట్లైతే, ఎక్కడయితే డిపోలు నష్టాలలో నడుస్తున్నాయో, అక్కడకు ఈ లాభాలలో నడుస్తున్న డిపోలలోని లాభాన్ని భర్తీ చేసినట్లైతే మొత్తం రాష్ట్రంలోనూ ఈ ఆర్‌టిసి లాభాల బాటలోనే ఉంటుందని, కాబట్టి మంత్రి గారు ఆ విధంగా చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. కాబట్టి ఈ విషయమై ఆలోచించి మరల ఈ డిపోలను పునరుద్ధరించాలని కోరుతున్నాను.

ఇప్పుడు 16 డిపోలు మూసి వేయబడుతున్నాయని మంత్రి గారు చెబుతున్నారు. దాదాపు అత్యధిక శాతం డిపోలు తెలంగాణా ప్రాంతంలోనివే మూసి వేయబడుతున్నాయి. మధ్యతరగతి , పేద ప్రజలకు సంబంధించిన రవాణా సౌకర్యం ఈ డిపోలే. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్, అదే విధంగా ప్రభుత్వాలన్నీ కూడా వెల్ఫేర్ స్టేట్సే. ఇవి బిజినెస్ స్టేట్స్ కావు. ప్రజలకు సంబంధించిన వీటిని పునరుద్ధరించ వలసిందిగా కోరుతున్నాను. పేద ప్రజలకు సంబంధించిన ఈ డిపోలను పునరుద్ధరించాలని కోరుకుంటున్నాను.

మెదక్ జిల్లాలో మారుమూల ప్రాంతమైన దుబ్బాక డిపోను తొలగించడం శోచనీయం . రూ. 1.14 లక్షల నష్టం వస్తున్నదని వారంటున్నారు. అది ఏ విధంగా వస్తున్నదో, ఇలిసిట్ ఆపరేషన్స్ ద్వారా వస్తున్నదా? మరి మీరు అలాంటి వాటిని స్టాప్ చేశారా లేదా? పేర్లల్‌గా నియంత్రించారా? ఆ విధంగా నియంత్రించకుండా కేవలం డిపోలను మూసి వేయడం పూర్తిగా శోచనీయం . ఖచ్చితంగా ఇది మానవతా దృక్పథానికి, పేద ప్రజలకు, బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ట్రాన్స్‌పోర్టు. కేవలం ఆర్టీసీయే వారికి అందుబాటులో ఉండేది కాబట్టి, వారి సౌకర్యార్థం ఈ డిపోలన్నింటినీ తిరిగి పునరుద్ధరించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ముఖ్యంగా ఈ 16 డిపోలలో ఎక్కడెక్కడ ఏ మేరకు క్యాటగారికల్‌గా అక్కడ నష్టాలు వస్తున్నాయో మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది అధికారులు ఇచ్చినటువంటి రిపోర్టే తప్ప, కూలంకషంగా మంత్రి గారు పరిశీలించి నది కాదు. ఒకసారి ప్రతి డిపోనూ వారు సందర్శించి నిజంగా ఎందు కొరకు ఈ డిపోలు లాభాలలో నడుస్తున్నాయి, ఎందుకొరకు నష్టాలలో నడుస్తున్నాయి అన్న విషయాన్ని తెలుసుకోవలసిందిగా

కోరుతున్నాను. డిపోలను పునరుద్ధవలసిందిగాను, డిపోలు మూసి వేసిన చెడ్డ పేరు మనకు రాకుండా చూసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి (దొమ్మాట) : అధ్యక్షా, డిపోల మూసి వేతకు సంబంధించి మంత్రి గారు ఇచ్చిన సమాధానం చూస్తూ ఉంటే, ప్రయాణీకులు గానీ, కార్మికులు గానీ, ఆర్‌టిసి ఎంప్లాయిస్ గానీ నష్టపోతున్నారని ఉంది. ఆ సమాధానాన్ని చూస్తూ ఉంటే , ' గొంతు నరికి నొప్పిగా ఉందా? ' అని పరామర్శించినట్లుగా ఉంది. వాస్తవంగా ఈ రోజు తెలంగాణా ప్రాంతంలోనే ఈ మూసి వేయబడుతున్న 6 డిపోలు ఉన్నాయి. అవన్నీ ప్రతి పక్ష శాసన సభ్యుల యొక్క నియోజక వర్గాలకు సంబంధించినవే. నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి డిపో సిపిఎమ్ పార్టీ ఎమ్మెల్యేకు చెందిన ప్రాంతం . దుబ్బాక డిపో మా టిఆర్‌ఎస్ పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం. కరీం నగర్‌లోని హుస్నాబాద్ డిపో సిపిఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం . ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూరు డిపో ప్రాంతానికి ప్రాతి నిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే టిఆర్‌ఎస్‌కు చెందిన వారు. నిజామాబాద్ లో భీమనగల్ డిపో టిఆర్‌ఎస్‌కు పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేకు చెందిన ప్రాంతం . ఖమ్మం జిల్లా, మదిరలో ప్రతిపక్షం ప్రాతినిధ్యం వహిస్తున్నది. అక్కడి డిపో మూసి వేయబడుతోంది. మూసి వేయబడిన డిపోలన్నీ ప్రతిపక్ష పార్టీల సభ్యులకు చెందిన నియోజక వర్గాలలోనివే.

కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో , పండుగ రోజున ఒక విషాదకరమైన వార్త వచ్చింది. ఈ ప్రభుత్వం కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న సందర్భంలో 31 డిసెంబరు, 2006 న పిడుగులాంటి వార్త వెలిబుచ్చింది. డిపోలను మూసి వేస్తున్నామని. ప్రజా ప్రతినిధులం అందరం, అఖిల పక్షాల వారమూ కలసి ధర్నాలు, రాస్తా రూకోలూ చేసి, చివరకు రాజీనామాకు కూడా సిద్ధ పడటం జరిగింది. మేమందరం ముఖ్యమంత్రి వద్దకు డిపోలను పునరుద్ధరించాలని రావడం జరిగింది. ముఖ్య మంత్రి గారికి ఆ విషయం కూడా చెప్పడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి గారు , ఈ విషయాలను చూసుకోవలసిందిగా ఆర్‌టిసి సంస్థకు అప్పగించాము, ఆర్‌టిసి మేనేజ్‌మెంట్ వారే చూసుకుంటారన్నారు. మేము ఒక చిన్న ప్రశ్న వేస్తున్నాము. అసలు ప్రభుత్వం కంట్రోలు ఆర్‌టిసిపై ఉందా? అర్‌టిసి కంట్రోలులో ప్రభుత్వం ఉందా? ఈ విషయాన్ని మంత్రి గారే తేల్చి చెప్పాలి. తెలుగు దేశం మీద విమర్శలు చేయడం కాదు. కాంగ్రెసు పార్టీ మీద విమర్శలు చేయడం కాదు. మంత్రి గారి హావభావాలు చూస్తే ఆయన యొక్క ఆలోచనా విధానం ఎలా ఉందంటే, డిపోలను మూసి వేయడమే వారి లక్ష్యంగా కనిపిస్తున్నది. మేము గౌరవ మంత్రి గారిని రిక్వెస్ట్సు చేస్తున్నాము. మేము గుడ్డిగా ప్రతి డిపోనూ మేము తెరవమనడం లేదు. దుబ్బాక డిపోను మూసి వేస్తామన్నప్పుడు మేము రాజీనామా చేయడానికి సిద్ధపడ్డామండీ. మేము ఆర్‌టిసి ఎమ్‌డి వద్దకు కూడా వచ్చాము. ముఖ్యమంత్రి వద్దకూ వచ్చాము. ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు సెక్టారును మొత్తాన్ని బ్రేక్ చేసి ఒక 54-64 బస్సులను ఇచ్చి నడిపించే దుబ్బాక డిపోలో ఒక రోజుకు రూ. 50 వేలు వస్తున్న సందర్భంలో , అప్పుడు 54 బస్సులు ఇచ్చారు. ఇప్పుడు పాక్షికంగా 14 బస్సులు ఇచ్చి నడిపిస్తున్నారు. అయినా అక్కడ ఇప్పుడు రూ. 70 వేలు రోజుకు అక్కడ ఆదాయం వస్తున్నది. అక్కడ ప్రభుత్వం పట్టించుకోక పోయినా, వాస్తవంగా అక్కడి శాసన సభ్యుడిని నేను , ఇతరులం అందరం ఈ విషయాన్ని గమనించాము. అక్కడ ప్రైవేటు ట్రాన్స్‌పోర్టు సిస్టం పెరిగి ఇప్పుడు లాభాలలో ఉంది. మేము మంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాము.

మ.1.10

నేను రిక్వెస్ట్ చేస్తున్నదేమంటే తెలుగుదేశం మీదనో, ఇతర ప్రతిపక్షాల మీదనో వున్న కోపాన్ని బస్సు డిపోల మూసివేత విషయంలో చూపవద్దని తెలియజేస్తున్నాను. ఆర్టీసీ చక్రాలను బ్రేక్ చేస్తే కాంగ్రెస్ పార్టీ రథచక్రాలు కూలిపోతాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలి. ఆరోజున ఆర్టీసి పునరుద్ధరణ కార్యక్రమాలు చేస్తామని ఇప్పటి ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనాయకుని హోదాలో హామీలిచ్చారు. చివరికి అధికారంలోకి వచ్చాక డిపోల మూసివేత నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదు. (మైకు కట్ అయింది)

(మైకు ఇవ్వాలని తెరాస సభ్యురాలు శ్రీమతి ఎమ్.పద్మా దేవేందర్ రెడ్డి అంతరాయం కలిగించసాగారు )

చైర్మన్ః కూర్చోండి చెప్పారు కదా ...... మీ భావాలు మంత్రి గారికి అర్థమయ్యాయి.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : అధ్యక్షా, ఆర్.టి.సి డిపోల మూసివేత గురించి చాలా మంది పెద్దలు మాట్లాడారు. నేను స్పెసిఫిక్‌గా మాట్లాడతాను. మా విశాఖ ఏజెన్సీ ప్రాంతం 11 మండలాలలో ఉంది. పాడేరు హెడ్‌క్వార్టర్‌గా బస్సు డిపో 1988లో పెట్టారు. ఇంతకు ముందు గోవింద్ నాయక్ గారు చెప్పినట్లు ప్రాజెక్ట్ ఆఫీసరు మరియు సబ్ కలెక్టర్ వంటి ఐ.ఎ.ఎస్ ఆఫీసర్లు తప్ప జిల్లా కలెక్టరు మరియు మిగతా పెద్ద ఆఫీసర్లంతా జిల్లా హెడ్ క్వార్టర్‌లోనే ఉంటారు. ఈ డిపో పెట్టినప్పుడు తారు రోడ్డు లేవు, మట్టి రోడ్డే ఉండేది. మాడుగుల నుండి పాడేరు వరకు తారు రోడ్డు ఇప్పుడయితే ఉంది కాని గతంలో లేదు. అప్పట్లో 44 బస్సులతో స్టార్ట్ చేశారు. సక్రమంగానే సర్వీసు చేసారు, లాభాలు కూడా బాగా వచ్చాయి. ఇప్పుడు మంత్రి గారు కొన్నిచోట్ల రోడ్డు బాగాలేవని అందువల్ల బస్సులను ఆపేశామని చెప్పారు. వర్షాలకు పుట్టిలు ఏజెన్సీలు, అడవులు. అడవులలో ఎక్కువ వర్షం పడుతుంది. గత ప్రభుత్వంలో వర్షాలు పడలేదు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత మూడు సంవత్సరాల పాటు తుఫాన్లు వచ్చాయి. తుఫాన్లు వచ్చినప్పుడు ఏజెన్సీ ప్రాంతాలు ఎలా ఉంటాయో గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చూసారు. కోడిపుంజువలస ఊరు ఊరే కొట్టుకుపోయింది. ఆ విధంగా గండ్లు పడ్డాయి. ఇప్పటికైతే ఆ రోడ్లు కొంత మెరుగాయ్యాయి. ఆ రోడ్లన్నీ ఇప్పుడు తారు రోడ్లు. అప్పుడు 44 బస్సులతో డిపో పెట్టారు. ఇప్పుడు ఆ డిపో మేనేజరును విశాఖ పింపించారు. ఆఫీసును కూడా విశాఖకు పంపించి ఉన్న బస్సులను 28కి కుదించారు. మొత్తం 11 మండలాలలోని స్కూళ్లలోనూ, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు అక్కడికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మైదాన ప్రాంతాలకు సంబంధించినవైతే జిల్లా కలెక్టరు గారు చూసుకుంటారు. అందువల్ల నేను కోరేదేమిటంటే, డిపో మేనేజరును, ఆఫీసును ఇక్కడికి తీసుకురావాలి. అదే విధంగా, మారుమూల ప్రాంతాలలో తిరుగుతున్న బస్సులను గతంలో ఏవిధంగా తిరిగాయో as it is గా మళ్లీ నడిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అట్లా కాకపోతే అక్కడ బాగా డీప్ ఘాట్ ఉంటుంది కాబట్టి 120, 130, 140 కిలో మీటర్లు క్రింద నుండి బస్సులు వెళ్లాలంటే విద్యార్థులకు పుణ్యకాలం గడచిపోతుంది. అలాంటి పరిస్థితులలో విద్యార్థుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుకే తక్షణమే పాత వైభవాన్ని కలిగించి ఆ డిపోను తేవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఆర్.టి.సి పైన ప్రభుత్వం విశాల ప్రయోజనాల దృష్ట్యా కరుణ చూపి దానిని కాపాడవలసిన అవసరం ఉంది. ఆక్యుపెన్సీ రేటు 2003లో 63 శాతం ఉంటే అది సంవత్సరానికి, సంవత్సరానికి పడిపోతూ ఉన్నది. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ఏ చిన్న గ్రామానికి వెళ్లినా 3 వీలర్స్, 4 వీలర్స్, 7 సీటర్స్ ఎక్కడ చూసినా తిరుగుతున్నాయి. అందువల్ల ఆర్.టి.సికి రోజురోజుకి నష్టం పెరుగుతుంది. ఈరోజు

ఆర్.టి.సి లక్సరీబస్సుల పైనే దృష్టి కేంద్రీకరించడం వల్ల నష్టాలు వస్తున్నాయి. ఆర్.టి.సి సోషల్ రెస్పాన్సిబిలిటీ నుండి తప్పించుకునేందుకు గ్రామీణ ప్రాంతాలలో బస్సు రూట్లను డిపోలను ఉపసంహరించుకోవడం అనేది చాలా అన్యాయం. ఈరోజు మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ రకంగా కాకుండా జోనల్ ఛైర్మన్లుగా , ఛైర్మన్లుగా రాజకీయ నాయకులకు, ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించడం అనేది సరైన పద్ధతి కాదు. మేనేజ్‌మెంటును నిపుణులకు అప్పగించి వారికి నిబద్ధత పెట్టవలసిన అవసరం ఉంది. ఆ రకంగా ఆర్.టి.సిని పరిరక్షించాలే తప్ప ఐ.ఎ. ఎస్, ఐ.పి.ఎస్ ఆఫీసర్లతో నిర్వహించడం న్యాయం కాదు. ఇక అక్రమ రవాణాను అరికట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం డీజిల్ పైన ట్యాక్సు, టోల్ ట్యాక్సు, ప్రొఫెషన్ ట్యాక్సు, మోటార్ వెహికిల్ ట్యాక్సు ఇలా అనేక భారాలు మోపుతున్నది. అదేవిధంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ఈ ఆర్టీసి బస్సుల ఛార్జీలలో అనేక రాయితీలు ఇస్తున్నది. విధంగా ఇచ్చిన రాయితీలను రీయింబర్స్ చేయాల్సిన అవసరమున్నది. ప్రస్తుతం ఆర్.టి.సికి ప్రజల సహకారం పెరిగింది. గతంలో విద్యార్థుల ఉద్యమాల వల్ల గాని రాజకీయ నాయకుల ఉద్యమాల వల్ల గాని ఆర్.టి.సికి నష్టం కలిగేది. ఇప్పుడు అవి లేవు. అప్పట్లో నక్సలైట్లు కూడా బస్సులు కాల్చేవారు. ఇప్పుడు అది కూడా చాలావరకు తగ్గిపోయింది. కాబట్టి ఆర్.టి.సికి ప్రజల వల్ల సహకారం పెరిగింది. ప్రజలు కూడా రెస్పానిసబిలిటీని తీసుకొని ఇది మన ఆర్.టి.సి, దీనిని కాపాడుకోవాలనే ఆలోచనతో ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం దీనిని ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. నేను ఎం.ఎల్.ఏలందరినీ కోరేది ఏమిటంటే, ఈనాడు ఎం.ఎల్.ఎలను శాసనసభకు తీసుకురావడానికి ఆర్.టి.సి బస్సులను వినియోగిస్తున్నారు. కాని ఎవ్వరూ ఆ బస్సులలో రావడం లేదు ఇంక్లూడింగ్‌మీ. అందరూ కార్లలోనే వస్తున్నారు. అందరూ కార్లలో వస్తే ఆ కార్ల యొక్క పార్కింగ్‌కు ఇబ్బంది వస్తుందనే ఉద్దేశ్యంతో శాసనసభ్యులను తీసుకురావడానికి ఆర్.టి.సి బస్సులను నడుపుతున్నారు. అయినప్పటికీ ఎవరూ దానిని ఉపయోగించలేకపోవడం వల్ల నేను కోరేది, ఆ బస్సులను ఉపసంహరించాలి లేకపోతే ఎం.ఎల్.ఏలందరూ ఆ బస్సులను ఉపయోగించుకోవలసిందని నేను మీకు విజ్ఞప్తి చేస్తూ ఆ దిశగా మనం ఇక్కడ నుంచే ఆర్.టి.సిని కాపాడే చర్యలు తీసుకోవలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

ఛైర్మన్: కిషన్ రెడ్డి గారు, డిపో మూసివేత గురించి మాట్లాడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఆర్.టి.సికి సంబంధించి ప్రభుత్వం సోషల్ రెస్పాన్సిబిలిటీ తీసుకోవాలి. ఎక్కడైతే బస్సు డిపోలు మూసివేస్తున్నారో వాటిని పక్కనున్న డిపోలతో ఎటాచ్ చేస్తున్నామని చెబుతున్నారు. ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేస్తే ఆ డిపో పరిధిలోని చిన్న, మధ్యతరగతి ప్రజలకు అనేక ఇబ్బందులు జరుగుతాయి. అదే విధంగా ఆర్.టి.సి వారికి కూడా ఎంతో టైం నష్టం జరుగుతుంది. అందువల్ల ఈ డిపోలను మూసివేసే కార్యక్రమాన్ని ఆపివెయ్యాలని నేను కోరుతున్నాను. ఇక నా కాన్స్‌టిట్యుయెన్సీ పరిధిలోని కాచిగూడ నుండి అనేక ప్రైవేట్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ ప్రైవేట్ బస్సుల వల్ల ఆర్టీసికి కలుగుతున్న నష్టం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు.

ప్రైవేట్ బస్సులను వేయమని ప్రజలు కోరారా? అలా తిరుగుతున్న ప్రైవేట్ బస్సులను నియంత్రించలేని ప్రభుత్వం యొక్క అసమర్థత, పాలకుల అసమర్థతను కప్పిపుచ్చుకొని బస్సు డిపోలను మూసి వెయ్యాలనుకోవడం చాలా అన్యాయం. దీని వల్ల కార్మికులకు ఎంతో నష్టం జరుగుతుంది. మీ చర్యల

వల్ల ఆర్.టి.సిని బలోపేతం చెయ్యవలసింది పోయి మీ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి బస్సు డిపోలను మూసివెయ్యాలనుకునే ఆలోచన వెంటనే ఉపసంహరించుకొని ఆర్.టి.సిని స్ట్రెంగ్తెన్ చెయ్యండి, ఆ కార్మికులకు న్యాయం చెయ్యండి.

మ.1.20

ఇది దుర్మార్గమైన ఆలోచన, వెంటనే దీన్ని ఉపసంహరించుకుని ఆర్టిసి ని స్ట్రెంగ్తెన్ చేయండి, స్ట్రెంగ్తెన్ చేసి కార్మికులకు న్యాయం చేయండి . ఈరోజు ఆర్టిసి కార్మికుల పరిస్థితి తుమ్మితే ఊడిపోయే ముక్కులా వుంది. ఈరోజు హైదరాబాదు నగరంలో ట్రాఫిక్‌లో ఆర్టిసి డ్రైవర్స్ ఎనిమిది గంటలపాటు బస్సులను నడపాలంటే నరకయాతన పడుతున్నారు. ఈ రకంగా డ్రైవర్స్‌ను వేధించే కార్యక్రమాలకు స్వస్తి చెప్పి, ఆర్టిసి కార్మికులను కాపాడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Chairman, Sir, the first and foremost point which needs to be clarified by the Hon'ble Minister is that according to the statement made by him on the Floor of the august House, 204 Bus Depots are there in the State as on 07-03-2007. But, according to the information gathered by me, subject to correction, 213 Bus Depots are in existence at present in the state. I would like to know whether the loss making Depots are closed as per the recommendations of the I.I.M., Bangalore. If so, what are those recommendations? According to my knowledge, the said Institution has given its report not only with regard to commercially liable Depots but also suggested certain measures to strengthen the APSRTC. I would like to know as to how many Bus Depots in the State are running under losses?

Further, the Government has to make 100% reimbursement of the amount to the Corporation towards concessions being given to the various sections of the people in the Society. The State Government has released an amount of Rs. 280 crores to the APSRTC towards reimbursement for the year 2005-06. I would like to know as to when the Government would release the balance amount . In this regard, a Committee was also constituted during the month of August, last year. In the recently submitted Statement of Accounts by the APSRTC, it is found that so far the Government has not released any balance amount towards reimbursement. Is it right or wrong? Further, the Government has constituted one more Committee consisting of four Executive Directors of RTC and two of its Union Leaders so as to study the performance of the Closure Bus Depots in the State and submit its report with suitable recommendations so as to improve the financial performance of these Depots.

I would further like to know from the Hon'ble Minister whether any new Bus Depots would be established in the State. If so, please furnish the details because I have

submitted a proposal to the Government to establish a new Bus Depot at Bundlaguda in my Assembly Constituency.

The Hon'ble Minister has quoted many reasons for closure of some of the Bus Depots in the State which are running under losses. But, according to my knowledge, when the Occupancy Ratio of APSRTC has been increasing very gradually - during the year 2003, 60%, 2004, 68%, 2005, 70% and in the year 2006-07 it has been increased to 71%. My question is that when the percentage of OR has been increased every year, why these Depots are being closed. Is it not the responsibility of the Government to see that these loss making Depots become profit-making Depots? According to the information available with me, out of a total of 213 Bus Depots in the State, only 75 of them are running with profits. Does it mean that rest of the Depots would be closed? My opinion is that as it is the public mode of transport, the Government should not see from the side of profit and loss. If this cannot be the attitude of the Government, how can it provide the services to the poorest of the poor people in the society?

Further, as far as the City of Hyderabad is concerned, 70% of the people are using private / individual transports while only 30% of them are using the public transport. I request that so as to encourage the general public to use the public transport in a large scale, the Government needs to be provided with more number of buses in the City which in turn can ease the traffic jams. Further, as the Old City of Hyderabad is having very small by-lanes, on many an occasion, I had requested the Government to provide mini buses. But, so far no action was taken in the matter. I once again request to the Government kindly to examine this important issue and take necessary action.

Further, due to illicit transport operations being made by the private bus operators, the APSRTC is put to a lot of loss. As there is no proper check by the authorities, these private people while taking one permit, they are running three to four buses thereby causing a financial loss to the Corporation. Therefore, I request the Government to take necessary action to curb the said illicit transport operations immediately.

Lastly, as far as my knowledge goes, the Managing Director, APSRTC has recently made an official announcement that the Corporation was running under profits and for the year 2006, Rs. 103 crore profits were earned. Under these circumstances, why the Government is resorting to closure of the Bus Depots? I would also finally like to know from the Hon'ble Minister that after the closure of the said Bus Depots, as to

how the properties of these Depots are going to be used by the Government. Whether it wants to dispose of those properties or give on lease? If so, where does that amount go whether to the Corporation or to the Government?

శ్రీ డి. రమేష్ (మదనపల్లి): సార్, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు . మంత్రిగారు చెప్పినట్లుగా ఈరోజు కోనెలకుంట్ల, పత్తికొండ, బి.కొత్తకోట, పొన్నూరు, కొవ్వూరు, నిడదవోలు, దుబ్బాక, హుస్నాబాద్, ఉట్నూరు, మధిర, భీమ్‌గల్, మహబూబాబాదు వంటి పదహారు డిపోలను మూసేశారు. ఇందులో 11 డిపోలు ప్రతిపక్షాలకు చెందినవి. మా చిత్తూరు జిల్లాకు సంబంధించి బి. కొత్తకోట డిపో 40 పాత బస్సులతో, కర్ణాటక బోర్డర్‌లో అద్దె గ్యారేజీలో ఉండేది. రూ. 48 లక్షల లాభాలతో నడుస్తున్న ఈ డిపోను గవర్నమెంటు మూసేసింది. ఇది కర్ణాటక బోర్డురులో వుంది. దీని మూసివేతను నిరశిస్తూ అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు చేశారు. గత నాలుగు సంవత్సరాలకు ముందు ఈ ఆర్‌టిసి డిపోకు రూ. 40 లక్షల విలువ చేసే స్థలాన్ని అక్కడి ప్రజలు విరాళంగా ఇచ్చారు. మళ్లీ ఒక కోటి రూపాయల విలువ చేసే స్థలాన్ని ఆర్‌టిసి డిపోకు విరాళంగా ఇవ్వడానికి ప్రజలు అగ్రిమెంటు చేసుకోవడం కూడా జరిగింది. రూ. 10 లక్షలతో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని చెప్పినా, లాభాలలో వున్న డిపోను ఈరోజు రద్దు చేశారు. ఇది చాలా అన్యాయం .

అధ్యక్షా, ఈరోజు వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు గవర్నమెంటు కంట్రోల్‌లోనే ఉంటారు. Illicit transport operations ను కంట్రోల్ చేయాలనుకుంటే చాలా ఈజీగా చేయవచ్చు . ఈరోజు డిపోను మదనపల్లికి మార్చారు.
మ. 1.30

అక్కడి నుండి 40 కి.మీ. పోవడం, రావడం దృష్టిలో పెట్టుకోకుండా ఆ డిపోను మూసివేశారు. అది 2.65 లక్షల మంది పేదలకు సౌకర్యంగా ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకోకుండా లాభాలలో ఉన్న దానిని మూసివేశారు. మినిస్టరుగారు బి-కొత్తకోట రు.60 లక్షల నష్టంతో ఉందని చూపించారు. అది సత్యదూరం . మినిస్టరుగారికి, అధికారులు సరైన లెక్కలు చూపించలేదేమో సరిచూసుకొని ఆ డిపోను తెరిపించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి (పత్తికొండ): అధ్యక్షా, ఆర్‌టిసి డిపార్ట్‌మెంట్‌లో చాలా అన్యాయం జరుగుతుంది. ఆర్‌టిసి బస్సుల పైన ప్రజా శ్రేయస్సే మా ధ్యేయమని వేస్తున్నారు. ఇప్పుడు 16 డిపోలు మూసి , ప్రజా చావుయే మా ధ్యేయం అని మార్చుకుంటే బాగుంటుంది. నాకు మినిస్టరుగారంటే చాలా గౌరవముంది. ఇప్పుడు వారు తీసుకున్న నిర్ణయం ఎలా ఉందంటే బావిలో చేంతాడుకు నీళ్లు అందడం లేదు కాబట్టి బావి పూడ్చుకుంటే బాగుంటుందని అన్నట్టు ఉంది. కాబట్టి 16 డిపోలను మూయడం ఎంతో అన్యాయం . బాగా వెనుకబడిన ప్రాంతాలలో ఇంటీరియర్‌లో ఉన్న నియోజక వర్గాలలో ఉన్న వాటిని మూసివేశారు. వారు ప్రయివేటు బస్సులలో, ప్రయివేటు కార్లలో తప్ప వేరే ట్రాన్స్‌పోర్టు సిస్టమే ఉండదు. అక్కడున్న డిపోలను మూయడం చాలా దురదృష్టకరం . మంత్రిగారు స్టేట్‌మెంట్‌లో 91డిపోలు లాస్‌లో రన్ అవుతున్నాయని ,

వాటిలో 16 డిపోలు మాత్రమే మూశామని అన్నారు. కేవలం ఒకప్పుడు ఆర్‌టిసి డిపార్ట్‌మెంట్‌లో రు.250 కోట్లు నష్టాల్లో ఉంది. అప్పుడే వారు మూసి ఉంటే బాగుండేది కదా........

(అంతరాయం)

శ్రీ కె. వెంకట నర్సయ్య (మధిర): అధ్యక్షా, మధిర డిపో మూసివేసే లిస్టులో ఉందని అన్నారు. మంత్రిగారు రాజకీయంగా కొన్ని మూశారని చెప్పారు. అవసరం కోసం కాకుండా మూసి ఉంటే దానిని తెరిపించాలి. మధిరలో కాంగ్రెసు గవర్నమెంట్ ఉండగా వెంకటేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు డిపో చేశారు. తమరు చదివిన దాని ప్రకారం మధిర డిపో కాంగ్రెసు గవర్నమెంట్ వచ్చాక లాభాల బాటలో నడుస్తుంది. ఆక్యుపెన్సీ రేటు పెంచారు. చాలా సుదూర ప్రాంతాలకు బస్సులు నడిపించే కార్యక్రమం తీసుకున్నారు. అఖిల పక్షం కూర్చుని సమావేశాలు చేసి సహకరిస్తున్నారు. ఈ డిపో తెలంగాణాకు చివరి భాగాన ఉంది. ఖమ్మానికి 60 కి. మీ., భద్రాచలానికి 80 కి. మీ., మణుగూరుకు 100 కి. మీ., హైదరాబాదుకు రోజూ పది బస్సులు నడుస్తున్నాయని, చాలా లాభాల బాటలో ఉంది. ఈ డిపోని మూసి వేయవద్దని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె.రవిబాబు (ఎస్.కోట): ఈ మధ్య ఆర్‌టిసి వారు మా ఎస్.కోట డిపోను మూసి వేస్తామని ప్రకటించారు. అది ప్రకటించిన రోజు మా నియోజక వర్గంలో ప్రజలు తీవ్రమైన ఆందోళన చేశారు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి, ఆర్‌టిసి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. నా నియోజకవర్గంలో 8 మండలాలలో ఎస్.కోట డిపో చాలా ముఖ్యమైనది. వైజాక్, విజయ నగరం 8 మండలాలలో నాలుగు మండలాలలో బాగా వెనుకబడిన ప్రజానీకం నివసిస్తున్నారు. మిగిలిన నాలుగు మండలాలలో మారుమూల ప్రాంతాలలో ప్రజలు నివసిస్తున్నారు. అటువంటి ముఖ్యమైన ప్రాంతంలో ఉన్న డిపోను మూయడం చాలా దురదృష్టకరము. మంత్రిగారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగదని అంటున్నారు. ఎస్.కోట నుండి, అరుకు నుండి 20 కి. మీ. 30 కి. మీ. బస్సు నడపాలంటే సౌకర్యంగా ఉంటుంది. కాని వైజాక్, విజయనగరం మారుమూల ప్రాంతానికి బస్సులు నడపాలంటే ప్రజలకు చాలా అసౌకర్యంగా ఉంటుంది. ఏజన్సీ ప్రాంతాలలో కమ్యూనికేషన్ సిస్టమ్ బాగుపడితే తప్ప అక్కడి ప్రజల జీవితాలు బాగుపడవని మనందరం అంగీకరించాలి. ఆర్‌టిసి అధికారులు తీసుకున్న నిర్ణయం వల్ల ఏజన్సీ ప్రాంతాలలోని గిరిజనులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. వైజాక్‌లో 11 మండలాల్లో మారుమూల ప్రాంతాలలో ఉన్న ఏజన్సీ ఏరియాలో గిరిజనులకు రవాణా సౌకర్యాలు గాడిదల మీద, గుర్రాల మీద నడుస్తున్నాయంటే, అక్కడున్న డిపోను మూసివేసే పరిస్థితి వచ్చిందంటే మంత్రిగారిని ఆలోచించమని కోరుతున్నాను. ఎస్.కోట డిపోను, పాడేరు డిపోను కూడా మూయకుండా యథావిధంగా నడిపించాలని కోరుతున్నాను. ...........

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ: అధ్యక్షా, ఈ రోజు గౌరవ సభ్యులు ఆర్‌టిసి కోసం కన్‌సర్న్, పరిరక్షణ గురించి, ఆర్‌టిసి ఆర్గనైజేషన్ మంచి కోరే పరిస్థితి అయితే పట్టుపట్టే పరిస్థితి కాదు. బిఫోర్ క్లోజర్, ఆఫ్టర్ క్లోజర్ స్టేటస్ డిపోల వారీగా చెబుతున్నాను. గన్నవరం– విజయవాడ ఇంతకుముందు షెడ్యూల్స్ 65 బిఫోర్ క్లోజర్ ఉంటే ఇప్పుడు 76 ట్రిప్పు నడుస్తున్నాయి. కొవ్వూరు షెడ్యూల్సు 53 ఉంటే ఆపరేషన్ ఆఫ్ ట్రిప్స్ 80

నుండి ఇప్పుడు 111 ట్రిప్స్ తిరుగుతున్నాయి. నిడదవోలు షెడ్యూల్సు 52 ఉంటే 122 ట్రిప్స్ తిరిగితే ఇప్పుడు 142 ట్రిప్స్, ఉయ్యూరు 117 ఉంటే ఈ రోజు 148 ట్రిప్స్, పొన్నూరు బిఫోర్ క్లోజర్ 334 ఉంటే ఇప్పుడు 333 ట్రిప్స్ తిరుగుతున్నాయి.

మ. 1.40

భీంగల్‌లో బిఫోర్ క్లోజర్ 159 ఉంటే, ఈరోజు 130 తిరుగుతున్నాయి.

| ఊరి పేరు | బిఫోర్ క్లోజర్ | ప్రస్తుతం తిరుగుతున్న ట్రిప్పులు |
|---|---|---|
| పత్తికొండ | 100 | 196 |
| పి. కొత్తకోట | 199 | 196 |
| ఉట్నూరు | 146 | 147 |
| గుత్తి | 150 | 150 |
| హుస్నాబాద్ | 139 | 135 |
| దుబ్బాక | 117 | 102 |
| నార్కెట్‌పల్లి | 88 | 104 |
| ఎస్.కోట | 78 | 79 |
| మథిర | 318 | 318 |
| కోయిలకుంట్ల | 252 | 252 |

అధ్యక్షా, మూసివెయ్యాలనే నిర్ణయం కాదు. అవసరమైన చోట కొత్తగా డిపోలను ఓపెన్ చెయ్యాలని ఆర్.టి.సి సంస్థ తీసుకున్న నిర్ణయం. కొత్తగా 8 డిపోలు ఓపెన్ చెయ్యాలని ఆర్.టి.సి తీసుకున్న నిర్ణయం. కొత్తగా ఓపెన్ చెయ్యబోయే డిపోలు.

| ఊరి పేరు | డిపోలు | |
|---|---|---|
| ముషీరాబాద్ | 2 | సైటు కూడా అవైలబుల్‌గా ఉంది. |
| హయత్‌నగర్ | 2 | సైటు కూడా అవైలబుల్‌గా ఉంది. |
| బండ్లగూడ | 2 | సైటు కూడా అవైలబుల్‌గా ఉంది. |
| తుర్కయంజాల్ | | |
| అల్లాపూర్ | | |
| షామీర్‌పేట | | |
| శంషాబాద్ | | |
| భూపాలపల్లి ఈ విధంగా ఉన్నాయి. | | |

అధ్యక్షా, ఆరు డిపోలు తెలంగాణాలో మూసేస్తున్నారని అన్నారు. 8 డిపోలు తెలంగాణాలోనే ఓపెన్ చేస్తున్నాము. ప్రాంతీయతత్వం అనే దానికి అవకాశం లేదు. సంస్థను బాగుచెయ్యాలని ప్రభుత్వం మాక్సిమం సపోర్ట్ ఇచ్చింది. దానికి తగిన రిఫార్మ్స్ సంస్థ మొదలు పెట్టింది. గఫూర్ గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు అడుగులకు మడుగులు ఒత్తింది, ఈ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుంది, ప్రపంచ

బ్యాంకు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారని మాట్లాడారు. కొంచెం టైం తీసుకున్నా చెప్పవలసిన అవసరం ఉంది. అగ్రికల్చర్‌కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వొద్దని ప్రపంచబ్యాంకు చెప్పింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి పెద్ద పీట వేశారు. గత ప్రభుత్వం వ్యవసాయం దండుగ అన్నారు. మేజర్ ప్రాజెక్ట్స్ కట్టొద్దని ప్రపంచ బ్యాంకు చెప్పింది. అందుకే గత ప్రభుత్వం ఇంకుడు గుంటలతో సరిపెట్టుకున్నారు. ఈరోజు మా ప్రభుత్వం వచ్చినతరువాత మేజర్ ప్రాజెక్టులు కడుతున్నాము. పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీస్ మొత్తాన్ని కూడా మూసెయ్యాలని ప్రపంచ బ్యాంకు చెబితే గత ప్రభుత్వం మొత్తం కోపరేటీవ్ సెక్టార్‌లో ఉన్నటువంటి స్పిన్నింగ్ మిల్స్‌ని, షుగర్ మిల్స్‌ని తెగనమ్మారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వాటికి ఆర్థికంగా పరిపుష్టి కల్పించి మళ్లీ వాటిని రివైవ్ చేయించి ఈరోజున ప్రాఫిట్స్‌కి తీసుకొచ్చాము. ఈ రాష్ట్రంలో 9 జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకులు సెక్షన్.9క్రింద ఉంటే, గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రి గారు వాటిని నిలుపుదల చెయ్యమన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానికి 217 కోట్లరూపాయల షేర్ క్యాపిటల్ రైతుల తరపున ఇచ్చి, రైతుల తరపున ఇవ్వడమే కాకుండా, సహకార వ్యవస్థలో లోన్ తీసుకున్న వారికి ఆరు శాతం వడ్డీ రాయితీని సంవత్సరానికి 180 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం భరిస్తుందని తెలియజేస్తున్నాను. ఏ ప్రపంచ బ్యాంకుకి తలొగ్గి ఈరోజు ఈ ప్రభుత్వం పనిచెయ్యడం లేదు. ఫ్రీ పవర్ గురించి సాహసోపేతంగా మా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఫ్రీ పవర్ ఇస్తే మేము ప్రపంచబ్యాంకు నుండి వచ్చేటువంటి నెక్స్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ ఇవ్వమని చెప్పారు. అయినా, ఫ్రీ పవర్ ఇస్తున్నాము. ఏ ప్రపంచ బ్యాంకుకు తలగ్గి ఈ ప్రభుత్వం పనిచెయ్యడం లేదు. ఈ రాష్ట్రప్రజల సంక్షేమ కోసం ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని సభ్యులకి, ఈరాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాము.

మ. 1.50

చాడా వెంకట్‌రెడ్డి గారు ఒకసారి పునరాలోచించుకోమని అన్నారు. ఏవైతే క్లోజ్డ్ డిపోలున్నాయో, వాటి స్టాటస్ స్టడీ చెయ్యమని గౌరవసభ్యులు ఒవైసీ గారన్నారు. అందుకు నలుగురు ఇ.డిలతో, ఇద్దరి యూనియన్ మెంబర్లతో ఒక కమిటీ వేయడం జరిగింది. అది స్టడీ చేసి, రిపోర్ట్ ఇవ్వగానే నిర్ణయం తీసుకుంటాము. కమిటీని అపాయింట్ చేసిన మాట వాస్తవం. వెంకట్‌రెడ్డి గారు నార్కెట్ పల్లి డిపో గురించి చెప్పారు. శశిధర్ రెడ్డి గారు తెలంగాణాలో 16 డిపోలుంటే ఆరు డిపోలు మూసేస్తున్నారని అన్నారు. ఆరు డిపోలు మూసెయ్యాలనుకుంటే, ఎనిమిది డిపోలు తెలంగాణాలో తెరవాలని అనుకున్నాము. ఆంధ్ర కాదు, రాయలసీమ కాదు తెలంగాణాలోనే తెరుస్తున్నాము. దేముడు గారు అక్కడే ఉంచాలని అన్నారు. కిషన్ రెడ్డి గారు ఒ.ఆర్ పడిపోయిందని అన్నారు. సహజంగా కిషన్ రెడ్డి గారు మాట్లాడేటప్పుడు చదువుకొని వస్తారు. ఆర్.టి.సి పై ఈసారి బి.జె.పి తరపున మాట్లాడాలి కాబట్టి మాట్లాడారు. మాకు అరవై శాతం అప్పజెప్పితే ఈరోజు 70 శాతానికి పెంచాము. ఒవైసి గారు చెప్పినట్లు ఓ.ఆర్ పెరుగుతుంది. దాంట్లో డౌట్ లేదు. ఓ.ఆర్ పడిపోలేదు. 212 కరెక్టా 204 కరెక్టా అని ఒవైసి గారు అన్నారు. ఇంతకు ముందు ఎనిమిది డిపోలు క్లోజ్ చేశారు, ఎనిమిది ఫంక్షన్‌లో ఉన్నాయి. ఇప్పుడు మాత్రం 204 ఉన్నాయి. ఐ.ఐ.ఎం రిపోర్ట్ ప్రకారం డిపోలు క్లోజ్ చేశారని అంటున్నారు. 2002 నుండి ఈ ప్రక్రియ స్టార్ట్ అయ్యింది. ఆరోజున ఒక నిర్ణయం తీసుకున్నారు. సైట్స్ ఏమి చేస్తారని కూడా అడిగారు. ప్రక్రియ అనేది మంచి విషయం.

(అంతరాయం)

గత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలు కంటిన్యూ చేస్తే ఈపాటికి మూసెయ్యాలి. ఎందుకంటే, వారు షెడ్యూల్ ఆ విధంగా పెట్టుకున్నారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఉంటే దీనిని ముక్కలు ముక్కలుగా అమ్మేసేవారు. ఆర్గనైజేషన్ కోసం ఏది మంచో, ఏది చెడో చూడాలి. ఇల్లిసిట్ ఆపరేషన్స్ గురించి అందరూ చెప్పారు. ఆర్.టి.సి ఆర్గనైజేషన్‌కి గత పాతిక సంవత్సరాలుగా ఇల్లిసిట్ ఆపరేషన్స్ కంట్రోల్ చెయ్యడం కోసం 49 ఎ.ఎం.ఇలను రిక్రూట్ చేసి వారికి ఇవ్వాలని డిమాండ్. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది కాబట్టి 49 ఎ.ఎం.ఇలను రిక్రూట్ చేసి to enforce the illicit operations ... ఇవ్వడం కోసం ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు, క్యాబినెట్ అప్రూవ్ చేసింది, జి.ఒ కూడా ఇష్యూ చేశారు. రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతుంది. ఈరోజు ఇల్లిసిట్ ఆపరేషన్స్ మీద తీసుకుంటే, ఉన్నటువంటి స్టాఫ్‌తో డిపార్ట్‌మెంట్ మ్యాక్సిమమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తుందనే విషయంలో ఏవిధమైన ఆలోచన లేదు. నా దగ్గర ఫిగర్స్ ఉనాయి.

2005-06లో 20 వేల 283 కేసులు బుక్ చేస్తే 1294.83 లక్షల రూపాయలు ఇల్లిసిట్ ఆపరేషన్స్ ద్వారా వచ్చినటువంటి ఆదాయం. 2006-07 సంవత్సరానికి 24 వేల 549 కేసులు బుక్ చేస్తే 1,753.91 లక్షల ఇల్లిసిట్ ఆపరేషన్స్ ద్వారా వచ్చి్న ఆదాయం. గత ప్రభుత్వంలో సింపుల్‌గా ఒక జ.ఒ ఇచ్చారు. కాంట్రాక్ట్ క్యారేజెస్, స్టేట్ క్యారేజ్ క్రింద వాడుకున్నటువంటి వాటికి ఫైన్ వెయ్యాలని జి.ఒ ఇచ్చారు. అది హైకోర్టు కొట్టివేసింది. చట్టంలో లేదు అనే ఉద్దేశ్యంతో కొట్టిపారేసింది. సింపుల్‌గా గవర్నమెంట్ ఒక జి.ఒ ఇచ్చిందనే ఉద్దేశ్యంతో కొట్టిపారేస్తే మా ప్రభుత్వం వచ్చినతరువాత చట్టాల నుండి సవరించి దగ్గర దగ్గర 3500 రూపాయలు ఫైన్ వెయ్యాలని నిర్ణయం తీసుకుంటే ఆ రోజు విమర్శించారు. బిల్లు మీద మాట్లాడినప్పుడు అన్నారు. అది ఒకసారి గుర్తుచేసుకోమనండి.

ఆర్.టి.సిని పరిరక్షించాలని ఈ ప్రభుత్వానికి నూటికి నూరు శాతం చిత్తశుద్ధి ఉంది. ఆర్.టి.సిని పరిరక్షించాలని, ఆర్.టి.సిలో పనిచేసే కార్మికుల సంక్షేమానికి ఈ ప్రభుత్వానికి మోర్ కన్సర్న్ ఉంది. ఇ.డిలు రిపోర్ట్‌ను స్టడీ చేస్తున్నారు. రాగానే తగినటువంటి నిర్ణయం ఆలోచిస్తామని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 AM tomorrow.

(The House then adjourned at 1.52 PM to meet again at 8.30 AM tomorrow ie on 23.3.2007)